TG/2025/0205/5044/1287

ప్రజల సమస్యలపై గాండీవం

www.epaper.gandeevam.com

సమగ్ర తెలుగువార్తా దినపత్రిక

సంపుటి:01 సంచిక :139 ఎడిటర్ : ఎ.టి.రాజారావు 24 మంగళవారం జూన్ 20255 పేజీలు : 12 వెల:రూ.5/-

Published from : Hyderabad, Sanga Reddy, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, Khareem Nagar, Khammam



## నేడు రైతు భరోసా విజయోత్సవ సభ

### సచివాలయం రాజీవ్ విగ్రహం వద్ద నిర్వహణ

### ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి తుమ్మల

**హైదరాబాద్,జూన్ 23 గాండీవం:**

రైతు భరోసా విజయోత్సవ సభ ను మంగళవారం నాడు సచివాలయం ఎదురుగా గల రాజీవ్ గాంధీ విగ్రహ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకార,మార్కెటింగ్ జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతు భరోసా విజయోత్సవం సభ నేపథ్యంలో చేపట్టబోయే ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ శాఖల అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రితో పాటు సహచర మంత్రులు పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతాంగానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, తెలంగాణ రైతులను రాజులుగా చూడాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని అన్నారు.

మిగతా 2 లో



## ఉప ఎన్నికల్లో సత్తా చాటిన ఆప్

### గుజరాత్, పంజాబ్‌లో సీట్లు నిలబెట్టుకున్న ఆమ్ ఆద్మీ

### కేరళలో ఎల్డీఎఫ్‌కు షాక్..

### కాంగ్రెస్ వశమైన నిలంబర్

### రాజ్యసభకు వెళ్లడం లేదన్న ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్

**న్యూఢిల్లీ,జూన్ 23 గాండీవం:**

గుజరాత్, పంజాబ్ ఉప ఎన్నికల్లో ఆప్ సత్తా చాటింది. గుజరాత్‌లో బిజెపికి ఓటమి తప్పలేదు.

## పూర్తి అవినీతిలో కూరుకున్న పార్టీ బిఆర్ఎస్

### రప్పారప్పా ఆ పార్టీ నేతలను జైలులో వేయాలి

### హరీష్ రావు తప్ప మరెవ్వరూ ఆ పార్టీ నుంచి గెలవరు

### 28న నిజామాబాద్‌కు హోంమంత్రి అమిత్ షా రాక

### నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ వెల్లడి




**నిజామాబాద్,జూన్23 గాండీవం:**

బిఆర్ఎస్ అవినీతిలో కూరుకుపోయిన పార్టీ అని బిజెపి ఎంపి ధర్మపురి అర్వింద్ మండిపడ్డారు. బిఆర్ఎస్ నేతలను రప్పా,రప్పా జైలులో వేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సిఎం రేవంత్ రెడ్డి ఉదయం బిఆర్ఎస్ ను బెదిరించి సాయంత్రం మిలాఖత్ అవ్వొద్దని సూచించారు. ములాఖత్ అయితే కాంగ్రెస్ కు పుట్టగతులు ఉండవని జోస్యం చెప్పారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌లో మాజీ మంత్రి హరీష్ రావు తప్ప, ఎవరూ గెలవరు అని చెప్పారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కు ఓటమి తప్పదు అని హెచ్చరించారు. ఈ నెల 29న జిల్లాలో అమిత్ షా పర్యటన చేయనున్నారని ఎంపి అర్వింద్ పేర్కొన్నారు. ఇక్కడి పసుపుబోర్డు కేంద్ర కార్యాలయాన్ని ఆయన ప్రారంభిస్తారని అన్నారు.

మిగతా 2 లో

## రైతుభరోసా నిధుల విడుదలతో రైతుల్లో ఆనందం

### ఇచ్చిన హామీ మేరకు ఎకరాకు 12వేల నిధుల విడుదల

### నేడు మండలాల్లో రైతుభరోసా సంబరాలు

### డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క వెల్లడి

**హైదరాబాద్,జూన్23 గాండీవం:**

రాష్ట్రవ్యాప్తంగా 9 రోజుల్లో రూ. కోట్లలో రైతు భరోసా నిధులు విడుదల చేసినట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇప్పటి వరకు కోటి 49లక్షల 39వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. ఎకరాకు రూ.12వేల చొప్పున అన్ని వ్యవసాయ భూములకు అందించినట్లు తెలిపారు. గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కో ఆర్డినేటర్ల సమావేశంలో భట్టి విక్రమార్క పాల్గొని మాట్లాడారు.

మిగతా 2 లో



## పలువురు డీఎస్పీల బదిలీ

**తెలంగాణ బ్యూరో, జూన్ 23, గాండీవం:**




రాష్ట్రంలో పలువురు డీఎస్పీలు బదిలీ అయ్యారు. 12 మంది డీఎస్పీలకు స్థాన చలనం కలిగిస్తూ డీజీపీ జితేందర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆదిలాబాద్ డీటీసీ డీఎస్పీగా ఉన్న అనుముల శ్రీనివాస్‌ను హైదరాబాద్ ఈస్ట్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ-5గా ట్రాన్స్?ఫర్? చేశారు. ఆ స్థానంలో పని చేస్తున్న సంపత్ కుమార్‌ను డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. మెదక్ డీసీఆర్బీ డీఎస్పీ కొంతం చంద్రశేఖర్ రెడ్డిని మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీగా బదిలీ చేశారు. అక్కడున్న కందుల సత్యనారాయణను డీజీపీ కార్యాలయానికి పంపించారు. పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న పురుషోత్తం రెడ్డిని ఇంటెలిజెన్స్ డీఎస్పీగా, శ్రీనాథ్? రెడ్డిని డీఎస్పీ కమాండ్ కంట్రోల్ కేంద్రంలోకి పంపించారు. సంగారెడ్డి డీసీఆర్బీ డీఎస్పీ రణ్వీర్ రెడ్డిని హైదరాబాద్ స్పెషల్ బ్రాంచ్?కు, పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న రామ్మోహన్ రెడ్డిని ఇంటెలిజెన్స్‌కు బదిలీ చేశారు. ఇంటెలిజెన్స్‌లో ఉన్న భాస్కర్‌ను హైదరాబాద్ మీర్ చౌక్ ఏసీపీగా, అక్కడున్న వెంకటేశ్వర్ రావును డీజీపీ కార్యాలయానికి ట్రాన్స్?ఫర్ చేశారు. డీజీపీ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏసీపీగా ఉన్న సాయిరెడ్డి వెంకట్ రెడ్డిని నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి డీఎస్పీగా అక్కడున్న పల్లె వెంకటేశ్వర్లును డీజీపీ కార్యాలయానికి బదిలీ చేశారు.

మిగతా 2 లో

## ఇజ్రాయిల్‌లో రష్యన్‌ల జనాభా ఎక్కువ

### అందుకే ఇరాన్‌కు మద్దతు ఇవ్వడం లేదు

### రష్యా అధ్యక్షుడు పుతిన్ సంచలన ప్రకటన

**మాస్కో,జూన్23 గాండీవం:**

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు నానాటికీ పెరుగుతున్నాయి.

మిగతా 2 లో



## స్థానిక ఎన్నికలపై హైకోర్టులో విచారణ

### ఎన్నికల నిర్వహణకు 60రోజుల సమయం కావాలన్న ఇసి

**హైదరాబాద్,జూన్23 గాండీవం:**

ఎన్నికలు నిర్వహించడానికి మరో 60 రోజులు సమయం కావాలని ఎలక్షన్ కమిషన్ హైకోర్టును కోరింది. స్థానిక సంస్థల ఎన్నికల పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు సోమవారం విచారణ చేసింది.

మిగతా 2 లో



## ఉజ్జయిని మహంకాళి బోనాలకు ఆహ్వానం

### సిఎంను కలిసి పత్రిక అందించిన మంత్రులు

### 25 నుంచి 29 వరకు ట్యాంక్‌బండ్‌పై చేతివృత్తుల ప్రదర్శన

మిగతా 2 లో



## పేదల ఇళ్లపై, పోడు భూములపై బుల్డోజర్ దాడులు

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు

**హైదరాబాద్,జూన్ 23 గాండీవం:**



తెలంగాణలో పేదల ఇళ్లపై, పోడు భూములపై బుల్డోజర్ల దాడులు కొనసాగుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా మండిపడ్డారు. హైదరాబాద్‌లోని పేదల ఇండ్లు కూల్చడం తర్వాత, ఇప్పుడు ఆదివాసీల పోడు భూములపైనా దాడులు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. ట్విటర్ వేదికగా స్పందించిన కేటీఆర్, 'పేదలపైనా, అడవులపైనా ఇప్పుడు బుల్డోజర్లు దాడి చేస్తున్నాయి. పోడు భూముల్లో వ్యవసాయం చేసి జీవిస్తున్న ఆదివాసీలపై పోలీసులు దాడి చేయడం అమానుషం' అని పేర్కొన్నారు. ప్రభుత్వానికి పేదల పట్ల మానవత్వం లేదు, ఆడబిడ్డల పట్ల కనికరం లేదు అని వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చలేకపోయిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు వాటిని మరిపించేందుకు బలవంతపు చర్యలకు

మిగతా 2 లో

ప్రజల సమస్యలపై గాండీవం

## సంపాదకీయం

# చమురు కష్టాలు తప్పవా?

పశ్చిమాసియా పరిస్థితులు దిగజారుతున్నాయి. ఇరాన్‌పై అమెరికా వైమానిక దాడి తరవాత ఉద్రిక్తతలు మరింతగా పెరిగాయి. ఇజ్రాయిల్ చేస్తున్న దాడులకు అమెరికా తోడు కావడంతో ఆజ్యం పోసినట్లు అయ్యింది. దీంతో ఇరాన్ చూస్తూ ఊరుకుంటుందని అనుకోవడానికి లేదు. తన సార్వభౌమాధికారాన్ని కాపాడుకునే ప్రయత్నంలో అది ఎంతకైనా తెగించవచ్చు. ఈ క్రమంలో చమురు రవాణా, ధరలపై ఆందోళన కలుగుతోంది. ఇరాన్‌పై అమెరికా దాడులు, హోర్ముజ్ జలసంధి మూసివేత హెచ్చరికలు ఆసియా మార్కెట్‌లపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. సోమవారం ముడి చమురు ధరలు 2 శాతానికి పైగా పెరిగి ఐదు నెలల గరిష్ఠాన్ని తాకాయి. ఇరాన్ ప్రతీకార చర్యలపై ఆందోళనలు పతాకస్థాయికి చేరడంతో మార్కెట్లు తీవ్ర ఒడిదుడుకులకు లోనవుతున్నాయి. ఈ క్రమంలో ఇజ్రాయిల్ తన దాడులను కొనసాగిస్తూనే ఉంది. అలాగే ఇరాన్ హెచ్చరికలతో అమెరికాలోని పలు నగరాల్లో అప్రమత్త హెచ్చరికలు చేశారు. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న ఆందోళన నెలకొంది. ఈ యుద్ధం సంగతి ఎలా ఉన్నా, ఇది ఇలాగే కొనసాగితే మాత్రం చమురు దిగుమతులతో భారత్ కుదేలవుతుందన్న ఆందోళన నెలకొంది. హోర్ముజ్ జలసంధి మూసేస్తారన్న ఆందోళనల నడుమ ముడి చమురు ధరలకు రెక్కలొచ్చాయి. ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్‌లు ఒడిదుడుకులకు లోనవుతున్నాయి. అసలు హోర్ముజ్ జలసంధి మూసేస్తారా.. ఆ పరిస్థితి తలెత్తితే భారత్‌పై ప్రభావమెంత అనే చర్చలు మొదలయ్యాయి. ఇంధన రంగ నిపుణులు, పరిశీలకులు చెప్పిన దాని ప్రకారం, భారత్ ప్రస్తుతం మధ్య ప్రాచ్యం నుంచే కాకుండా రష్యా, యూఎస్, బ్రెజిల్ నుంచి కూడా చమురును దిగుమతి చేసుకుంటోంది. అనుకోని అవాంతరాలు తలెత్తిన సందర్భాల్లో ఈ దేశాల దిగుమతులతో చమురు లోటును భర్తీ చేసుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంది. ప్రస్తుతం ప్రపంచంలో చమురు దిగుమతి, వినియోగంలో భారత్ మూడోస్థానంలో ఉంది. భారత ఇంధన అవసరాల్లో 90 శాతం దిగుమతుల ద్వారానే తీరుతున్నాయి. ఇందులో 40 శాతం మధ్య ప్రాచ్య దేశాల నుంచే అందుతోంది. ఇదంతా హోర్ముజ్ జలసంధి మీదుగా భారత్‌కు చేరుతోంది. దిగుమతి చేసుకునే 5.1 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురును భారత్ స్వదేశీ రిఫనరీల్లో పెట్రోల్, డీజిల్‌గా శుద్ధి చేసి ప్రజలకు పంపిణీ చేస్తోంది. ఇక మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మొదలైన నేపథ్యంలో భారత్ రష్యా నుంచి చమురు దిగుమతులను పెంచింది. సౌదీ, ఇరాక్ నుంచి వస్తున్న దిగుమతులతో సమానంగా రష్యా నుంచి ముడి చమురు తెచ్చుకుంటోంది. ప్రస్తుతం రోజుకు 2.1 నుంచి 2.2 మిలియన్ బ్యారెళ్ల రష్యా చమురు భారత్‌కు వస్తోంది. మొత్తం చమురు దిగుమతుల్లో ఇది 35 శాతం. రష్యా–ఉక్రెయిన్ యుద్ధం మొదలుకాక మునుపు భారత్ మధ్య ప్రాచ్య దేశాల నుంచే చమురును ఎక్కువగా దిగుమతి చేసుకునేది. ఆ తరువాత దిగుమతుల్లో రష్యా వాటా పెరిగింది. అమెరికా ఆంక్షలు, ఐరోపాలో రష్యా ముడి చమురుకు డిమాండ్ తగ్గడం భారత్‌కు కలసి వచ్చింది. మార్కెట్‌లో తక్కువ ధరకే లభిస్తున్న రష్యా ముడి చమురు దిగుమతులను భారత్ క్రమంగా పెంచుకుంది. ఒకప్పుడు 1 శాతానికి కంటే తక్కువగా ఉన్న రష్యా చమురు దిగుమతులు ప్రస్తుతం దాదాపు 40 శాతానికి చేరుకున్నాయని ఇంధనరంగ నిపుణులు చెబుతున్నారు. అమెరికా చమురు దిగుమతులను కూడా భారత్ పెంచుతోంది. నెల వ్యవధిలోనే అమెరికా దిగుమతులు రోజుకు 2.80 లక్షల బ్యారెళ్ల నుంచి 4.93 లక్షల బ్యారెళ్లకు చేరుకున్నాయి. భారత్ సహజ వాయువును ఖతర్ నుంచి అధికంగా దిగుమతి చేసుకుంటోంది. అయితే, ఇవి హోర్ముజ్ మీదుగా కాకుండా మరో మార్గంలో భారత్‌కు చేరుతున్నాయి. సహజవాయువును భారత్‌కు సరఫరా చేసే ఆస్ట్రేయా, రష్యా, యూఎస్ కూడా హోర్ముజ్ మార్గాన్ని వినియోగించవు. ఇంధన కొరతను తీర్చుకునేందుకు భారత్ తన వద్ద ఉన్న వ్యూహాత్మక చమురు నిల్వలను వాడుకునే అవకాశం కూడా ఉంది. పది రోజుల దిగుమతులతో సమానమైన ఇంధన నిల్వలు ప్రస్తుతం దేశంలో ఉన్నాయి. పరిస్థితి నుంచి గట్టెక్కేందుకు అమెరికా, బ్రెజిల్ వంటి దేశాల నుంచి దిగుమతులు పెంచుకునే అవకాశం కూడా ఉందని ఇంధనరంగ నిపుణులు చెబుతున్నారు. హోర్ముజ్ జలసంధిని మూసివేస్తామని ఇరాన్ హెచ్చరించడంతో ముడి ఇంధన ధరలకు ఒక్కసారిగా రెక్కలొచ్చాయి. సోమవారం ధరల్లో ఏకంగా 2.8 శాతం పెరుగుదల కనిపించింది. తాజా ట్రేడింగ్‌లో యూఎస్ క్రూడ్ ఆయిల్ బ్యారెల్ (ముడి చమురు) ధర 2.8 శాతం మేర పెరిగి 75.98 డాలర్లు చేరుకుంది. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 79.12 డాలర్లు చేరింది. యుద్ధ భయాలు కరెన్సీ మార్కెట్‌లనూ తీవ్ర ఒడిదుడుకులకు లోను చేశాయి. జపాన్ యెన్‌తో పోలిస్తే అమెరికా డాలర్ మారకం విలువ 0.25 శాతం పెరిగింది. ఇక యూరో మారకం విలువ డాలర్‌తో పోలిస్తే 0.33 శాతం మేర తగ్గింది. కమోడిటీ మార్కెట్‌లో ఔన్స్ బంగారం ధర 0.1 శాతం తగ్గి 3363 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఈ అనిశ్చితిని అమెరికా మార్కెట్లు కొంత తట్టుకున్నట్టే కనిపించాయి. ఎస్ అండ్ పీ ఫ్యూచర్స్ 0.5 శాతం మేర తగ్గగా నాస్‌డాక్ 0.6 మేర నష్టాల్లో ఉంది. ఇక టోక్యో నిక్కీ ఇండెక్స్ 0.6 శాతం మేర, సియోల్ 1.4 శాతం మేర నష్టాల్లో ఉన్నాయి. సిడ్నీ సూచీ కూడా 0.7 నష్టాల్లో పడిపోయింది. ఐరోపాలో యూరోస్టాక్స్ 50 ఫ్యూచర్స్ కూడా 0.7 శాతం నష్టాల్లో ఉన్నాయి. ఎఫ్‌టీఎస్‌ఈ 0.5 శాతం మేర, డాక్స్ ఫ్యూచర్స్ 0.7 శాతం మేర నష్టాన్ని చవిచూసాయి. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతల నేపథ్యంలో ముడి చమురు ధరలు ఇప్పటివరకూ 76 శాతం మేర పెరిగాయని జేపీ మోర్గన్ ఎనలిస్టులు చెబుతున్నారు. అయితే, హోర్ముజ్ జలసంధి మూసివేత జరిగితే బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర 100 డాలర్లకు ఎగబాకినా ఆశ్చర్యపోనక్కర్లేదని కొందరు పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.అయితే యుద్ధం ఎక్కువ కాలం కొనసాగితే అన్ని రకాలుగా భారత్‌కు తీవ్ర ఆర్థిక నష్టాన్ని కలుగ చేస్తుందని నిపునులు హెచ్చరిస్తున్నాయి.

# ఉప ఎన్నికల్లో సత్తా చాటిన ఆప్

మొదటి పేజీ తరువాయి

దేశ వ్యాప్తంగా జూన్ 19న ఐదు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగ్గా.. సోమవారం ఓట్ల లెక్కింపు చేపట్టారు. ఈ ఉప ఎన్నికల్లో గుజరాత్‌లో ఆప్ ఒక స్థానాన్ని కైవసం చేసుకొని సత్తా చాటింది. విశావదర్ సీటు నుంచి భాజపా అభ్యర్థి కిరీట్ పటేల్‌పై ఆప్ నేత గోపాల్ ఇటాలియా 17వేల పైచిలుకు ఓట్లతేడాతో విజయం సాధించారు. గుజరాత్‌లో భాజపాకు పూర్తి ఆధిపత్యం ఉన్నప్పటికీ.. 2007 నుంచి విశావదర్ స్థానాన్ని గెలుచుకోలేకపోతోంది. అయితే, గత ఎన్నికల్లో ఈ సీటులో ఆప్ కైవసం చేసుకున్న ప్పటికీ.. ఎమ్మెల్యే భూపేంద్ర భయానీ రాజీనామా చేసి భాజపాలో చేరారు. దీంతో ఆ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో మళ్లీ ఆప్ విజయం సాధించింది. అలాగే, గుజరాత్‌లో కాడి అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో భాజపా అభ్యర్థి రాజేంద్ర చావ్డా విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి రమేశ్ చావ్డాపై జయకేతనం ఎగురవేశారు. పంజాబ్‌లోని లుథియానా వెస్ట్ సీటుకు జరిగిన ఉప ఎన్నికల్లో అధికార ఆప్ విజయకేతనం ఎగురవేసింది. కాంగ్రెస్ అభ్యర్థి భరత్ భూషణ్ ఆషుపై ఆప్ అభ్యర్థి, రాజ్యసభ ఎంపీ సంజీవ్ అరోడా 10,637 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఇక్కడ ఆప్ అభ్యర్థి అరోడాకు 35,179 రాగా.. కాంగ్రెస్ అభ్యర్థి ఆషుకు 24,542 ఓట్లు, భాజపా అభ్యర్థి జివాన్ గుప్తాకు 20,323 ఓట్లు; అకాలీదళ్ అభ్యర్థికి కేవలం 8,203 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. ఇక్కడ ఆప్ ఎమ్మెల్యే గురుప్రీత్ బస్సీ గోగి మరణంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. గుజరాత్‌లోని విశావదర్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో ఆప్ విజయం సాధించడంపై కేజ్రీవాల్ హర్షం వ్యక్తం చేశారు. గుజరాత్ ప్రజలు భాజపాతో విసిగివేసారిపోయారని, ఇప్పుడు వారంతా ఆప్‌వైపే చూస్తున్నారన్నారు. గుజరాత్‌లో రెండు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగ్గా.. విశావదర్‌లో ఆప్ అభ్యర్థి విజయకేతనం ఎగురవేశారు. ఈ సందర్భంగా కేజ్రీవాల్ మీడియాతో మాట్లాడుతూ.. ఆప్‌ని ఓడించేందుకు భాజపా, కాంగ్రెస్ పంజాబ్, గుజరాత్ ఎన్నికల్లో పోటీ చేస్తే.. ప్రజలు వారిని తిరస్కరించారన్నారు. పంజాబ్‌లోని లుథియానా పశ్చిమ స్థానంలోనూ ఆప్‌ను గెలిపించడం ద్వారా పంజాబ్ ప్రజలు తమ ప్రభుత్వ పనితీరుకు ఆమోదం తెలిపారన్నారు. గుజరాత్‌లో భాజపా, ఆప్ మధ్యే ప్రత్యక్ష పోటీ ఉందన్న ఆయన.. భాజపాకు కాంగ్రెస్ కీలుబొమ్మగా మారిపోయిందని ఆరోపించారు. ఈ క్రమంలో రాజ్యసభకు ఎంట్రీ ఇవ్వబోతున్నారంటూ జరుగుతోన్న ప్రచారంపై ఆప్ జాతీయ కన్వీనర్, దిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. తాను రాజ్యసభకు వెళ్లడంలేదని స్పష్టం చేశారు. పంజాబ్‌లోని లుథియానా పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో ఆప్ అభ్యర్థిగా బరిలో నిలిచిన ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు సంజీవ్ అరోడా విజయం సాధించారు. దీంతో ఆయన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తే..ఖాళీ అయ్యే ఈ స్థానం నుంచి కేజ్రీవాల్ పెద్దలసభలో అడుగుపెట్ట బోతున్నారంటూ విపక్షాలు పలు వ్యాఖ్యానాలు చేస్తూ వచ్చాయి. అయితే, తాను రాజ్యసభకు వెళ్లట్లేదని స్పష్టత ఇచ్చిన కేజ్రీవాల్.. ఖాళీ అయ్యే రాజ్యసభ సీటు నుంచి ఎవరు పోటీ చేయాలనేది ఆప్ రాజకీయ వ్యవహారాల కమిటీ నిర్ణయం తీసుకుంటుందన్నారు. మరోవైపు, కేరళలో నిలంబర్ అసెంబ్లీ నియోజక వర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో అధికార ఎల్డీఎఫ్‌కు షాక్ తగిలింది. ఈ సీటులో కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ అభ్యర్థి ఆర్యదాన్ షౌకత్ సీపీఎం అభ్యర్థిపై 11,077 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. షౌకత్ ప్రముఖ కాంగ్రెస్ నేత ఆర్యదాన్ ముహమ్మద్ తనయుడు. గత ఎన్నికల్లో ఎల్డీఎఫ్ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన పీవీ అన్వర్ రాజీనామాతో ఈ సీటుకు ఉప ఎన్నిక అనివార్యమైంది. మరోవైపు, పశ్చిమ బెంగాల్‌లోని కాలీగంజ్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో అధికార తృణమూల్ కాంగ్రెస్ విజయం సాధించింది. టీఎంసీ అభ్యర్థి అలీఫా అహ్మద్‌కు 32,308 ఓట్లు రాగా.. కాంగ్రెస్ అభ్యర్థికి కేవలం 13,144 ఓట్లు మాత్రమే వచ్చాయి. భాజపా అభ్యర్థి 11,987 ఓట్లతో మూడో స్థానానికి పరిమితమయ్యారు. టీఎంసీ సిట్టింగ్ ఎమ్మెల్యే నసీరుద్దీన్ అహ్మద్ మృతితో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యం కాగా.. ఆయన కుమార్తె అలిఫా అహ్మద్‌ను దీదీ బరిలో నిలిపారు.

## రైతుభరోసా నిధుల విడుదలతో రైతుల్లో ఆనందం

మొదటి పేజీ తరువాయి

రైతు భరోసా కింద నిధులను రైతుల ఖాతాల్లో ఈ నెల 16 నుంచి జమ చేస్తున్నామని.. ఇది జూన్ 24తో పూర్తవుతుందని భట్టి వివరించారు. ఈ సందర్భంగా మంగళవారం సాయంత్రం 4 గంటలకు అన్ని మండల కేంద్రాల్లో రైతు భరోసా సంబరాలు పెద్ద ఎత్తున చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, సీడబ్ల్యూసీ సభ్యులు వంశీచంద్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథం, రాష్ట్ర గ్రంథాలయ ఛైర్మన్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ తెలిపారు. సోమవారం గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కో ఆర్డినేటర్ల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. 'రాజ్యాంగ పరిరక్షణకు జై సంవిధాన్ కార్యక్రమంపై అవగాహన పెంచాలి. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత నాయకులపై ఉంది. సీనియర్లు, జూనియర్లు సమన్వయంతో కలిసి పనిచేయాలని సూచించారు.

## పూర్తి అవినీతిలోకూరుకున్న పార్టీ బిఆర్ఎస్

మొదటి పేజీ తరువాయి

సోమవారం నిజామాబాద్‌లో ఎంపీ ధర్మపురి అరవింద్ విలేకర్లతో మాట్లాడుతూ.. జూన్ 29వ తేదీన నిజామాబాద్ జిల్లాలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పర్యటించనున్నారని తెలిపారు. పసుపు బోర్డు కార్యాలయాన్ని ఆయన ప్రారంభించనున్నారని చెప్పారు. నిజామాబాద్ వేదికగా పసుపు బోర్డు ఏర్పాటుతో రైతులకు కొత్త శకం ప్రారంభమైందన్నారు. అలాగే దివంగత నేత డి. శ్రీనివాస్ విగ్రహావిష్కరణ చేయనున్నట్లు వివరించారు. అనంతరం స్థానిక పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో రైతు సమ్మేళనం పేరిట కార్యక్రమం నిర్వహిస్తామని ఎంపీ అరవింద్ పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఈ రెండు పార్టీలు కలిసి బీజేపీపై దుష్ప్రచారం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. కేసీఆర్ కుటుంబానికి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రక్షణ కవచంగా మారిందని ఆరోపించారు. 'కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు రూపాయి నాణేనికి రెండు ముఖాల్లా ఉన్నాయి. కేసీఆర్ అవినీతిపై స్పష్టమైన ఆధారాలు ఉన్నప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తిగా అవినీతితో నిండి ఉందని, రూ. 38 వేల కోట్ల ప్రాజెక్టును రూ. 1.2 లక్షల కోట్లకు పెంచడం ద్వారా కేసీఆర్ భారీ మోసం చేశారని పేర్కొన్నారు. దీనివల్ల అధికారులు, రాజకీయ నాయకులు వందల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. అయినా కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేయకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా పట్టించుకోవడం లేదన్నారు. ఇకపోతే, కేసీఆర్ తనను తాను ఇంజినీర్, డాక్టర్ అంటూ ప్రాజెక్టును సమర్థించుకున్నా, విచారణకు వచ్చినప్పుడు కేబినెట్‌లో చర్చించి తీసుకున్న నిర్ణయం అని తప్పించుకోవడం చూస్తే బతకడానికి ప్రయత్నిస్తున్నట్టు అనిపిస్తుందని ఎద్దేవా చేశారు. 'రాహుల్ గాంధీ గతంలో కాళేశ్వరం పై సీబీఐ విచారణ డిమాండ్ చేశారు. ఇప్పుడు మాత్రం ఆ విషయాన్ని మర్చిపోయారు. ప్రజలు కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలు అర్థం చేసుకుని, బీజేపీకి అధికారం అప్పగించేందుకు సిద్ధమవుతున్నారని ధర్మపురి అర్వింద్ అన్నారు.

## పేదల ఇళ్లపై, పోడు భూములపై బుల్డోజర్ దాడులు

మొదటి పేజీ తరువాయి

దిగుతోందని కేటీఆర్ ఆరోపించారు. 'హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో హైదరాబాద్‌లో పేదల ఇండ్లను కూల్చడం మొదలై.. పరిశ్రమల పేరుతో లగచర్ల, దిలావర్‌పూర్, పెద్ద ధన్వాడ, చారగొండ, సిరసనగండ్లలో రైతుల భూములపైనా దాడులు జరుగుతున్నాయి' అని చెప్పారు. పట్నం, పల్లె తేడా లేకుండా బుల్డోజర్లను పంపి ప్రజలను బెదిరించడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యంగా మారిందని కేటీఆర్ ఆగ్రహించారు. 'ఇది కేవలం భూసేకరణ కాదు.. ప్రజల జీవనాధారాలపై కక్షసాధింపు చర్యలు. పేదల మీద కూల్చే, కాల్చే విధానాలే కాంగ్రెస్ పాలనకు గుర్తుగా మారుతున్నాయని విమర్శించారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### జీడి మల్లేష్ బీజేపీ సీనియర్ నాయకుడు

జమ్మికుంట, జూన్ 23 (గాండీవం) :

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని బిజెపి సీనియర్ నాయకులు జమ్మికుంట పట్టణ మాజీ బిజెపి అధ్యక్షులు జీడి మల్లేష్ అన్నారు. సోమవారం డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ బలిదాని దివస్ సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని పలు బూత్ కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి, అనంతరం కార్యకర్తలతో కలిసి మల్లేష్ చెట్లు నాటడం జరిగింది. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ, దేశంలో ఒకే చట్టం, ఒకే జెండా ఉండాలని, ప్రతి పేదవాడికి ప్రభుత్వ ఫలాలు నేరుగా అందాలని, తద్వారా పేదరికం లేనటువంటి భారతదేశాన్ని నిర్మించాలని, శ్యామ ప్రసాద్ ముఖర్జీ అనేక ఉద్యమాలు చేశాడని, అతని ఆశయాలకు కనుగుణంగా కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం పనిచేస్తుందని, 370 ఆర్టికల్ రద్దు లాంటి సాహొసపేత నిర్ణయాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకున్నదని మల్లేష్ గుర్తు చేశారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిధానమైన జూన్ 23 నుండి అతని జయంతి అయిన జులై 6వ తేదీ వరకు బిజెపి కార్యకర్తలు వారి బూత్ లల్లో చెట్లను నాటాలని మల్లేష్ పిలుపునిచ్చారు. చెట్లను నాటడం ద్వారా వాతావరణ కాలుష్యాన్ని నిర్మూలించవచ్చని, రాబోయే తరాలకు పొల్యూషన్ లేనటువంటి వాతావరణం నిర్మాణానికి చెట్లు ఎంతో ఉపయోగపడుతాయని, ప్రజలకు ఉపయోగపడే ఫలాలను అందిస్తాయని మల్లేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు జీడి మల్లేష్, పల్లపు రవి, తాగూర్ రాజేష్, మోడె%శీ% రాజు, తాగూర్ రాకేష్, బూరుగుపల్లి రామ్, శనిగరపు రవి, పుల్లూరి ప్రశాంత్, కవంపల్లి రాజేందర్, వీణవంక శివ,తదితరు పాల్గొన్నారు.



## నేడు రైతు భరోసా విజయోత్సవ సభ

మొదటి పేజీ తరువాయి

రైతుల వ్యవసాయ పనులకు తొలకరికి ముందుగానే రైతు భరోసాను తొమ్మిది రోజులలో రూ. 9 వేల కోట్ల రూపాయలు రైతు ఖాతాలో జమ చేయడం జరిగిందని స్పష్టం చేశారు. రైతుల సంతోషాలు పంచుకోవడం కోసం రైతు నేస్తం వేదిక ద్వారా మంగళవారం సెక్రటేరియట్ ముందుగల రాజీవ్ విగ్రహం ప్రాంగణంలో విజయోత్సవ సభ నిర్వహించనున్నట్లు, దేశంలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ గారి ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా రైతులకు రూ. 70 వేల కోట్లు రుణమాఫీ జరిగితే తెలంగాణలో ఇప్పుడు 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ కింద రూ. 21 వేల కోట్లు చెల్లించటం జరిగిందని అన్నారు. ఇట్టి కార్యక్రమానికి అన్ని జిల్లాల నుండి రైతు భరోసా పొందిన లబ్దిదారులు పాల్గొననున్నారని , కార్యక్రమం ఏర్పాట్లు ఎక్కడ కూడా లోపాలు లేకుండా, రైతులు ఇబ్బంది పడకుండా ఏర్పాట్లు పక్కాగా ఉండాలని మంత్రి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. విద్యుత్, త్రాగునీరు, షామియానాలు, సీటింగ్ కెపాసిటీ, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్ తదితరు అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తో అధికారులకు కలిసి దిశా నిర్దేశర చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్ రావు, ప్రిన్సిపల్ సెక్రెటరీ అహమ్మద్ నదీమ్, హైదరాబాద్ కమిషనర్ పోలీస్ సివి ఆనంద్, అడిషనల్ డీజీ లా అండ్ ఆర్డర్స్ ఎంఎం భగవత్, ట్రాన్స్పోర్ట్ శాఖ కమిషనర్ సురేందర్ మోహన్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్, ఐ అండ్ పి ఆర్ కమిషనర్ సిహెచ్ ప్రియాంక, ఉద్యాన శాఖ కమిషనర్ యాస్మిన్ భాష, ÷ూఖఆఅఇ ఎండి ముష్రాఫ్ అలీ, వ్యవసాయ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇజ్రాయిల్‌లో రష్యన్‌ల జనాభా ఎక్కువ

మొదటి పేజీ తరువాయి

'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరుతో ఇరాన్ పై దాడులు చేస్తోన్న ఇజ్రాయెల్‌కు మద్దతుగా అమెరికా కూడా రణరంగంలోకి దిగింది. టెహ్రాన్‌లో మెరుపుదాడులు చేసింది. ఇంత జరుగుతున్నా.. ఇరాన్‌కు సుదీర్ఘకాలంగా మిత్రదేశమైన రష్యా సాయం చేసేందుకు ముందుకురాకపోవడంపై ఆశ్చర్యం నెలకొంది. దీనిపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ స్పందించారు. ఈ యుద్ధంలో తాము తటస్థంగా ఎందుకు ఉంటున్నామో వివరించారు. 'ఒకప్పటి సోవియట్ యూనియన్, ఇప్పటి రష్యన్ ఫెడరేషన్‌కు చెందిన దాదాపు 20లక్షల మంది ఇజ్రాయెల్‌లో నివసిస్తున్నారు. మా దృష్టిలో ఇప్పుడది దాదాపు రష్యన్ మాట్లాడే దేశమే. దానిని పరిగణనలోకి తీసుకునే ఈ ఉద్రిక్తతల్లో మేం తటస్థంగా వ్యవహరించేందుకు ప్రయత్నిస్తున్నాం' అని సెయింట్ పీటర్స్‌బర్గ్ ఇంటర్నేషనల్ ఎకనమిక్ ఫోరమ్‌లో పుతిన్ వెల్లడించారు.మిత్ర దేశాలపై రష్యా నిజాయతీని కొంతమంది విమర్శిస్తున్నారని, వారంతా రెచ్చగొట్టే చర్యలకు పాల్పడే వారేనని పుతిన్ మండిపడ్డారు. అరబ్ దేశాలతో తమకు సుదీర్ఘకాలంగా అనుబంధం ఉందన్నారు. ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కోఆపరేషన్‌లో రష్యా అబ్జర్వర్‌గా ఉన్న విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఇదిలా ఉండగా.. ఇరాన్‌కు అణ్వాయుధాలపై రష్యా మాజీ అధ్యక్షుడు, రష్యా సెక్యూరిటీ కౌన్సిల్ డిప్యూటీ ఛైర్మన్ దిమిత్రి మెద్వదేవ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ దేశానికి అణ్వాయుధాలను సరఫరా చేసేందుకు చాలా దేశాలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. అయితే, వాటి పేర్లను మాత్రం వెల్లడించలేదు. ఈ వ్యాఖ్యలు చర్చనీయాంశమైన వేళ.. తటస్థంగా ఉంటామంటూ పుతిన్ వివరణ ఇవ్వడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## స్థానిక ఎన్నికలపై హైకోర్టులో విచారణ

మొదటి పేజీ తరువాయి

ఆరు నెలల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల కేసు విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా ప్రభుత్వం తరఫున న్యాయవాదులు తమ వాదనలను కోర్టుకు వివరించారు. ఎన్ని రోజుల్లో ప్రభుత్వం ఈ ఎన్నికలు నిర్వహిస్తుందో చెప్పాలని హైకోర్టు పిటీషనర్లను ప్రశ్నించింది. గత ఫిబ్రవరిలోనే ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని.. ఎందుకు ఎన్నికలు నిర్వహించలేదని న్యాయస్థానం నిలదీసింది. తెలంగాణ రాష్ట్రంలో కులగణన సర్వే పూర్తి అవ్వలేదని కొంత సమయం కావాలని కోర్టుని ప్రభుత్వం కోరింది. ఎన్నికలు నిర్వహించడానికి మరో 60 రోజులు సమయం కావాలని ఎలక్షన్ కమిషన్ అడిగింది. ఎన్నికలైనా పెట్టాలని లేదా పాత సర్పంచ్‌లనే కొనసాగించాలని పిటీషనర్లు వాదనలు వినిపించారు. ఆరు నెలల్లో ఎన్నికలు పూర్తి చేయాలని నిబంధన ఉందని.. కానీ ప్రభుత్వం ఈ ఎన్నికలు నిర్వహించలేదని పిటీషనర్లు వాదనలు వినిపించారు. కాగా 2024 ఫిబ్రవరి 1వ తేదీన తెలంగాణ సర్పంచ్‌ల పదవీకాలం ముగిసింది. స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. పిటిషనర్లు, ప్రభుత్వం, రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ వాదనలు విన్న తర్వాత న్యాయస్థానం ఈ తీర్పు ఇచ్చింది. ఎన్నికలు నిర్వహణకు సమయం కావాలని ప్రభుత్వం కోరడంతో తెలంగాణ హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది.

## ఉజ్జయిని మహంకాళి బోనాలకు ఆహ్వానం

హైదరాబాద్,జూన్23 గాండీవం:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శ్రీ ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాల ఆహ్వానం అందింది. ఆషాడంలో ఉజ్జయిని మహాకాళి బోనాలకు ప్రత్యేక స్థానం ఉంది. ఈ నెల 25 నుంచి ఆషాడంతో బోనాల సందడి నెలకొననుంది. అయితే తొలి ఆదివారం గోల్కొండ బోనాలతో సందడి నెలకొంటుంది. తరవాత ఉజ్జయిని మహాకాళి బోనాలు, తరవాత లాల్‌దర్వాజ బోనాలు జరుగనున్నాయి. ఈ క్రమంలో ఉజ్జయిన మహంకాళి బోనాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు సిఎం రేవంత్ రెడ్డికి అందచేశారు. ఇదిలావుంటే.బోనాల ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్‌లో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 'చేతివృత్తులకు చేయూత' పేరిట రాష్ట్ర స్థాయి ప్రదర్శన జరగనుంది. ఈ నెల 25 నుంచి 29 వరకు ఐదు రోజులపాటు బీసీ చేతివృత్తుల కళాకారులు తయారు చేసిన వివిధ వస్తువుల ప్రదర్శన, అమ్మకం నిర్వహించనున్నామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం సమీపంలో గల ప్రదేశంలో ప్రతిష్ఠాత్మకంగా ఈ ఎగ్జిబిషన్ ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. ఈ ప్రదర్శనలో కుమ్మరులు తయారు చేసిన మట్టి పాత్రలు, గౌడన్నల నీరా స్టాల్, మేదరి వారు తయారు చేసిన వెదురు వస్తువులు, పూసల వారి సామగ్రి, పోచంపల్లి, గద్వాల, నారాయణపేట మొదలైన చేనేత ఉత్పత్తులు, ఇతర బీసీ వర్గాలు తయారు చేసిన కళాకృతులు, అనేక రకాల వస్తువులు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఇవే కాకుండా నోరూరించే తెలంగాణ వంటకాలు, బెస్త సోదరులు వండిన సంప్రదాయ చేపల వంటకాలు, సేంద్రీయ ఉత్పత్తులు, ఇతర భోజన స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పొన్నం వివరించారు. ఈ ప్రదర్శన ప్రతి రోజు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9:30 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. సందర్శకులకు ప్రవేశం ఉచితమన్న ఆయన.. ఈ ప్రదర్శనకు జంట నగరవాసులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని మంత్రి కోరారు. ఈ ప్రదర్శన తిలకించి చేతివృత్తుల కుటుంబాలకు చేయూత అందించి విజయవంతం చేయాలన్నారు.

మొదటి పేజీ తరువాయి

# ఎస్.హెచ్.జీ సభ్యులకు సిరిసిల్ల చీరల పంపిణీ గర్వకారణం

## మహిళల ఆత్మగౌరవంతో కట్టుకునేలా నాణ్యమైన చీరలు సరఫరా

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**నేతన్నల, రైతన్నల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు జమ**

**నేత కార్మికులకు లక్ష రూపాయల వరకు రుణాలు మాఫీ**

**4 కోట్ల 30 లక్షల మీటర్ల చీర ఉత్పత్తి ఆగస్టు 15 నాటికి పూర్తి చేయాలి**

**సిరిసిల్ల ఇందిరానగర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో నిర్వహించిన ఉత్పత్తుల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్**

**హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 23 గాండీవం:**

రాష్ట్రంలోని ఎస్.హెచ్.జీ ( మహిళా సంఘాల సభ్యులు)లకు ఇందిరా మహిళా శక్తి కింద సిరిసిల్లలో సిద్ధం చేస్తున్న చీరలు పంపిణీ చేయనుండడం గర్వకారణమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.మహిళా సంఘాల సభ్యులు ఆత్మగౌరవంతో కట్టు కునేలా నాణ్యమైన చీరలు సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు.సోమవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సిరిసిల్ల పట్టణంలోని ఇందిరానగర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో ఇందిరా మహిళా శక్తి చీరల నాణ్యతను పరిశీలించారు. అనంతరం చీరల ఉత్పత్తుల సేకరణ కార్యక్రమంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, నేతన్నల, రైతన్నల సంక్షేమం ఎజెండాగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, 9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రూపాయలను వానాకాలం పంట పెట్టుబడి క్రింద రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని అన్నారు. నేతలను సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, కలెక్టర్ నుంచి చేనేత జౌళి శాఖ మంత్రి, ముఖ్యమంత్రి వరకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని అన్నారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు పెండింగ్ బకాయిలను కూడా తమ ప్రజా ప్రభుత్వం పూర్తి స్థాయిలో చెల్లించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ రంగంలో తయారయిన ప్రతి బట్ట ఆర్డర్ చేనేత కార్మికులకు అందిస్తున్నామని, డబ్బుకు వెనకాడకుండా కమిటీ వేసి మహిళలకు మెరుగైన చీరలు అందించేలా ప్రభుత్వం నిర్ణయించి, ఆర్డర్ ను ప్రభుత్వం చేనేత కార్మికులకు అందించిందని గుర్తు చేశారు. రాష్ట్రంలోని మహిళా సంఘాల సభ్యులకు సిరిసిల్లలో తయారుచేసిన ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేయడం గర్వకారణమని పేర్కొన్నారు.చేనేత కార్మికులకు, ఆసాములకు చేతి నిండా పని కల్పించడంలో ప్రభుత్వానికి ఆత్మసంతృప్తి ఉందని అన్నారు.చేనేతలకు ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీ చేసిందని, నూలు సబ్సిడీ బకాయిలను ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు. మహిళల ఆత్మగౌరవం పెంచేలా మంచి చీరలు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. 4 కోట్ల 30 లక్షల మీటర్ల చీరల ఉత్పత్తి లక్ష్యం ఆగస్టు 15 నాటికి పూర్తి చేయాలని అన్నారు. చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. విద్యుత్ బకాయిల సమస్య కూడా పరిష్కరించుకున్నామని అన్నారు. నేత కార్మికులను, పవర్ లూమ్ రంగానికి కాపాడే ఉద్దేశంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ప్రజల దశాబ్దాల కల నూలు డిపో ఏర్పాటు చేశామని అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా ధార్మిక కార్మిక క్షేత్రంగా నిలిచిపోతుందని అన్నారు. వేములవాడ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. రాష్ట్ర బడ్జెట్ లో ఇప్పటి వరకు 150 కోట్ల రూపాయలను వేములవాడ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. 47 కోట్ల 98 లక్షల రూపాయల కలెక్టర్ ఖాతాలో జమ చేసే అభివృద్ధి పనులు వేగవంతం చేశామని అన్నారు. ఆలయ అభివృద్ధికి రాజన్న అనుమతి లభించిందని, 76 కోట్లతో ఆలయం 4 ఎకరాలకు విస్తరణ పనులు టెండర్లు పిలిచామని అన్నారు.పద్మశాలి భవన్ కు ప్రభుత్వం 5 కోట్ల, 3 కోట్ల రూపాయల సంఘాల నుంచి సేకరించి నిర్మించేలా ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, సిరిసిల్ల చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన చీరల ఆర్డర్ ను సకాలంలో పూర్తి చేసి అందించాలని తెలిపారు. జూన్ నెలాఖరు నాటికి సగం ఆర్డర్ డెలివరీ పూర్తి చేయాలని, చేనేత కార్మికులకు అవసరమైన నూలు వేములవాడ డిపో నుంచి తరఫున అవుతుందని, కార్మికులు అందించిన చేనేత చీరలను ప్రభుత్వం మహిళా సంఘాల సభ్యులకు పంపిణీ చేస్తుందని, చీరల ఆర్డర్ తరఫున పూర్తి చేసిన వెంటనే ప్రభుత్వం సంబంధిత నిధులను విడుదల చేస్తుందని అన్నారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు అందించిన చీరల ఆర్డర్ ను చేనేత కార్మికులంతా విజయవంతంగా పంపిణీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కే కే మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డి, చేనేత జౌళి శాఖ జేడీ వెంకటేశ్వర్ రావు, ఏడీ రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.





# ఈనెల 29న కేంద్రమంత్రి అమిత్ షా నిజామాబాద్ కు రాక.

**ఫోన్ ట్యాపింగ్ చేసిన సిబిఐ కి అప్పగించాలి.**

**జిల్లాకు మంత్రి పదవి రాకపోవడం శోచనీయం. మీడియా సమావేశంలో ఎంపీ ధర్మపురి అరవింద్.**

**ఉమ్మడి నిజామాబాద్ బ్యూరో, జూన్,23, గాండీవం**

ఈనెల 29న కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా నిజామాబాద్ జిల్లా కేంద్రానికి రానున్నట్లు ఎంపీ ధర్మపురి అరవింద్ తెలిపారు. నిజామాబాద్ బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పసుపు బోర్డు కేంద్ర కార్యాలయాన్ని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రారంభించనున్నట్లు ఎంపీ వెల్లడించారు.పసుపుబోర్డు కేంద్ర కార్యాలయాన్ని నిజామాబాద్ లో ప్రారంభించుకోవడం ఒక చారిత్రాత్మక రోజుగా ఆయన అభివర్ణించారు.పసుపు బోర్డు ఏర్పాటుతో రైతులకు నూతన శకం ప్రారంభం అయిందని ఎంపీ అరవింద్ స్పష్టం చేశారు. దేశంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసును వెంటనే సిబిఐ కి అప్పగించాలని ఎంపీ అరవింద్ డిమాండ్ చేశారు. ఈ కేసులో నిందితులను వెంటనే జైలుకు పంపాలని ఆయన కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన బీజేపీ సిద్ధంగా ఉందని ఎంపీ అరవింద్ అన్నారు.రాజకీయ చైతన్యం ఉన్న నిజామాబాద్ జిల్లాకు మంత్రి వర్గంలో చోటు ఇవ్వకపోవటం శోచనీయమన్నారు.అవినీతికి పాల్పడ్డ బీఆర్ఎస్ నాయకులకు తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు.రానున్న ఎన్నికలలో ఒక హరీశ్ రావు ఒక్కడే గెలుస్తాడని ఎంపీ అరవింద్ జోస్యం చెప్పారు. త్వరలోనే బీఆర్ఎస్ పార్టీలో చీలికలు తప్పవని ఆయన వెల్లడించారు.కేటిఆర్ తో సహా అందరూ ఓడిపోవడం ఖాయమని, వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ పోటీ చేయడని ఆయన అన్నారు. తెలంగాణ సమాజం బీఆర్ఎ ఎస్ ను ఎప్పటికీ క్షమించదని ఎంపీ అరవింద్ అన్నారు. ఈ మీడియా సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త, పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, మోహన్ రెడ్డి, స్రవంతి రెడ్డి, న్యాలం రాజు తదితరులు పాల్గొన్నారు.




# ధర్మపురి హిల్స్ కాలనీని సందర్శించిన కలెక్టర్.

**ఉమ్మడి నిజామాబాద్ బ్యూరో, జూన్,,,23, గాండీవం**

జిల్లా కేంద్రంలోని ధర్మపురి హిల్స్ కాలనీని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సోమవారం సందర్శించారు. గతంలో అసైన్మెంట్ భూములను పంపిణీ చేసిన లబ్దిదారుల జాబితాను పరిశీలించారు. ప్రభుత్వం అందించిన నివేశన స్థలాలలో లబ్దిదారులే నివాసం ఉంటున్నారా అని క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. లబ్దిదారులుగా కొనసాగుతున్న వారి పట్టా సర్టిఫికెట్లను తెప్పించుకుని, అవి అధికారికంగా జారీ చేసినవేనా లేక నకిలీవా అని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ధర్మపురి హిల్స్ కాలనీలో ఎన్ని కుటుంబాలు ఇందిరమ్మ ఇళ్ళ కోసం దరఖాస్తులు చేసుకున్నాయి, ఎంత మందికి ఇప్పటివరకు ఇళ్ళ మంజూరీలు లభించాయని వార్డు ఆఫీసర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రేకుల షెడ్లు, తాత్కాలిక గృహాలలో నివాసాలు ఉంటున్న వారిలో అర్హత కలిగిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికే ఆమోదం తెలుపబడిన 26 మంది లబ్దిదారులు వెంటనే ఇళ్ళ నిర్మాణాలు ప్రారంభించేలాచూడాలన్నారు. అటవీ హద్దుల సమస్య కారణంగా కొంతమంది నిర్మాణాలను చేపట్టలేకపోతున్నారని మాజీ కార్పొరేటర్ హారూన్ కలెక్టర్ దృష్టికి తేగా, అటవీ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. ఇళ్ళ నిర్మాణాల విషయంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తెస్తే, వాటిని పరిష్కరిస్తామని అన్నారు. లబ్దిదారులు ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు చేపట్టి త్వరితగతిన పూర్తి చేసుకునేలాప్రోత్సహించాలని, ప్రభుత్వం తరపు నుండి అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్ సౌత్ తహసిల్దార్ బాలరాజు, నార్త్ తహసిల్దార్ కాంత్ తదితరులు ఉన్నారు.



# జిల్లా పాలనాధికారిని కలిసిన ట్రైనీ కలెక్టర్

**ఉమ్మడినిజామాబాద్ బ్యూరో, జూన్, 23, గాండీవం:**

నిజామాబాద్ జిల్లా ట్రైనీ కలెక్టర్ గా విచ్చేసిన 2024 బ్యాచ్ ఐ.ఏ.ఎస్ అధికారిణి కరోలిన్ చింగ్తియాన్ మావీ సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా పాలనాధికారి టి.వినయ్ కృష్ణారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు. గత ఏప్రిల్ నెలలోనే ట్రైనీ కలెక్టర్ గా నిజామాబాద్ జిల్లాకు కేటాయించబడిన కరోలిన్ చింగ్తియాన్ మావీ, నెలన్నర పాటు మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. సోమవారం జిల్లాకు తిరిగి వచ్చిన సందర్భంగా ఇటీవలే నూతనంగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసారు.



# అధైర్య పడవద్దు అండగా ఉంటా

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**హన్మాజీపేట గ్రామంలో దగ్ధమైన ఇల్లును పరిశీలించిన ప్రభుత్వ విప్**

**ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ప్రభుత్వ విప్**

**ప్రభుత్వం తరుపున ఆదుకుంటామని హామీ**

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 23 గాండీవం:**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట గ్రామంలో సోమవారం ఉదయం అగ్ని ప్రమాదం జరిగి మాజీ సర్పంచ్ గొర్రె రాజవ్వ మైసయ్య ఇల్లు దగ్ధం కాగ విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దగ్ధం అయిన ఇల్లును పరిశీలించారు..ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.. సెస్ అధికారులతో, జిల్లా కలెక్టర్ తో మాట్లాడి తక్షణ సహాయం కింద పరిహారం అందజేయాల్సిందిగా సూచించారు..నిత్యావసర వస్తువులు బాధిత కుటుంబానికి అందజేశారు.. వెంటనే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారు..ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టకరమని ప్రభుత్వం తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు..



# మందలపల్లి గ్రామపంచాయతీలో పలు సమస్యలపై బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం

**అశ్వరావుపేట ప్రతినిధి, జూన్ 23: (గాండీవం)**

బిఆర్ఎస్ మందలపల్లి గ్రామపార్టీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలో అనేక సమస్యలపై పంచాయతీ కార్యదర్శి కి వినతిపత్రం అందించి, వర్షాకాలం ఆరంభమై దోమలు విజృంభిస్తున్న తరుణంలో ప్రజలు అనారోగ్యాల పాలు అవుతున్నారని, మురుగు కాలువలలో చెత్తను తీయించి బ్లీచింగ్ మరియు దోమల మందు పిచికారి చేయాలని డిమాండ్ చేస్తూ, పంచాయతీ కార్యాలయం ముందు బిఆర్ఎస్ పార్టీ నాయకులు అంతా బైటాయించి కొంతసేపు ధర్నా నిర్వహించారు. మంచినీటి బావులలో బ్లీచింగ్ చల్లే పరిస్థితి కూడా లేకపోవడంతో ప్రజలు కలుషితమైన నీటిని తాగవలసి వస్తున్నది. గ్రామాలలో వీధి దీపాలు వెలిగే పరిస్థితి లేదు. ఇదేంటి అని పంచాయితీ వర్కర్స్ ను అడిగితే, మాకే ఇప్పటివరకు సరైన జీతం లేదని వాపోతున్నారు. ఇకనైనా అధికారులు నిద్రమత్తు వీడి , గ్రామాలలో పట్టణాలలో పేరుకుపోయిన చెత్త చెదారం తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు, కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన దగ్గర్నుంచి పంచాయతీలలో గ్రామాల్లో అభివృద్ధికి ఆమడు దూరంగా ఉందని, పంచాయితీలకు రావలసిన నిధులను తక్షణమే విడుదల చేయవలసిందిగా కోరుతూ బి ఆర్ ఎస్ పార్టీ తరుపున డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో మందలపల్లి మాజీ ఎంపీటీసీ దేవరపల్లి అజయ్ కుమార్, మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ సుభాని (బుడే), మాజీ ఎం పిటీసి కాశిని శ్రీను, ఆడప కృష్ణయ్య, గుడిపూడి రవి, చెన్నారావు, జయ, బలుసు గోపి, మడిపల్లి పోలారావు, ఆడమిల్లి సుబ్బారావు,మద్దిల పుల్లారావు, కొండముచ్చు నాగరాజు, మహేష్ , చిన బాబు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదిదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించిన పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య, ఐ.పి.ఎస్

**ఉమ్మడి నిజామాబాద్ బ్యూరో, జూన్,23, గాండీవం**

నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య, ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది.

సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య, తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.వివిధ ఫిర్యాదు లకు సంబందించిన 5 ఫిర్యాదు లను స్వీకరించారు.



# పదో తరగతిలో పట్టు సాధించిన విద్యార్థులకు పారితోషికం

**గాండీవం తెలుగు దినపత్రిక హత్నూర జూన్ 23:**

సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని సిరిపురం జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో చదివి పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించిన ఎనిమిది విద్యార్థిని విద్యార్థులకు సోమవారం ఆ గ్రామానికి చెందిన పెద్దలు రామచంద్ర రెడ్డి, నరేందర్, గోపాల్, సురేష్, లు పారితోషకం ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అనుభవం కలిగినటువంటి ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులకు చదువు పట్ల అంకిత భావంతో పనిచేయడం జరుగుతుందని అందుకు ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని వారు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి మంచి ర్యాంకు సాధించడమే కాకుండా ఉన్నత చదువు చదివి ఉపాధ్యాయులకు గ్రామానికి పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు సంపాదించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంజుల, మాజీ సర్పంచ్ మచ్చ నరేందర్, పాండు గౌడ్, నరేష్ గౌడ్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేద ముస్లిం యువతి వివాహానికి విహెచ్ఆర్ ఫౌండేషన్ చేయూత..!

## రామగుండం నియోజకవర్గంలో పేదవారికి అండగా నిలుస్తున్న వ్యాళ్ల హరీష్ రెడ్డి

**గోదావరిఖని జూన్ 23 గాండీవం**

బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ళ హరీష్ రెడ్డి గారు రామగుండం నియోజకవర్గంలోని నిరుపేద కుటుంబాలకు ఆర్థికంగా ఆదుకుంటూ అండగా నేనున్నానని నిలుస్తున్నారు... ఈ మేరకు సోమవారం రామగుండం కార్పొరేషన్ ఎనిమిదవ డివిజన్ పరిధిలో నిరుపేద ముస్లిం కుటుంబం సయ్యద్ ఖాసిం లారీ డ్రైవర్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అనారోగ్యంతో ఇంటికే పరిమితమైన సయ్యద్ ఖాసిం కుమార్తె షిఫానా అంజుమ్ అనే యువతి వివాహానికి ఆర్థిక సహాయాన్ని అందించాలని విహెచ్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాళ్ళ హరీష్ రెడ్డి ఆదేశాలతో, బిఆర్ఎస్ నియోజకవర్గ అధికారం ప్రతినిధి ఎండి జాహిద్ పాష ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ ఎన్ వి రమణారెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యురాలు తస్నీం భాను హాజరై యువతి కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రామగుండం నియోజకవర్గంలోని నిరుపేద కుటుంబాలకు ఎలాంటి ఆపద వచ్చినా, ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా నేనున్నానంటూ విహెచ్ ఆర్ ఫౌండేషన్ ద్వారా అండగా వ్యాళ్ళ హరీష్ రెడ్డి నిలుస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో ఈ ప్రాంత అభివృద్ధిపై కూడా ప్రత్యేక దృష్టి సారించి అందరికి అండగా నిలవాలని ఆకాంక్షిస్తూ.. వారికి పేద ప్రజల పక్షాన నిలిచేందుకు భగవంతుడు అష్ట ఐశ్వర్యాలు కల్పించాలని ఈ సందర్భంగా హరీష్ రెడ్డికి యువతి కుటుంబ సభ్యుల తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో మునుకుంట్ల కృష్ణస్వామి, పొలాడి శ్రీనివాసరావు, డాక్టర్ కరుణాకర్, బోట్ల పోచం, నడిపెల్లి సాయి, అడ్డగట్ల గోపి, సయ్యద్ అక్బర్, నూతి రాజ్ కుమార్, సజ్జు, ఆరిఫ్, యాకూబ్, కోహెబ్ తదితరులు పాల్గొన్నారు.



# మందలపల్లి గ్రామపంచాయతీలో పలు సమస్యలపై బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం

**అశ్వరావుపేట ప్రతినిధి, జూన్ 23: (గాండీవం)**

బిఆర్ఎస్ మందలపల్లి గ్రామపార్టీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలో అనేక సమస్యలపై పంచాయతీ కార్యదర్శి కి వినతిపత్రం అందించి, వర్షాకాలం ఆరంభమై దోమలు విజృంభిస్తున్న తరుణంలో ప్రజలు అనారోగ్యాల పాలు అవుతున్నారని, మురుగు కాలువలలో చెత్తను తీయించి బ్లీచింగ్ మరియు దోమల మందు పిచికారి చేయాలని డిమాండ్ చేస్తూ, పంచాయతీ కార్యాలయం ముందు బిఆర్ఎస్ పార్టీ నాయకులు అంతా బైటాయించి కొంతసేపు ధర్నా నిర్వహించారు. మంచినీటి బావులలో బ్లీచింగ్ చల్లే పరిస్థితి కూడా లేకపోవడంతో ప్రజలు కలుషితమైన నీటిని తాగవలసి వస్తున్నది. గ్రామాలలో వీధి దీపాలు వెలిగే పరిస్థితి లేదు. ఇదేంటి అని పంచాయితీ వర్కర్స్ ను అడిగితే, మాకే ఇప్పటివరకు సరైన జీతం లేదని వాపోతున్నారు. ఇకనైనా అధికారులు నిద్రమత్తు వీడి , గ్రామాలలో పట్టణాలలో పేరుకుపోయిన చెత్త చెదారం తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు, కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన దగ్గర్నుంచి పంచాయతీలలో గ్రామాల్లో అభివృద్ధికి ఆమడు దూరంగా ఉందని, పంచాయితీలకు రావలసిన నిధులను తక్షణమే విడుదల చేయవలసిందిగా కోరుతూ బి ఆర్ ఎస్ పార్టీ తరుపున డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మందలపల్లి మాజీ ఎంపీటీసీ దేవరపల్లి అజయ్ కుమార్, మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ సుభాని (బుడే), మాజీ ఎం పిటీసి కాశిని శ్రీను, ఆడప కృష్ణయ్య, గుడిపూడి రవి, చెన్నారావు, జయ, బలుసు గోపి, మడిపల్లి పోలారావు, ఆడమిల్లి సుబ్బారావు,మద్దిల పుల్లారావు, కొండముచ్చు నాగరాజు, మహేష్ , చిన బాబు తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే జారె

**అశ్వరావుపేట ప్రతినిధి, జూన్ 23: (గాండీవం)**

దమ్మపేట విశాల సహకార పరమితి సంఘం ఆధ్వర్యంలో దమ్మపేట సొసైటీ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద వేలాది మంది రైతుల ఖాతాల్లో పెట్టుబడి సహాయం నేరుగా జమ చేయడం పట్ల హార్షం వ్యక్తం చేశారు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఉమ్మడి ఖమ్మంజిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తుమ్మల నాగేశ్వరరావు అశ్వారావుపేట నియోజకవర్గ రైతుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి వారి చిత్రపటాలతో పాటుగా కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, సొసైటీ చైర్మన్ ఎళ్లిన రాఘవరావు , మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాకా రమేష్, ఆయిల్ ఫామ్ కమిటీ అడ్వైజర్ మెంబర్ ఆలపాటి శ్రీరామచంద్ర ప్రసాద్, జిల్లా దిశా కమిటీ సభ్యురాలు సొంగా ఏసుమణి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు రైతు సంఘాల నాయకులు సొసైటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు





# దేశానికి వెన్నెముకైనా రైతును గుండెల్లో పెట్టుకోని చూసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 23 గాండీవం :**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని చిప్పలపల్లి, చికోడ్ గ్రామంలో రైతు భరోసా నిధులు విడుదల చేయడంతో రైతులతో కలిసి సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూబికాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పార్టీ అన్నారు. ఆనాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి నుండి ఈనాటి రేవంత్ రెడ్డి వరకు రైతులకు బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేయాలని లక్ష్యంతోటే కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతుంది అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన సంవత్సర కాలంలోనే రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తాము అని మాట ఇచ్చి చేసి చూపించాము అన్నారు. రాష్ట్రంలోని దాదాపు 30 లక్షల వరకు రైతుల యొక్క దాదాపు 25 వేల కోట్ల వరకు రుణాలు మాఫీ అయ్యాయి అన్నారు.అలాగే రైతు భరోసా కింద పంట పెట్టుబడి సహాయం ఇంతక ముందు ప్రభుత్వం ఇచ్చినట్లు గా రాళ్ళ కు గుట్టలకు వెంచర్స్ కి రోడ్లకు కాకుండా పండించే ప్రతి రైతుకు లబ్ధి చేకూర్చాలి అనే ఉద్దేశంతో వ్యవసాయ అధికారులతో మళ్లీ సర్వే చేయించి కేవలం పంట పండించే రైతులకు మాత్రమే రైతు భరోసా నిధులు విడుదల చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు. సన్న వడ్లు పండిస్తే క్వింటాలకు 500 చొప్పున బోనస్ చెల్లించడం ఇలాంటి రైతులకు మేలు చేసే కార్యక్రమాలు ఎన్నో చేపట్టడం గర్వకారణం ఈ ఘనత దేశంలో కేవలం తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీకే దక్కింది అన్నారు.సబ్సిడీలో రైతులకు వ్యవసాయ పనిముట్లు అందించే పథకాన్ని ఆనాడు కాంగ్రెస్ పార్టీ తెస్తే బిఆర్ఎస్ దాన్ని బొంద పెట్టి కేవలం వారి కార్యకర్తలకు లబ్ధి చేకూర్చేలా సబ్సిడీ ట్రాక్టర్లను ఇచ్చింది కానీ ఇప్పుడు మళ్ళీ ఆ పథకాన్ని తీసుకురావాలనే ఆలోచన మొన్న జరిగిన క్యాబినెట్ లో చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఈ విధంగా ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేస్తూ అటు సంక్షేమం ఇటు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ తెలంగాణ రైసింగ్ నెంబర్ 1 విజన్ 2047 తో ముందుకు వెళుతుంటే ఇది ఓర్వలేని బీఆర్ఎస్ నేతలు వారి స్థాయి నీ మరచి అహంకారంతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు అన్నారు మళ్ళీ ఇంకోసారి కాంగ్రెస్ పార్టీ పైన గాని మా నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి పైన కానీ ఇష్టానుసారంగా మాట్లాడితే నాలుక చీరేస్తాం అని ఘాటుగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చిప్పలపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీను చికోడు గ్రామ శాఖ అధ్యక్షులు కొప్పు రమేష్ జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు చిప్పలపల్లి, చీకోడు గ్రామ ప్రజలు రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.





# దేశ భద్రత, సమగ్రత కోసం తన ప్రాణాలు అర్పించిన గొప్ప నేత శ్యామ ప్రకాశ్ ముఖర్జీ..!

## బిజేపి రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి..

**ద్వారక నగర్ జూన్ 23 గాండీవం**

డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్‌ను పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జనగామ మండలంలో జి ఎం కాలనీ శ్రీ సంజీవ ఆంజనేయ స్వామి ఆలయం లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి బిజెపి రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారు దేశ భద్రత, సమగ్రత కోసం తన ప్రాణాలు అర్పించిన గొప్ప నేత. 'ఒక దేశం %-% ఒక జెండా %-% ఒక రాజ్యాంగం' అనే నినాదంతో ఆయన చేపట్టిన పోరాటం భారతదేశ చరిత్రలో మైలురాయిగా నిలిచింది. కాశ్మీర్‌లో ప్రత్యేక హోదా వ్యతిరేకంగా, దేశంలో సమానత కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి భారతీయుడికి గర్వకారణం. ఇప్పటి తరానికి ఆయన త్యాగాలు తెలుసుండాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టాం. పర్యావరణ పరిరక్షణ ద్వారా భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన జీవనవాతావరణాన్ని అందించాల్సిన బాధ్యత మనదే. మొక్కలు నాటడమే ఆయన బలిదానాన్ని స్మరించుకోవడానికి ఒక సముచిత మార్గం," అని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన పార్టీ శ్రేణులను సంధ్యారాణి ప్రత్యేకంగా అభినందించారు... ఈ కార్యక్రమంలో జనగామ మండలం అధ్యక్షులు గుండెబోయిన భూమయ్య ఆలయ అర్చకులు శ్రీనివాస్ శర్మ ఆలయం అధ్యక్షులు గుండెబోయిన వెంకటయ్య పోలేరాజు %ఎష్ట్ర% కనకరాజు జనగామ సాయిలు బీజేపీ సీనియర్ నాయకులు తడగొండ నర్సయ్య మచ్చ విశ్వాసు బండారి శ్యామ్ ఇరుగురాల శివకుమార్ ఒనకర్ భరత్ క్యాదశి శెంకర్ గుండెబోయిన పృద్వి రాజ్ కొమురవెల్లి విశ్వనాథ్ దండి అరును కుమార్ గుండెబోయిన సంతోష్ తదితరులు పాల్గొన్నారు...



# దివ్యాంగులు తమ హక్కులు పొందే విధంగా కేంద్ర రాష్ట్ర స్థానిక ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాయి.

**నాగర్ కర్నూల్ ప్రతినిధి, జూన్ 23 గాండీవం :**

నాగర్ కర్నూల్ చైర్మన్ మరియు సెక్రెటరీ ఆదేశాల మేరకు తూడుకుర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిర్వహించిన నాల్సా లీగల్ సర్వీసెస్ టు పర్సన్స్ విత్ మెంటల్ నెస్ అండ్ పర్సన్స్ విత్ ఇంటలెక్చువల్ డిజేబులిటీస్ స్కీం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ ఏసిపి శ్రీరామ్ ఆర్య డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ హాజరై మాట్లాడుతూ దివ్యాంగులు తమ హక్కులు పొందే విధంగా కేంద్ర రాష్ట్ర స్థానిక ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలని అన్నారు సామర్థ్యాన్ని పెంచుకొనుటకు పరిస్థితులు కల్పించాలని వైకల్యం కారణంగా తక్కువ చూపు చూడరాదని వ్యక్తిగత స్వేచ్ఛను హరించరాదని అనువైన వసతి సౌకర్యాలు కల్పించాలని అన్నారు వైకల్యం గల వ్యక్తులను ఏ పద్ధతిలోనైనా హింసించడం క్రూరంగా ప్రవర్తించడం అనుమతి లేకుండా పరిశోధనలు చేయడం దాడి చేయడం బెదిరించడం ఆహారం ఇవ్వకపోవడం లైంగికంగా వేధించడం వంటి చర్యలు ఎవరైనా చేసినట్లయితే వారికి ఐదు సంవత్సరాల వరకు జైలు శిక్ష ఉంటుందని అదేవిధంగా 50 వేల నుంచి ఐదు లక్షల వరకు జరిమానా విధించబడుతుందని అన్నారు తల్లిదండ్రుల నుండి కుటుంబ సభ్యుల నుండి దివ్యాంగులను అకారణంగా విడదీయరాదని ప్రతి వికలాంగుడు ఓటు హక్కు కలిగి ఉంటాడని విద్యాసంస్థల్లో వివక్ష లేకుండా ప్రవేశాలు కల్పించడం అందరితో సమానంగా విద్య వినోదాత్మక అవకాశాలు కల్పించాలని భవనాలు ప్రాంగణం ఇతర వస్తువులన్నింటిని వైకల్యం గల పిల్లలకు అనవుగా అందుబాటులో ఉండునట్లు చూడాలని సంజ్ఞా భాష బ్రెయిలీ లిపిలో అర్హత గల వైకల్యం గల ఉపాధ్యాయులను నియమించాలని వయోజన విద్యనందించి వృత్తి శిక్షణ స్వయం ఉపాధి ఏర్పాటు చేసి వారికి తగిన పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు రుణ సదుపాయం ఏర్పాటు చేసి వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని దివ్యాంగులకు కూడా క్రీడా ఉత్సవాలు నిర్వహించి వారికి భాగస్వామ్యం కల్పించాలని అన్నారు ఇతర సమస్య లేవైనా ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 14416 కు ఫోన్ చేసి రక్షణ పొందాలని అన్నారు ఉచిత న్యాయ సలహాలు కొరకు 15100 కు సంప్రదించాలని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రఘు ఇతర ఉపాధ్యాయులు ఉపాధ్యాయునిలు విద్యార్థులు పత్రికా ప్రతినిధులు పాల్గొన్నారు




# గుండంపల్లి లో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ

**మల్లాపూర్, జూన్ 23 గాండీవం:**

మల్లాపూర్ మండలం గుండంపల్లి గ్రామం లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు తీసుకున్న 20 మంది సోమవారం రోజు భూమి పూజా కార్యక్రమం నిర్వహించారు జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు ఏఎంసీ చైర్మన్ పుష్పలత నర్సయ్య ఇందిరమ్మ కమిటీ సభ్యులతో పంచాయతీ సెక్రటరీ నారాయణరెడ్డి కలిసి కొబ్బరికాయ కొట్టి ఇంటి పనులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో రేగుంట మాజీ ఎంపీటీసీ గడ్డం శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్లు లక్ష్మారెడ్డి, దేవయ్య, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రాజా తిరుపతి, అంజయ్య,గంగాధర్, నరేష్, నారాయణ, డీలర్ నర్సయ్య, మోహన్, గంగారెడ్డి, బుచ్చిరెడ్డి, అశోక్, క్రాంతి, శ్రీను నర్సిరెడ్డి, కిరణ్, రాములు, మల్కయ్య , అండెం రాజేష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# శ్యాంప్రసాద్ ముఖర్జీ సేవలు చిరస్మరణీయం... బిజెపి మండల అధ్యక్షుడు శ్రావణ్ కుమార్

**పెద్ద శంకరంపేట్ జూన్ 23 గాండీవం:**

దేశానికి డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ చేసిన సేవలు చిరస్మరణీయమని పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ అన్నారు.. సోమవారం పెద్ద శంకరంపేట లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. జాతీయ ఐక్యత. దేశ ఉజ్వల భవిష్యత్తుకు పాటుపడిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణ.. బిజేవైఎం అధ్యక్షుడు బొగుడాల కృష్ణ.. ఎర్ర శ్రీహరి రాజు సాయిలు శ్రీ కాంత్ తదితరులు పాల్గొన్నారు...



# డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి

**పటాన్చెరు 23 జూన్ 2025 భవాని రమేష్ గాండీవం**

డాక్టర్ శ్యామ ప్రసాద్ ముకర్జీ గారి వర్ధంతి సందర్బంగా సంగారెడ్డి జిల్లా కార్యాలయం లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులురాలు గోదావరి అంజిరెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి మెదక్ నిజాంబాద్ కరీంనగర్ అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ సి అంజి రెడ్డి పాల్గొని నివాళు లర్పించారు మరియు సంగారెడ్డి జిల్లా రాష్ట్ర మరియు జిల్లా నాయకులు పదాధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.









# డ్రగ్స్ మహమ్మరిని నిర్మూలిదం... భావితరాలకు మంచి భవిష్యత్తుని అందిద్దాం:

## జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్.,

డ్రగ్స్ నిర్మూలనకోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి.

ప్రతి విద్యార్థి,యువత యాంటీ డ్రగ్ సోల్జర్ మారాలి.

మాదకద్రవ్యాల దుర్వినియోగం - అక్రమ రవాణా అవగహన వారోత్సవాల సందర్భంగా జిల్లా కేంద్రంలో 2%ని% రన్.

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 23గాండీవం :**

రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మాధకద్రవ్యాల నిర్మూలనపై నిర్వహించిన 2%ఖ% రన్ కు భారీ స్పందన.ఉత్సాహంగా పాల్గొన్న చిన్న,పెద్ద,యువతి,యువకులు, విద్యార్థిని విద్యార్థులు,పోలీస్ అధికారులు,సిబ్బంది.మాదకద్రవ్యాల దుర్వినియోగం-అక్రమ రవాణా అవగహన వారోత్సవాల సందర్భంగా డ్రగ్-రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న క్రమంలో మత్తు పదార్థాలను అరికట్టేందుకు ప్రజలు,యువత/విద్యార్థులతో కలసి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి బతుకమ్మ ఘాట్ వరకు నిర్వహించిన 2క రన్ అనంతరం ఎస్పీ మాట్లాడుతూ...డ్రగ్స్ నిర్మూలనకోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యమై డ్రగ్స్ మహమ్మరిని నిర్మూలించి భావితరాలకు మంచి భవిష్యత్తు అందిద్దామని పిలుపునిచ్చారు.యువత గంజాయి లాంటి మత్తుపదార్థాలకు బానిసలై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని,చెడు అలవాట్లకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తు వైపు నడుచుకోవాలని తెలిపారు.ప్రతి విద్యార్థి,యువత యాంటీ డ్రగ్ సోల్జర్ గా మారి మాధకద్రవ్యాల వలన కలుగు అనర్థాలపై అవగాహన కల్పించాలన్నారు.సమాజంలో మాదక ద్రవ్యాలు సమూలంగా నిర్మూలించటలో యువత,ప్రజలు పోలీసువారికి సహకరించుటలో కీలక పాత్ర పోషించాలని కోరారు.మాదకద్రవ్యాల దుర్వినియోగం-అక్రమ రవాణా అవగహన వారోత్సవాలలో భాగంగా జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మాధకద్రవ్యాల వలన కలుగు అనర్థాలపై పెద్దఎత్తున కార్యక్రమాలు చేపట్టి విద్యార్థులకు,యువతకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. %×%'%వీ-ాచీ× ఙ=ఖ+ ూాూ-ఙ×జు=% అని ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ వద్ద ఫొటోస్ దిగిన విద్యార్థులు,యువత అధికారులు.అనంతరం ర్యాలీ కి వచ్చిన విద్యార్థులతో నేను మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు దుర్వినియోగంపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీలక భాగ్యస్వామి అవుతానని, డ్రగ్స్ వాడటం వలన కలిగే దుష్పరిమానాల గురించి సంపూర్ణ



అవగాహన కలిగి ఉండి నాతోపాటు ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడకుండా కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మిన, కొనుగోలు చేసే వ్యక్తుల సమాచారాన్ని పోలీసులకు తెలియజేస్తానని, డ్రగ్స్ రహిత జీవన శైలిని అనుసరిస్తానని డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామ్యం అవుతానని ప్రతిజ్ఞ చేస్తున్నాను."గంజాయి లాంటి మత్తుపదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని తెలంగాణ స్టేట్ యాంటీ నార్కొటిక్ బ్యూరో నెంబర్ 8712671111 కి లేదా డయల్100 లేదా మీ పరిధిలో ఉన్న పోలీస్ వారికి సమాచారం అందించాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుదన్నారు.ఈకార్యక్రమంలో సి.ఐ లు మొగిలి, నాగేశ్వరరావు, నటేష్,మధుకర్, స్పెషల్ బ్రాంచ్ సి.ఐ రవి,ఆర్.ఐ లు మధుకర్, రమేష్, ఎస్.ఐ లు కిరణ్ కుమార్, రామ్మోహన్, శ్రీకాంత్, లక్ష్మణ్, శ్రీనివాస్, ఆర్.ఎస్.ఐ రాజు, పోలీస్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రజలు పాల్గొన్నారు.

# అన్నపురెడ్డిపల్లి మండలం, లో పంచాయితీల ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న,

## బి ఆర్ ఎస్ పార్టీ అశ్వరావుపేట నియోజకవర్గ నాయకురాలు మాజీ ఎంపీపీ సున్నం లలితప్రసాద్.

**అశ్వరావుపేట ప్రతినిధి, జూన్ 23: (గాండీవం)**

అశ్వరావుపేట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్,పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీయుత రేగ కాంతారావు , అదేనుసారం అన్నపురెడ్డిపల్లి పంచాయతీ మరియు తొట్టి పంపు పంచాయితీ పరిధిలో ఉన్న సమస్యల పట్ల నిరసిస్తూ ఆ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని పంచాయతీ సెక్రెటరీ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్,పార్టీ అశ్వరావుపేట నియోజకవర్గం.అన్నపురెడ్డిపల్లి , మాజీ ఎంపీపీ, శ్రీమతి సున్నం లలితా ప్రసాద్, మాజీ జెడ్పిటిసి భారత రాంబాబు, ఎస్సీ సెల్ అధ్యక్షులు చల్ల రాంబాబు, పెద్దగౌడల పుల్లారావు, లకావత సత్యనారాయణ, వడ్డేపల్లి నాగేశ్వరరావు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు



# రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేసి లబ్ధిదారులకు నిధులు మంజూరు చేయాలి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 23, గాండీవం:**

జిల్లా జాయింట్ కలెక్టర్ చంద్రశేఖర్ కు వినతి పత్రం ఈ సందర్భంగా డివైఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస్ పథకంను అమలు చేసి లబ్ధిదారులకు నిధులు మంజూరు చెయ్యాలి రాష్ట్ర ప్రభుత్వం స్వయం ఉపాధి రుణాలకై రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకానికి రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగ యువత 16లక్షల25వేల మంది దరఖాస్తులు చేసుకున్నారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2వ తేదీన నిధులు మంజూరు చేస్తామని ప్రకటించి వాయిదా వేయడంతో నిరుద్యోగ యువత తీవ్ర నిరాశలో ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేసి నిధులు మంజూరు చేయాలని, బడ్జెట్ ని పెంచి అర్హులైన వారందరికీ పథకాన్ని వర్తింపచేయాలనీ కోరుతున్నాము.డిమాండ్స్ :-1.రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ఎలాంటి షరతులు లేకుండా లబ్ధిదారులందరికి నిధులు మంజూరు చేయాలి 2.ఈ పథకానికి బడ్జెట్ లో నిధులు పెంచాలి 3.రాజకీయ ప్రమేయం లేకుండా అర్హులైన వారందరికీ ఈ పథకాన్ని అమలు చేయాలి.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీకాంత్ ప్రశాంత్ సాయి లబ్ధిదారులు పాల్గొన్నారు



# పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

## సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూన్ 23, గాండీవం:**

సిద్దిపేట జిల్లాలో అన్ని పాఠశాలల్లో పిల్లలకు నాణ్యమైన విద్య అందాలని జిల్లా కలెక్టర్ హైమావతి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం ఐడిఓసిలోని సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ అధికారులతో బడిబాట, వేసవి కాలంలో జరిగిన ఉపాధ్యాయ శిక్షణ, పాఠ్య పుస్తకాల పంపిణీ, యూనిఫామ్ పంపిణీ, టాస్, ఉల్లాస్, పదవతరగతిలో సాధించిన ఫలితాలు తదితర అంశాలపై విద్యాశాఖ అధికారులతో సమీక్షించారు. ఉపాధ్యాయులందరు సమయ పాలన పాటిస్తూ, విద్యార్థులకు కృత్యాధార బోధన నిర్వహిస్తూ క్లిష్టమైన అంశాలు సులువుగా అర్థమయ్యేలా ముఖ్యంగా ప్రాథమిక స్థాయి విద్యార్థులలో అభ్యాసనా ఫలితాల ఆధారిత బోధన నిర్వహంపబడేలా దిశానిర్దేశం చేశారు. ఇట్టి విషయాల పట్ల మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తగు రీతిలో సమీక్షలు నిర్వహిస్తూ ఖచ్చితమైన మానిటరింగ్ ప్రోటోకాల్స్ పాటించాలని, ఈ విషయం పట్ల ఎలాంటి నిర్లక్ష్యం తన దృష్టికి వచ్చినా కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఇట్టి సమీక్షా సమావేశంలో డిఐఈఓ రవీందర్రెడ్డి, డిఈఓ శ్రీనివాస్ రెడ్డి, సమగ్రశిక్ష కోఆర్డినేటర్లు, 26 మండల విద్యాధికారులు పాల్గొన్నారు.




# ఎమ్మార్పీఎస్ నాయకులపై పెట్టిన కేసులు వెంటనే ఎత్తివేయాలి.

## కోర్టుకు హాజరైన ఎమ్మార్పీఎస్ నేతలు.

## -ఎమ్మార్పీఎస్ నేత నక్క సతీష్ మాదిగ డిమాండ్.

**ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, జూన్ 23, గాండీవం :**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రధాన కోర్టు కు హాజరైన ఎమ్మార్పీఎస్ నాయకులు. 2022 ఆగస్టు 3న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా ప్రధానమంత్రి తెలంగాణ పర్యటన సందర్భంగా జాతీయ రహదారు దిగ్బందాంలో భాగంగా కరీంనగర్ ప్రధాన రహదారి మల్యాల ఎక్స్ రోడ్ వద్ద దిబ్బంధం చేయడం జరిగింది. దిగ్బంధం చేస్తున్న సమయంలో మల్యాల పోలీసులు స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించి ఎనిమిది మందిపై కేసు నమోదు చేశారు. ఏ1 మీసాల సాయిలు, ఏ 2 నక్క సతీష్, ఏ 3 సురుగు శ్రీనివాస్ ఏ4 బొల్లె అనిల్, ఏ5 నలవాల వినోద్, ఏ6 బెజ్జంకి శ్రీనివాస్, ఏ7 దొనకొండ నరేష్, ఏ 8 కట్కూరి కరుణాకర్ లపై కేసు నమోదు అయ్యాయి. ఈ కేసుల నేపథ్యంలో సోమవారం స్థానిక కోర్టుకు హాజరయ్యారు. ఈ నక్క సతీష్ మాదిగ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సుదీర్ఘకాలం పోరాడి ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడం జరిగిందని, న్యాయబద్ధమైన మా పోరాటాన్ని అణచి వేయడానికై ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి ఉద్యమాన్ని ఆపే విధంగా ప్రయత్నించారని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఎమ్మార్పీఎస్ ఉద్యమకారులపైన పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.



# రోడ్డు మరియు ప్రభుత్వ స్థలం ఆక్రమించి నిర్మాణలు చేస్తున్నా వారి పై చర్యలు తీసుకోవాలని

**(సంగారెడ్డి జిల్లా గాండీవం పత్రిక జూన్ 23 )**

జిల్లా కలెక్టర్ కి సర్వే నెంబర్ లోని 210 లో ఉన్న లే అవుట్ మాస్టర్ ప్లాన్ రోడ్డు మరియు సర్వే నెంబర్ 374 లోని ప్రభుత్వ స్థలం పై తప్పుడు పత్రాలతో ఇండ్లు లేకున్నా ఉన్నట్లు ఇంటి నెంబర్లు పొంది 59 జి ఓ కింద అక్రమంగా క్రమం బద్ధికరణ చేసుకొని దాదాపు 900 వందల గజల్లో 4 గురు వ్యక్తులు రోడ్డు మరియు ప్రభుత్వ స్థలాన్ని నిర్మాణం చేస్తున్నారని. గతం లో మున్సిపల్ రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన అక్రమ నిర్మాణాల పై చర్యలు తీసుకోవడం లేదని వెంటనే లే అవుట్ లోని రోడ్డు మరియు ప్రభుత్వ స్థలము సర్వే చేసి తప్పుడు పత్రాలతో పొందిన ఇంటి నెంబర్లు, క్రమ బద్ధికరణ పత్రాలు రద్దు చేసి తప్పుడు పత్రాలకు ఇంటి నెంబర్ లు క్రమబాద్దికరణ చేసుకున్న వారి పై మరియు చేసిన అధికారుల పై,చట్ట ప్రకారం చర్య లు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన సంగారెడ్డి పట్టణానికి చెందిన ఎం శ్రీధర్ చెందిన ఎం డి. వాజీద్, జాయ్ వర్గీస్ తదితరులు



# అర్హులైన పేదలందరికీ ఇల్లు మంజూరు చేయాలి

**కూసుమంచి గాండీవం జూన్ 23**

పిండిప్రోలు గ్రామంలో అర్హులైన పేదలందరికీ కాలనీ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ ఎంపీడీవో కార్యాలయం ముందు భారీ ధర్నా రోడ్డుపై రాస్తారోకో తిరుమలాయపాలెం మండలం పిండి పూలు గ్రామంలో అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇవ్వాలని అర్హులైన పేదలకు ఇల్లు రాకుండా అనర్హులకు రావడానికి నిరసిస్తూ పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు ఎంపీడీవో కార్యాలయం ముందు సిపిఎం టిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది ముందుగా ప్రధాన అర్హదారిపై రాస్తరోక నిర్మించి ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎంపీడీవోకు మెమోరన సమర్పించడం జరిగింది. ఈ యొక్క ధర్నాను ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను టిఆర్ఎస్ మండల నాయకులు చామకూర రాజు పాల్గొని ప్రసంగించారు వారు మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీల పేరుమీద అర్హులైన పేదలకు ఇల్లు ఇవ్వకుండా అన్యాయమని ఇల్లు రాని పేదలు ఎంత బాధ పడుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి అర్హులైన పేదలకు ఇండ్లు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు అట్లాగే ఇందిరమ్మ కమిటీల పేరుమీద తన అన్యులకే ఇండ్లు మంజూరు చేస్తున్నారని ఇప్పటికైనా వాస్తవిక లబ్ధిదారులను గుర్తించాలని వారు డిమాండ్ చేశారు హైవే రోడ్డుపై నిర్మించిన రాష్ట్ర సందర్భంగా పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోవడం జరిగింది అనంతరం ఎంపీడీవోకు మెమొరండ సమర్పించడం జరిగింది. అనంతరం ఎండిఓ మాట్లాడుతూ ఆరులైన పేదలను గుర్తించి వారికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు యొక్క కార్యక్రమంలో సిపిఎం నాయకులు పద్మనాభుల సుధాకర్ రావు చల్ల వెంకటేశ్వర్లు రామనబోయిన రవి కాంపాటి బాబురావు పప్పుల ఉపేందర్ పిట్టల పాపారావు అంగడి వీరస్వామి టిఆర్ఎస్ నాయకులు పరికపల్లి చంద్రశేఖర్ దొండేటి నిర్మలరావు వేగనాటి వెంకట్రావు కొమ్ము నాగేశ్వరావు నాగాటి సురేష్ తదితరులు పాల్గొన్నారు



# ఫోర్జరీ చేసిన వ్యక్తిపై కేసు నమోదు.

## ఫోర్జరీ సంతకంతో 3.11 ఎకరాల భూమిని కాజేయాలని చూసిన మిడకంటి రాజశేఖర్ రెడ్డి.

**జూన్ 23, గాండీవం:**



కూసుమంచి: మండలంలోని జక్కేపల్లి గ్రామంలోని 3.11 ఎకరాల భూమిని ఫోర్జరీ సంతకంతో కాజయాలని చూసిన ఖమ్మం రూరల్ మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన మిడకంటి రాజశేఖర్ రెడ్డి పై కూసుమంచి పోలీసులు కేసు నమోదు చేశారు. కూసుమంచి మండలం జక్కేపల్లి గ్రామానికి చెందిన మిడకంటి దమయంతికి 50 సంవత్సరాల క్రితం ఖమ్మం రూరల్ మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన మిడకండి అబ్బిరెడ్డితో వివాహమైంది. వివాహ సమయంలో దమయంతికి తన తల్లిదండ్రులు పసుపు కుంకుమ కింద కూసుమంచి మండలం జక్కేపల్లి గ్రామంలో సర్వే నెంబర్ . 718/ ఆ1 ,946,950/ఆ, 950/ఈ లలో 3.11 ఎకరాల భూమిని ఇచ్చినారు. దమయంతి దంపతులకు పిల్లలు లేకపోవడంతో ఆమె మరిది మిడకంటి ప్రతాపరెడ్డి రెండవ కుమారుడైన గొల్లగూడెం గ్రామానికి చెందిన మిడకంటి రాజశేఖర్ రెడ్డి అట్టి భూమిని కాజేయాలని దుర్బుద్ధితో అట్టి భూమిని 2022లోనే కొనుగోలు చేసినట్లు నకిలీ దస్తావేజులు తయారు చేయించినాడు. ఆ దస్తావేజులలో చూపబడిన లావాదేవీలతో నాకు ఎటువంటి సంబంధం లేదని, నా సంతకాన్ని ఫోర్జరీ చేసి నా భూమిని కాజేయాలని కుట్రతో మిడకంటి రాజశేఖర్ రెడ్డి కుట్రపూరితంగా నకిలీ దస్తావేజు తయారు చేయించాడని దమయంతి కూసుమంచి పోలీసులకు రాజశేఖర్ రెడ్డి పై ఫిర్యాదు చేసింది. ఇట్టి ఫిర్యాదుతో రాజశేఖర్ రెడ్డి పై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# 100 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా రంగోలి కార్యక్రమం..

**కేసముద్రం, జూన్ 23 గాండీవం:**

కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో సోమవారం 100 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కార్యాలయం ముందురంగోలికార్యక్రమంలో ఆర్పీలు,అందరూ పాల్గొని ముగ్గులు వేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో అనసూర్య,సంధ్య,సునీత, షప్న,స్వర్ణలత,లక్ష్మి,శ్రీలత, రమేష్,సుశీల,రామ్మూర్తి,వెంకటేశ్వర్లు,నర్మద సాగర్, వార్డ్ ఆఫీసర్ సింగిని ప్రభాకర్, మున్సిపల్ కార్యాలయం సిబ్బంది సంతోష్ తదితరులు పాల్గొన్నారు..



# ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

**అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి : పి ప్రావీణ్య, జిల్లా కలెక్టర్.**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి (గాండీవం తెలుగు దినపత్రిక) జూన్ 23**

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య అధికారులను ఆదేశించారు.ఐ సి సి సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 71 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ లు చంద్రశేఖర్, మాధురి, డి ఆర్ ఓ పద్మజ రాణి, లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# డ్రగ్స్ మహమ్మారిని తరిమేద్దాం

**డ్రగ్స్ రహిత సమాజాన్ని భావితరాలకు అందిద్దాం**

**మారకద్రవ్యాల నిర్మూలన మన అందరి బాధ్యత**

**మత్తు జీవితాన్ని చిత్తు చేస్తుంది**

**గజ్వేల్ ఏసీపీ నరసింహులు**

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి (గజ్వేల్), జూన్ 23 గాండీవం:**

డ్రగ్స్ మహమ్మారిని తరిమేద్దామని, డ్రగ్స్ రహిత సమాజాన్ని భావితరాలకు అందిద్దామని, మారకద్రవ్యాల నిర్మూలన మన అందరి బాధ్యత అని, మత్తు జీవితాన్ని చిత్తు చేస్తుందని గజ్వేల్ ఏసీపీ నరసింహులు అన్నారు. యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ వారోత్సవాల సందర్భంగా గజ్వేల్ ఏసీపీ నరసింహులు, ఇన్స్పెక్టర్లు బానోతు సైదా, ముత్యం రాజు సోమవారం గర్ల్స్ ఎడ్యుకేషన్ హబ్ గజ్వేల్ విద్యార్థినులతో కలసి ఎడ్యుకేషన్ హబ్ నుండి గజ్వేల్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే అనర్థాల గురించి వారికి అవగాహన కల్పించారు. యాంటీ డ్రగ్ సోల్జర్ అని సెల్ఫీ ఫోటో కూడా తీయించారు. ఎడ్యుకేషన్ హబ్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గజ్వేల్ ఏసీపీ నరసింహులు మాట్లాడుతూ గంజాయి ఇతర మత్తు పదార్థాల రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ముఖ్యంగా యువత ఆనందం కొరకు మత్తును అలవాటు చేసుకుని జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ వారోత్సవాల సందర్భంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ ఆదేశానుసారం గజ్వేల్ ఎడ్యుకేషన్ హబ్ విద్యార్థినిలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు,




ఉపాధ్యాయులు గమనిస్తూ ఉండాలని తెలిపారు. యువత ఎంతో బంగారు భవిష్యత్తు కలిగి ఉండవలసిన వారు కొంతమంది చెడు మార్గాల వైపు ఆకర్షితులవుతున్నారని, మత్తుకు అలవాటు పడి గంజాయి అలవాటు చేసుకుని జీవితాలు నాశనం చేసుకుంటున్నారని, వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించేవారు వారి మానసిక స్థితిని కోల్పోయి నేరాలు చేసే అవకాశం ఉంటుందన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు మానవుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని, నరాలు గుండె సహా ప్రధాన అవయవాలు దెబ్బతినే అవకాశం ఉన్నదని తెలిపారు. గ్రామాలలో పట్టణాలలో మారకద్రవ్యాల విషయములో మారకద్రవ్యాలకు యువతను దూరంగా ఉంచాలని, డ్రగ్ రహిత తెలంగాణ సమాజం కొరకు అందరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ పోలీస్ ఇన్స్పెక్టర్లు బానోతు సైదా, ముత్యం రాజు, ఎడ్యుకేషన్ హబ్ ప్రిన్సిపల్ వనిషా, ఉపాధ్యాయులు, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా జడ్జి రమాదేవిని కలిసిన జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూన్ 23, గాండీవం:**

సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి సిద్దిపేట జిల్లా కోర్టులో జిల్లా జడ్జి రమాదేవిని మర్యాదపూర్వకంగా కలిశారు. హైమావతి జిల్లా కలెక్టర్గా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సోమవారం జిల్లా కోర్ట్ భవనంలోని జిల్లా జెడ్జి ఛాంబర్లో జిల్లా జెడ్జి రమాదేవిని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించారు. ఈ సందర్భంగా ఇరువురు జిల్లాకు సంభందించిన పలు విషయాలపై కొద్దిసేపు చర్చించారు.



# అంబేద్కర్ విగ్రహాలను ధ్వంసం చేసిన వారిపై చర్యలు చేపట్టాలి

**అంబేద్కర్ ఫిలాసఫీ అవార్డు గ్రహీత పాత సత్యం**

**జమ్మికుంట, జూన్ 23 (గాండీవం) :**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారం మాజీ సర్పంచ్, అంబేద్కర్ ఫిలాసఫీ అవార్డు గ్రహీత పాత సత్యం డిమాండ్ చేశారు. సోమవారం పట్టణ పరిధిలోని ధర్మారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వికారాబాద్ జిల్లా కునకచర్ల మండలం పుట్టపహాడ్, ఖమ్మం జిల్లా వైరా మండలంలోని కనకగిరి సిరిపురం లో గుర్తుతెలియని వ్యక్తులు అంబేద్కర్ విగ్రహాలను ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర వ్యాప్తంగా అంబేద్కర్ విగ్రహాల ధ్వంసా లూ రోజురోజుకి పెరిగిపోతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అంబేద్కర్ విగ్రహాలను ధ్వంసం చేసిన వారిని గుర్తించి కఠిన కారాగార శిక్ష విధించాలని ప్రభుత్వాన్ని కోరారు.





# శాంతిభద్రతల పరిరక్షణకు పాటుపడుతా...

**సారంగాపూర్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన గీతా**

**ఉమ్మడి కరీంనగర్ బ్యూరో జూన్ 23 గాండివం.**

జగిత్యాల జిల్లా సారంగాపూర్ ఎస్సై గా బదిలీపై వచ్చిన పాకాల గీతా సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ఇటీవల జగిత్యాల జిల్లాలో 8మంది ఎస్సై లు బదిలీ కాగా జగిత్యాల- 2 ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న పి. గీతారెడ్డి సారంగాపూర్ కు బదిలీ అయ్యారు.దాంతో ఆమే బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎస్సై గీతా మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు పాటుపడుతానన్నారు. అసాంఘిక కార్యకలాపాలను అరికడుతానని చెప్పారు.యువత చెడు అలవాట్లకు పోయి బంగారు భవిష్యత్తును పాడుచేసుకోవద్దని ఎస్సై గీతా సూచించారు.



# రాష్ట్ర సచివాలయం నుండి ముఖ్యమంత్రి మరియు రాష్ట్ర మంత్రులు రైతులతో ముఖా ముఖి

**రైతు భరోసా లో భాగంగా జిల్లాలోని అన్ని రైతు వేదికల ద్వారా ప్రత్యక్ష ప్రసారం**

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 23 గాండీవం:**

వానాకాలం 2025 కి సంబంధించి పంట సాగు కై పెట్టుబడి సాయాన్ని రైతు భరోసా పథకం ద్వారా నిధులను విజయవంతంగా రైతుల ఖాతాలో జమ చేసిన సందర్భంగా. 24.6.25 నాడు సాయంత్రం 6 గంటలకు రాష్ట్ర సచివాలయం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి మరియు ఇతర మంత్రులు హైదరాబాద్ నుండి రైతు సదస్సులో రైతులతో ప్రత్యక్ష ముఖాముఖి పాల్గొంటారని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు .ఈ కార్యక్రమం ఒక పండుగ వాతావరణం లో ఈ రైతు సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించేందుకు జిల్లాలోని ప్రతి రైతు వేదిక వద్ద ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇందుకు నోడల్ ఆఫీసర్ గా మండల స్థాయి అధికారులు నియమించి రైతు వేదికల వద్దకు ప్రజాప్రతినిధులు రైతులు చేరుకునేలా చర్యలు తీసుకోవడం జరిగినదని ఈ ప్రకటనలో కలెక్టర్ పేర్కొన్నారు.



# ప్రభుత్వ జూనియర్ కళాశాల త్వరగా ప్రారంభించాలి..!ఎస్ఎఫ్ఐ...

**జూలూరుపాడు జూన్ 23 గాండీవం పత్రిక:**

స్థానిక జూలూరుపాడు మండల కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల శాంక్షన్ అయిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు పెరుమాళ్ళ పవన్ కుమార్ అన్నారు. ఎస్ఎఫ్ఐ జూలూరుపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో 2022 సంవత్సరంలో అప్పటి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గార్లపాటి పవన్ కుమార్, బుర్రా వీరభద్రం నాయకత్వంలో మండలం మొత్తం 2 రోజులు పాటు 50 కిలోమీటర్లు పాదయాత్ర పాదయాత్ర నిర్వహించి, అప్పటి వైరా శాసనసభ్యులు రాములు నాయక్ ని కలిసి ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేయగా, జూలూరుపాడు మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల శాక్షన్ చేసారన్నారు. కానీ ఇప్పటి వరకూ ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం ఏర్పాటు చేయలేదన్నారు. ప్రభుత్వం త్వరగా జూనియర్ కళాశాల త్వరగా ప్రారంభించాలని డిమాండ్ చేశారు. తక్షణమే జూనియర్ కళాశాలకు కేటాయించిన ప్రాంతంలో నూతన భవనం నిర్మాణం ప్రారంభించాలన్నారు. భవనం ప్రారంభించకపోతే మళ్ళీ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటం నిర్వహిస్థామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు దేవరకొండ పృధ్వి, దేవరకొండ ప్రసాద్, కోట చరణ్, కోట ప్రదీప్, చాపలమదుగు ఆకాష్ పాల్గొన్నారు.



# 2వ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయండి.

**మహాసభల పోస్టర్ ఆవిష్కరణ.**

**డిహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్.**

**ఉమ్మడి కరీంనగర్ బ్యూరో జూన్ 23 గాండీవం.**

జగిత్యాల పట్టణ కేంద్రంలో సోమవారం దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ ఆధ్వర్యంలో 2 వ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భువనేశ్వర్ మాట్లాడుతూ... దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జులై 7,8 న వరంగల్ లో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని భూమేశ్వర్ పిలుపునిచ్చారు. అనంతరం సభకు 2వ మహాసభల కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మోనుగురు హన్మంత్,ఆరెల్లి జీవన్, దువాస లక్ష్మీనారాయణ, , మోతే గంగ భవాని, బుధవ్వ,జువ్వ అనురాధ,కొండా రాజయ్య, ప్రభాకర్, గంగానార్సయ్య, ప్రవీణ్, లావణ్య, లక్ష్మి. స్వప్న, ప్రజా నాట్యమండలి అధ్యక్షులు బొల్లె లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



# బీటీ రోడ్ల,బ్రిడ్జిల నిర్మాణానికి శంకుస్థాపనలు చేసిన ఎంపీ,ఎమ్మెల్యే

**కల్వకుర్తి నియోజక వర్గ ప్రతినిధి, జూన్ 23, గాండీవం:**

కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ, కల్వకుర్తి మండలాల పరిధిలోని పలు గ్రామాలకు బీటీ రోడ్ల పనులకు,బ్రిడ్జి నిర్మాణాలకు సోమవారం ఎమ్మెల్యే,ఎంపీ శంకుస్థాపనలు చేశారు. వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామం నుంచి కుప్పగండ్లకు 2.50 కోట్లు,బైరాపూర్ నుంచి అజిలాపూర్ వరకు 4.80 కోట్లు,బైరాపూర్ నుంచి చాంద్రాయణపల్లి మీదుగా గోకారం వరకు 4.48 కోట్ల రూపాయలు అలాగే కల్వకుర్తి మండలం గుండూర్ నుంచి రంగాపూర్ మీదుగా మొకురాల వరకు బ్రిడ్జి నిర్మాణానికి 2.40 కోట్లు,గుండూర్ నుంచి సుద్దకల్ బ్రిడ్జి కి 3.00 కోట్లు, నాగర్ కర్నూల్ రోడ్డు లో కల్వకుర్తి నుంచి పంజుగుల బ్రిడ్జి కి 2.50 కోట్లు,తర్నికల్ నుంచి తోటపల్లి బ్రిడ్జి కి 4.00 కోట్లతో పాటు తోటపల్లి లో అంగన్వాడీ భవానికి 8.00 కోట్లతో శంకుస్థాపనలు చేశారు.వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనంద్ కుమార్,ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు జిల్లెల్ల రాములు,భూపతి రెడ్డి,సంజీవ్ యాదవ్ కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు%ౌ





# ఈవీఎం గోదామును పరిశీలించిన జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూన్ 23, గాండీవం:**

జిల్లా కలెక్టర్ హైమావతి కలెక్టరేట్ పక్కనగల ఈవీఎం గోదాంను సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నెలవారీ పరిశీలనలో భాగంగా గోదాం చుట్టూ కలియ తిరిగారు. లాగ్ బుక్ చెక్ చేసి విజిటర్స్ రిజిస్టర్ లో సంతకం చేశారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం చుట్టు సిసి కెమెరాల పనితీరు, పోలిస్ అధికారులు 24/7 గట్టి బందోబస్తు ఏర్పాటు, అలాగే రెవెన్యూ అధికారులు తరుచు గోదాం పరిసర ప్రాంతాన్ని పర్యవేక్షణ చెయ్యాలని కలెక్టర్ హైమావతి సూచించారు.



# డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ సిద్ధాంతాన్ని ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేస్తున్నారు.

**నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు**

**నాగర్ కర్నూల్ ప్రతినిధి, జూన్ 23 గాండీవం :**

నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అమ్రాబాద్ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్ లి ఆధ్వర్యంలో డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా అమ్రాబాద్ కొత్త బస్టాండ్ ఆవరణలో చెట్లు నాటి నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లినాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు పాల్గొని మాట్లాడుతూ డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ భారతీయ రాజకీయాలలో ఒక అసాధారణ వ్యక్తి, ఆయన జీవితం, త్యాగం ఇప్పటికీ దేశభక్తికి, జాతీయ సమైక్యతకు ప్రతీకగా నిలుస్తాయి.

**భారతీయ జనసంఘ్ స్థాపన, లక్ష్యాలు**

దేశ సమగ్రతకు, ఐక్యతకు భంగం కలిగించే విధానాలకు వ్యతిరేకంగా 1951లో భారతీయ జనసంఘ్ పార్టీని స్థాపించారు. ఈ పార్టీ లక్ష్యం "ఒక దేశంలో ఒకే రాజ్యాంగం, ఒకే ప్రధాని, ఒకే జెండా" (ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిషాన్ నహీ చలేగా) అనే నినాదంతో భారతదేశ సమైక్యతను బలోపేతం చేయడం. జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370ని రద్దు చేయాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య విలువలు: అధికారంలో ఉన్న వారి విధానాలను వ్యతిరేకించి, దేశ ప్రయోజనాల కోసం రాజీపడకుండా పోరాడిన ఒక బలమైన ప్రజాస్వామ్య నాయకుడు వారు కలలుగన్న జమ్ము కాశ్మీర్ ఆర్టికల్ 370 ని భారత ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేసి వారి యొక్క ఆశయ సాధనలో నడవడం జరుగుతుందని కొనియాడినారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు గోలి రాజు కొయ్యల మల్లేష్ మాదిగ నోముల చంద్రయ్య గౌడ్ నోముల శంకర్ గౌడ్ పగిడి పాల అనిల్ నోముల రాజు గౌడ్ ఎర్ర గిన్నెల వెంకటేష్ చారి ఉప్పల పరమేష్ నోముల రమేష్ గౌడ్ వెంకన్న నోముల శంకర్ గౌడ్ జెల్ల శివ జంపుల క్రాంతి నోముల వెంకట్ నారాయణ గౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది



# మత్తు పదార్థాలకు బానిసలై బావి భవిష్యత్‌ను పాడుచేసుకోవద్దు

### డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు కృషిచేయాలి

### గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్

### మొక్కలు నాటిన సెక్రెట్ హార్ట్ స్కూల్ విద్యార్థులు

### వన్టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంల్లో

**గోదావరిఖని జూన్ 23 గాండీవం**

తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్ ఫ్రీ రాష్ట్రంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల ప్రకారం తెలంగాణ రాష్ట్ర డిజిపి మరియు రామగుండం పోలీస్ కమిషనరేట్ కమిషనర్ ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల ఏర్పడే చెడు ప్రభావాలపై ప్రజల్లో విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావడంలో భాగంగా వీక్ ల్యాండ్ కార్యక్రమంలో ఈరోజు సోమవారం గోదావరిఖని సెక్రెటరీ హార్ట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చెట్లు నాటే కార్యక్రమాన్ని చేపట్టామని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ అన్నారు సోమవారం ఆయన సెక్రటరీ స్కూల్ విద్యార్థిని విద్యార్థులతో అలాగే గోదావరిఖని వన్ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి రెండవ సి ఐ శ్రీనివాస్ ఎస్ఐల సమక్షంలో హై స్కూల్ ప్రిన్సిపల్ ఆరోగ్య మేరీ లతో కలిసి చెట్లు నాటారు అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు లోను కాకుండా చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని గోదావరిఖని ఏసిపి ఎం రమేష్ సూచించారు. ఈరోజు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన వారోత్సవాల్లో భాగంగా %ఎమ్ఘశ్రీ ఎశీబతీ ఎఱఅస ఢ జూశ్రీఘత్ ఖ్ తీవవ- ్ఘఎ అశీ శీ ఎతీబస్త్రం% అనే నినాదం తో గురువారం గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సెక్రెడ్ హార్ట్ స్కూల్లో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో గంజాయి మత్తుపదార్థాల నియంత్రణ పై విద్యార్థులకు అవగాహన మరియు పిల్లలతో మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి గోదావరిఖని ఏసీపీ ఎం రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులతో మాట్లాడుతూ...విద్యార్థి దశ నుండే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష సాధన దిశగా అడుగులు వేయాలని, విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని, మత్తు పదార్థాలైన






గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు తీసుకుంటే భవిష్యత్తు అంధకారం అవుతుందని సూచించారు. కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలకు చేరుకుని తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తేవాలని సూచించారు. మీ కాలనీ, మీ చుట్టూ ప్రక్కల ప్రాంతం లో ఎక్కడైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లయితే పోలీస్ దృష్టికి తీసుకురావాలన్నారు. సమాచారం అందించిన వివరణ గోపిగా ఉంచబడుతుందన్నారు. ఎసిపి, సీఐ, ఎస్సైలు విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి,ఎస్సై రమేష్, భూమేష్, పోలీస్ సిబ్బంది, టీచర్స్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రామగుండం కార్పొరేషన్ 100 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా

### ఇంకుడు గుంతలను

### మురికి నీటి కాలువలను శుభ్రం చేసిన సిబ్బంది

**గోదావరిఖని జూన్ 23 గాండీవం**

వంద రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో సోమవారం వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రాంగణం ఉన్న రెండు ఇంకుడు గుంతలను , నగర పాలక సంస్థ కార్యాలయం వెనుక మరో ఇంకుడు గుంతను శుభ్రం చేసి పూర్తి స్థాయిలో ఉపయోగంలోకి తీసుకువచ్చారు. అలాగే మురుగు 27, 49 , 50 డివిజన్ లలో ప్రవహిస్తున్న మురుగునీటి కాలువల్లో పూడిక తొలగింపు పనులు చేపట్టారు. ఆ తరువాత వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక ఫ్లెక్సీ బోర్డు ఎదుట నగర పాలక సంస్థ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది " సెల్ఫీ" లు దిగారు . నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి ఈ కార్యక్రమాలను పర్యవేక్షించడంతో పాటు వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా చేపడుతున్న కార్యక్రమాలను విజయవంతం చేస్తామని నగర పాలక సంస్థ సిబ్బంది , మెప్మా సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్ కుమార స్వామి , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ , మెప్మా సి ఓ లో శ్వేత , ఊర్మిళ , ప్రియ దర్శిని తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

### శనివారంలోగా ప్రతి వారం ఆన్లైన్లో పొందుపరచాలి

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి ఆదేశం

**సిద్ది పేట జిల్లా ప్రతినిధి, జూన్ 23, గాండీవం:**

ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించి సంబంధిత వివరాలను శనివారంలోగా ప్రతివారం ఆన్లైన్లో పొందుపరచాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ఐడిఓసిలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరీమా అగర్వాల్, అబ్దుల్ హమీద్ లతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలను స్వీకరించారు. అంతకుముందు ఉదయం 9:30 గంటల నుండి 10:30 వరకు జిల్లా అధికారులతో ఇప్పటివరకు ప్రజవాణి కార్యక్రమాల ద్వారా స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారం, పెండింగ్ వివరాలు శాఖల వారీగా రివ్యూ చేసి జిల్లాలోని ప్రజలకు ప్రజావాణి కార్యక్రమంపై సదభిప్రాయం కలిగేలా అధికారులు వారి వారి శాఖలకు వచ్చిన ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేసి ఆయా వివరాలను ఆన్లైన్లో పొందుపరచాలని అన్నారు. ఒకవేళ ఆయా సమస్యలు మీపరిధిలో లేనట్లయితే ఆ వివరాలను కూడా అర్జీదారుకు స్పష్టంగా తెలియజేయాలని ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి 186 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజమ్మ, అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సామాజిక సంక్షేమ పాఠశాలలో మిగిలిన సీట్ల కేటాయింపుపై రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రాతినిధ్యం

**గోదావరిఖని జూన్ 23గాండీవం:**

రామగుండం నియోజకవర్గానికి చెందిన అర్హులైన విద్యార్థులు సామాజిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో చదివేందుకు అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ నేడు రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలసి, మిగిలిన సీట్ల కేటాయింపుపై ప్రాతినిధ్యం వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ:"రామగుండం నియోజకవర్గంలోని అనేక మంది విద్యార్థులు సామాజిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో చేరేందుకు ఆసక్తిని చూపుతున్నారు. అయితే ఇంకా కొన్ని సీట్లు కేటాయించకపోవడం వల్ల విద్యార్థులు అవకాశాల నుంచి దూరంగా నిలిచే ప్రమాదం ఉంది. అందువల్ల, మిగిలిన సీట్లను అత్యవసరంగా రామగుండం విద్యార్థులకు కేటాయించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాను" అని అన్నారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ వినతిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారులను వెంటనే ఆదేశించి మిగిలిన సీట్లను త్వరితగతిన కేటాయించే చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.



## రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేసి లబ్ధిదారులకు నిధులు మంజూరు చేయాలి.

### రాయికోడ్ మండల బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు. హస్నాబాద్ మల్లేష్ కుర్మ.

**రాయికోడ్, జూన్ 23 గాండీవం:**



రాజీవ్ యువ వికాస్ పథకంను అమలు చేసి లబ్ధిదారులకు నిధులు మంజూరు చేయాలని

రాష్ట్ర ప్రభుత్వం స్వయం ఉపాధి రుణాలకై రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకానికి రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగ యువత 16లక్షల 25వేల మంది దరఖాస్తులు చేసుకున్నారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2వ తేదీన నిధులు మంజూరు చేస్తామని ప్రకటించి వాయిదా వేయడంతో నిరుద్యోగ యువత తీవ్ర నిరాశలో ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేసి నిధులు మంజూరు చేయాలని, బడ్జెట్ ని పెంచి అర్హులైన వారందరికీ పథకాన్ని వర్తింపచేయాలనీ ప్రభుత్వంనికి మల్లేష్ కుర్మ కోరారు. రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ఎలాంటి షరతులు లేకుండా లబ్ధిదారులందరికి నిధులు మంజూరు చేయాలి. ఈ పథకానికి బడ్జెట్ లో నిధులు పెంచాలి. రాజకీయ ప్రమేయం లేకుండా అర్హులైన వారందరికీ ఈ పథకాన్ని అమలు చేయాలని కోరారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి...

**మెదక్ జిల్లా ప్రతినిధి గాండీవం జూన్ 23,**



పురుగు మందు సేవించి చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మల్లంపేట గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది.ఏఎస్సై తుక్కయ్య కథనం మేరకు వివరాలు...గ్రామానికి చెందిన చింతకుంట గంగయ్య(46) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.ఇటీవల కొంతకాలంగా ప్రతి నిత్యం మద్యం సేవిస్తున్నాడు.ఈనెల 15న సాయంత్రం మద్యం సేవించి ఇంటికి వచ్చాడు.రోజు మద్యం సేవిస్తే ఎలా అని భార్య అనడంతో మనస్తాపం చెందిన అతను అదే రోజు మద్యంలో పురుగు మందు కలిపి సేవించాడు.ఇంటికి వచ్చి వాంతులు చేసుకున్నాడు.ఇంట్లో వారు అడిగిన ఏమీ చెప్పలేదు.ఈనెల 19న చికిత్స నిమిత్తం మెదక్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం గాంధీకి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు.మృతుడికి భార్యతో పాటు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.కూతురు భవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## మానవత్వం సాటి 40 వేలు విరాళం అందించిన

### ప్రభుత్వామోదిత పాఠశాలల సంఘం- ట్రస్మా.

### ప్రైవేట్ ఉపాధ్యాయులు రమేష్ కు కుటుంబానికి 40 వేలు విరాళం ఇచ్చిన ట్రస్మా

### ట్రస్మా ఉదార స్వభావానికి ప్రవేటు ఉపాధ్యాయుల కృతజ్ఞతలు

**ద్వారక నగర్ జూన్ 23 గాండీవం**

గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో అనేక పాఠశాలలో హిందీ విషయ భోధకులుగా అనేక ఏళ్ల నుండి పని చేసిన రమేష్, ప్రస్తుతం ఉషోదయ, సిదార్థ హై స్కూల్స్ లో పని చేస్తు గుండె పోటుతో పరమపదించినారు. లిఅందులకు వారి కుటుంబ సభ్యులను ట్రస్మా రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు సమ్మా రావు గారి ఆధ్వర్యంలో కలిసి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి 40వేలు అందచేసి ఈ సందర్భంగా ముఖ్య అతిథులు గా హాజరైనా ట్రస్మా రాష్ట్ర కన్వీనర్ అరుకాల రామశ్చ%శీ%ద్రారెడ్డి మాట్లాడుతూ రమేష్ లేని లోటు ఎవరు తీర్చలేనిది అని, హింది ఉపాధ్యాయులుగా పాఠశాల విద్యారంగానికి చేసిన అభినంద నీయమన్నారు. ఇంకను ఈ కార్యక్రమంలో ట్రస్మా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, యం.విజయానందు, పరుపాటి అంజారెడ్డి,చందుపట్ల తిరుపతి రెడ్డి, యస్. వెంకటేశ్వర రావు, ఊర సమ్మి రెడ్డి భోగా నాగరాజు పాల్గొని సంతాపం ప్రకటించారు.




## బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో కోదండ రామాలయం ప్రాంగణంలో వృక్షారోహణం

### బజరంగ్దళ్ అఖిల భారతీయ పిలుపుమేరకు.....

**గోదావరిఖని జూన్ 23 గాండీవం**

బజరంగ్ దళ్ అఖిల భారతీయ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా సేవా సప్తాహం బజరంగ దళ్ ఆధ్వర్యంలో వృక్షారోహణం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. స్థానిక శ్రీ కోదండ రామాలయం ప్రాంగణంలో బజరంగ్దళ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బజరంగ్దళ్ పెద్దపల్లి జిల్లా సంయోజక్ ముష్కే సంపత్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సేవా సప్తాహం పేరుతో వృక్షారోహణం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం బజరంగ్దళ్ నిర్వహిస్తుందని అందులో భాగంగా ఈ రోజున కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు ధర్మరక్షణలో భాగంగా ప్రకృతిని కాపాడుకునే పని కూడా విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ భాగం అని దేవి దేవతలని ధర్మ గ్రంధాలు కాపాడుకున్నట్టే ఈ ప్రకృతిని కాపాడుకోవడం కోసం ప్రతి కార్యకర్త పని చేస్తాడని చెట్టు నీ పుట్టని సృష్టిలోని పంచభూతాలని దేవతలగా భావించే హిందూ సమాజం ప్రకృతిని కాపాడే కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు రోజురోజుకీ పెరుగుతున్న రోజు రోజుకి పెరుగుతున్న పర్యావరణ కాలుష్యాన్ని తగ్గిస్తూ సాజసిద్ధమైన జీవన విధానానికి హిందూ సమాజం ముందుండాలని అలాంటి కార్యక్రమాలు చేయాలని అందుకే చెట్లు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవడం కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలని సేవా సురక్షా సంస్కార్ అనే నినాదాన్ని ప్రతి కార్యకర్త పాటిస్తూ ప్రకృతి పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు ప్రతి బజరంగ్ దళ్ కార్యకర్త 3 మొక్కలు నాటాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బజరంగ్దళ్ జిల్లా సంయోజక్ ముష్కే సంపత్ యాదవ్ విశ్వహిందూ పరిషత్ అడిగొప్పుల రాజు నగర సహకారదర్శి మునిగాల సంపత్ బండ రాజేశం మేడగొని అరవింద్ మద్దెల శ్రీనివాస్ బాలు వినయ్ కుమార్ శివ కిరణ్ నరేష్ లక్ష్మణ్ సాయి తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



## రిటైర్డ్ ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు కొండపాక శంకరయ్య అనారోగ్యంతో మృతి

**హుజురాబాద్, జూన్ 23 (గాండీవం) :**



ఎంతో మంది పేద విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పి ఉన్నత శిఖరాలకు చేర్చిన రిటైర్డ్ ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు కొండపాక శంకరయ్య సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్, ప్రధానోపాధ్యాయులు కొండపాక శంకరయ్య కొంత కాలంగా క్యాన్సర్ తో బాధపడుతూ హుజురాబాద్ పట్టణంలోని తన నివాసంలో సోమవారం మధ్యాహ్నం మృతి చెందాడు. వేలాది మంది విద్యార్థులకు విద్యాబుద్దులతో పాటు, సమాజంలో ఉన్న వివక్ష, అణిచివేతలు, అసమానతలు రూపు మాపాలని కోరుకున్న మహోన్నతమైన వ్యక్తి అని శంకరయ్య స్నేహితులు, గ్రామస్థులు తెలిపారు. శంకరయ్య మల్యాల, బోయినపల్లి, గోపాల్ పూర్, మంథని, జమ్మికుంట, లక్కారం ప్రభుత్వ పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా పనిచేసిన సమయంలో ఎంతో మంది విద్యార్థులను రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులను తయారు చేసి ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపారు. పూర్వ విద్యార్థులలో ఎంతో మందిని ప్రస్తుతం పోలీసులను, ఫిజికల్ డైరెక్టర్లను తయారు చేశారు. శంకరయ్య మృతి తెలుసుకున్న పూర్వ విద్యార్థులు, మిత్రులు, సన్నిహితులు, గ్రామస్తులు తీవ్ర ద్రిగ్భాంతికి గురైయ్యారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నామని గ్రామస్తులు, మిత్రులు, పూర్వ విద్యార్థులు తెలిపారు.



# లింగంపల్లిలో శాశ్వత ప్రాతిపదికన ఆటో స్టాండ్

## ఆటో డ్రైవర్ల సంక్షేమానికి సంపూర్ణ సహకారం

## పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్చెరు జూన్ 23 గాండీవం :**

మియాపూర్ నుండి పటాన్చెరు వరకు గల ఆటో కార్మికుల కోసం లింగంపల్లి చౌరస్తాలో నూతనంగా నిర్మించిన ఫ్లైఓవర్ కింద శాశ్వత ప్రాతిపదికన ఆటో స్టాండ్ ఏర్పాటు చేసేందుకు నిర్ణయించినట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. జాతీయ రహదారి 65 విస్తరణలో భాగంగా లింగంపల్లి చౌరస్తాలో నూతనంగా నిర్మించిన ఫ్లైఓవర్ మూలంగా స్థానికంగా ఆటో స్టాండ్ లేకపోవడం మూలంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆటో డ్రైవర్లు ఇటీవల ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి తెలిపారు. ఉచిత బస్సు మూలంగా గిరాకీలు తగ్గడంతో పాటు ఆటో స్టాండ్ లేకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం పోలీసులు, జాతీయ రహదారుల సంస్థ అధికారులు, ఆటో యూనియన్ సంక్షేమ సంఘం నాయకులతో కలిసి ఆటో స్టాండ్ స్థలం కోసం ఎమ్మెల్యే జీఎంఆర్ బిహెచ్ఇఎల్ చౌరస్తాను పరిశీలించారు. ఎవరికి ఇబ్బందులు తలెత్తకుండా ఫ్లై ఓవర్ కింద మూడు పిల్లర్ల మధ్యన ఆటో స్టాండ్ కోసం స్థలం కేటాయించాలని జాతీయ రహదారుల సంస్థ డి ఈ రామకృష్ణ ఆదేశించారు. సంబంధిత ఉన్నతాధికారులతో చర్చించి వారం రోజుల్లోగా ఆటో స్టాండ్ ఏర్పాటు చేస్తామని ఆయన కార్మికులకు హామీ ఇచ్చారు. ట్రాఫిక్ ఆంక్షలు, ఉల్లంఘనల పేరుతో ఆటో డ్రైవర్లను ఇబ్బంది పెట్టకూడదని, మానవతా దృక్పథంతో వ్యవహరించాలని ట్రాఫిక్ అధికారులకు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలోనూ ఆటో డ్రైవర్లకు సముచిత స్థానం కల్పిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులోనూ అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవేస్ డి ఈ రామకృష్ణ, రామచంద్రాపురం మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, ట్రాఫిక్ సిఐ విద్యాసాగర్ రెడ్డి, రామచంద్రాపురం సిఐ జగన్నాథ్, నగేష్ యాదవ్, ఆటో డ్రైవర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి, ఆటో డ్రైవర్లు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# ఏసీబీ కి పట్టుబడిన జిహెచ్ఎంసి గోల్నాకా అసిస్టెంట్ ఇంజనీర్ మనీషా

**హైదరాబాద్ గాండీవం పత్రిక జూన్ 23**

15 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు. బిల్లు ప్రాసెస్ చేసి పైకి పంపించడానికి 20 వేలు లంచం డిమాండ్ చేసిన గోల్నాకా అసిస్టెంట్ ఇంజనీర్ మనీషా 5 వేలు అడ్వాన్స్ ఇచ్చి., మిగతా 15వేలు ఇచ్చే ముందు ఏసీబీ కి పట్టించిన భాదితులు..లంచం తీసుకుంటూ పట్టుబడిన అసిస్టెంట్ ఇంజనీర్ మనీషా ను అరెస్ట్ చేసి నాంపల్లి ఏసీబీ కోర్టు లో హాజరు పరిచిన ఏసీబీ అధికారులు..



# శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా వివిధ బూతుల్లో మొక్కలు నాటారు.

**నాగర్ కర్నూల్ ప్రతినిధి, జూన్ 23 గాండీవం :**

నాగర్ కర్నూలు జిల్లాలో శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు నాగర్ కర్నూల్ అనేక ప్రాంతాలలో మొక్కలు నాటడం జరిగింది. 1953 జూన్ - 23 -370 ఆర్టికల్ కు వ్యతిరేకంగా జరిగిన కార్యక్రమం అరెస్టు అనుమానాస్పద స్థితిలో మరణించడం జరిగింది. ఈరోజు బలిదాన్ దివాస్ గా నిర్వహించడం జరిగింది.. ఇప్పటివరకు నాగర్ కర్నూల్ లో శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదానుదివాస్ లో సందర్భంగా నాగర్ కర్నూల్ మున్సిపల్ టౌన్ కు సంబంధించిన ఎండబెట్ల 125 , 126, 114, 124, 113, 120, 111, 152, 123 ,117, వివిధ బూతులలో మొక్కలు నాటే కార్యక్రమం పూర్తి చేయడం జరిగింది. బూతులు రాచూరి బాలరాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ ప్రమోద్ కుమార్ శక్తి కేంద్ర ప్రబారి యాదగిరిరావు మండల కమిటీ సభ్యుడు సూరి, సీనియర్ నాయకులు విష్ణు మొదలగువారు పాల్గొనడం జరిగింది. ముఖర్జీ యొక్క ఆశయాలు ఆయన గొప్పతనం వివరించడం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది





# రిజిస్ట్రేషన్ చార్జీల పెంపుపై ప్రభుత్వం పునరాలోచించాలి

## మార్కెట్ వ్యాల్యూ పెంచితే రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీ 3 శాతం చేయాలి

## హైడ్రాతో రియల్ ఎస్టేట్ వ్యాపారం సర్వనాశనం

## ప్రభుత్వం రిజిస్ట్రేషన్ కార్యాలయాలను నిర్మించాలి

## సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు పంతంగి వీరస్వామి గౌడ్

**తెలంగాణ బ్యూరో, జూన్ 23, గాండీవం:**

రాష్ట్ర ప్రభుత్వం భూముల రిజిస్ట్రేషన్ చార్జీల పెంపుపై పునరాలోచించాలని, ఒకవేళ మార్కెట్ వ్యాల్యూ పెంచితే రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీ 3 శాతం చేయాలని తెలంగాణ జైగౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు, సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ గార్డెన్ దగ్గర జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రిజిస్ట్రేషన్ చార్జీలను గత ప్రభుత్వం పెంచిందని గుర్తు చేశారు. తిరిగి నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచితే సామాన్య ప్రజలకు ఇబ్బందిగా మారే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రిజిస్ట్రేషన్ చార్జీల పెంపుతో రియల్ ఎస్టేట్ రంగం కుదేలు కానుందని వివరించారు. మార్కెట్ విలువలు పెరగడం వల్ల సామాన్య ప్రజలకు బిల్డింగ్ పర్మిషన్ తో పాటు ఎల్ఆర్ఎస్ కు విపరీతంగా డబ్బులు ఖర్చు అయ్యే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. మార్కెట్ రేట్లు పెంచడంతో సామాన్య ప్రజలు కనీసం ఇంటిని నిర్మించుకునే పరిస్థితిలో ఉండలేరని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న చార్జీలని అమలు చేయాలని పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో ఎల్ఆర్ఎస్ కోసం ఆన్లైన్లో రూ.10 వేలు చెల్లించిన వారికి మున్సిపాలిటీ అధికారులు ఆప్షన్ తీసుకోవట్లేదని తెలిపారు. ఎల్ఆర్ఎస్ పెండింగ్ లేకుండా రెగ్యులర్ చేసేటట్టు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎల్ఆర్ఎస్ కొరకు వెయ్యి రూపాయలు కట్టినవే అమలు చేస్తున్నారు తప్ప పదివేల



రూపాయలు చెల్లించిన వారికి ఎల్ఆర్ఎస్ రెగ్యులరైజేషన్ చేయడం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 142 సబ్ రిజిస్టర్ ఆఫీసులు ఉన్నా వాటిలో పదుల సంఖ్యలో మాత్రమే సొంత భవనాలు ఉన్నాయని, అద్దె భవనాలకు బదులుగా ప్రభుత్వం నూతనంగా సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. సూర్యాపేటలో కృష్ణ కాలనీలో గత 20 సంవత్సరాల క్రితమే సబ్ రిజిస్టర్ కార్యాలయానికి ఎనిమిది గుంటల స్థలం భూమి యజమానులు సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసుకు రిజిస్ట్రేషన్ చేశారని చెప్పారు. నిధులు కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. హైడ్రా వల్ల రాష్ట్ర వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం సర్వనాశనమైందన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారంపై ఆధారపడ్డ ఎన్నో కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యంగౌడ్, రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి పాల సైదులు, జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి అంజయ్యగౌడ్, పట్టణ గౌరవ సలహాదారుడు, మాదిరెడ్డి గోపాల్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు ఐతగాని మల్లయ్యగౌడ్, ఆకుల మారయ్యగౌడ్, పట్టణ కార్యదర్శి గిరీశం, పట్టణ ఉపాధ్యక్షుడు బానోతు జానీనాయక్, సత్యనారాయణ రెడ్డి, నాగయ్య, పట్టణ కార్యదర్శి రాపర్తి జానయ్య, పట్టేటీ కిరణ్, సారగండ్ల కోటేషూ, జిల్లా ఉపాధ్యక్షుడు కోడి లింగయ్య, కిషోర్ కుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి.

## గొల్లపల్లి ఎస్సై చిర్ర సతీష్ కుమార్

**ఉమ్మడి కరీంనగర్ బ్యూరో జూన్ 23 గాండీవం.**

విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని మత్తు డ్రగ్స్ పదార్థాలకు ఆకర్షణ కావద్దని గొల్లపల్లి ఎస్సై చిర్ర సతీష్ కుమార్ అన్నారు. గొల్లపల్లి మండల పరిధిలోని సిల్వకోడూరు జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గంజాయి మత్తు పదార్థాలపై దూరంగా ఉండాలని అవగాహన కల్పించారు. అనంతరం ఎస్సై సతీష్ కుమార్ మాట్లాడుతూ...మాదకద్రవ్యాలను నిర్మూలించేది నేటితరం విద్యార్థులు అన్నారు. విద్యార్థులు దృష్టి అంతా భవిష్యత్తుపైనే ఉండాలని నిషేధ డ్రగ్స్ పై ఆకర్షితులు కావద్దని విద్యార్థులకు సూచించారు. నిషేధ డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాలు విక్రయించినట్లయితే, తాగినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వెంకటేష్, పోలీస్ కానిస్టేబులు లక్ష్మణ్, శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు లక్ష్మీబాయి పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.




# భారీగా తరలివచ్చి ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన ప్రజలు.

## -విజయవంతమైన రక్తదాన శిబిరం

**నాగర్ కర్నూల్ ప్రతినిధి, జూన్ 23 గాంధీవం :**

నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను జిల్లా కేంద్రంలో క్యాంపు కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు కేక్‌లు కట్ చేశారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక జిల్లా కేంద్రంలో క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ కుచుకుళ్ళ సరిత రాజేష్ రెడ్డి దంపతులుచే సత్యనారాయణ స్వామి వ్రతం చేశారు. క్యాంప్ కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా యువకులు, కార్యకర్తలు భారీగా రక్తదానం చేశారు. నియోజకవర్గం నుండి తరలివచ్చిన వేలాదిమంది ఎమ్మెల్యేకు బొకేలు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. స్వీట్లు, కేక్‌లు తినిపించారు. పలువురు అధికారులు, వ్యాపార, వర్తక సంఘాలు, యువజన సంఘాల నాయకులు, జర్నలిస్టులు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, గ్రంథాలయ ఛైర్మన్ రాజేందర్ బర్త్ డే శుభాకాంక్షలు చెప్పారు.. పెద్దలు ఎంఎల్సీ దామోదర్ రెడ్డి ఆశీర్వాదం తీసుకున్నారు. బ్రాహ్మణ వేద పండితులు ఆశీర్వచనాలు ఇచ్చారు. అనంతరం గవర్నమెంట్ హాస్పిటల్ లో పేషంట్స్ కి అన్నం వడ్డించారు. భారీగా వచ్చిన వేలాది మందికి సాయి గార్డెన్స్ లో భోజనాలు ఏర్పాటు చేశారు. ప్రజాసేవకు జీవితం అంకితం ఎమ్మెల్యే నా జీవితం ఇక ప్రజా సేవకే అంకితమని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి తెలిపారు. డాక్టర్ గా ఉండి చేసిన సేవకంటే రాజకీయంలో ప్రజలకు చేస్తున్న సేవ ఎంతో సంతృప్తి ఇస్తుందన్నారు. మా నాన్న, ఎంఎల్సీ దామోదర్ రెడ్డి అడుగుజాడల్లో చివరి శ్వాఌ వరకు రాజీయాల్లో ప్రజా సేవకు అంకితం అవుతానన్నారు. నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదం, అండదండలతో ముందుకు సాగుతా అన్నారు. రాబోయే కాలంలో నాగర్‌కర్నూల్ ను విద్యా, వైద్యపరంగా అభివృద్ధి చేపడతానని అన్నారు.. ఈ కార్యక్రమంలోవివిధ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...





# సెమ్స్ ఒలింపియాడ్ 2025 పదవ

## తరగతి విభాగంలో నేషనల్ లెవెల్ 3వ ర్యాంక్ సాధించిన రాగం సిరితేజ

## సెన్స్ ఒలంపియాడ్ 2025 ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన గుడ్ మార్నింగ్ పాఠశాలవిద్యా కుసుమాలు

**ద్వారక నగర్ జూన్ 23 గాండీవం**

సెన్స్ ఒలంపియాడు 2025 ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన మన గుడ్ మార్నింగ్ పాఠశాలవిద్యా కుసుమాలు..జాతీయస్థాయిలో మూడు ర్యాంకులు రాగం సిరితేజ10 వ ర్యాంకు విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ డైరెక్టర్లు ఘనంగా సన్మానించారు. జోనల్ 1%5% ర్యాంకు డ్యాగం శాన్వి - ( 7%ష్ట జోనల్ 10 ర్యాంకులో రాగం ఆరాధ్య - ( 8%ష్ట) ఆసంపల్లి శ్రీహర్షిత్ -( 9%ష్ట ) అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థిని, విద్యార్థులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు.....సంపల్లి శ్రీహర్షిత్ -( 9వ )అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థిని, విద్యార్థులకు శుభఅశీస్సులు, హర్షభినందనలు తెలిపిన పాఠశాల కరెస్పాండంట్ ఆదర్శండే సమ్మా రావు, డైరెక్టర్ ఊర సమ్మిరెడ్డి చందుపట్ల తిరుపతిరెడ్డి ..ఇట్టి ఒలింపియాడ్ పోటీ పరీక్షలు నిర్వహించి విద్యార్థులను ప్రోత్సాహస్తున్న సేమ్స్ కన్వీనర్ అరుకాల రామశ్చంద్రారెడ్డికి వారి టీం కు కృతజ్ఞతలు తెలిపారు.






# బిసి రాజ్యాధికార సమితి రాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ గా రాచర్ల రాములు నియామకం

**కేసముద్రం,జూన్ 23 గాండీవం:**

బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దాసు సురేష్ ఆధ్వర్యంలో తాళ్ళపూసపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రాచర్ల రాములు ని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ గా మేడ్చల్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో ప్రకటించి నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ బీసీ రాజ్యాధికార సాధన కొరకు దాసు సురేష్ చేస్తున్న పోరాటానికి నా వంతుగా కృషి చేస్తానని నా మీద నమ్మకంతో రాష్ట్ర స్థాయి పదవి అప్పజెప్పినందుకు దాసు సురేష్ కి సహకరించిన జిల్లా అధ్యక్షులు వీరేందర్ నా ప్రత్యేక ధన్యవాదములు..ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గండి వీరేందర్ గౌడ్, రాష్ట్ర యువ నాయకులు సాయి కిరణ్ పొడకంటి, శ్రీశైలం, గోపాల్, మహిళ నాయకులు శోభారాణి, భాగ్యలక్ష్మి, వివిధ జిల్లాల అధ్యక్ష్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు...



# మాదక ద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా- అవగాహన వారోత్సవాలలో భాగంగా మొక్కలు నాటిన వేములవాడ రూరల్ పోలీస్

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 23 గాండీవం:**

మాదక ద్రవ్యాలా దుర్వినియోగం అక్రమ రవాణా- అవగాహన వారోత్సవాలలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ శ్రీ మహేష్ బి గితే ఆదేశాల మేరకు వేములవాడ రూరల్ మండలం లోని నూకలమర్రి గ్రామం లోని ప్రభుత్వ పాఠశాల యందు మొక్కలు నాటడం జరిగింది. అనంతరం వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల గురించి వాటి వల్ల జరిగే నష్టం గురించి విద్యార్థు లకు అవగాహన కలిగి ఉండాలి అని, గుర్తు తెలియని వ్యక్తులు ఇచ్చే పదార్థాలు చాక్లెట్ లు తీసుకోకూడదు అని ఏదైనా సమాచారం తెలిస్తే 1908 నెంబర్ కి సమాచారం ఇవ్వచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై అంజయ్య, సిబ్బంది పాల్గొన్నారు.



# కార్మికుల కష్టంతో వచ్చిన లాభాలకై తప్పని ఎదురుచూపులు- సిఐటియు

ఆర్థిక సంవత్సరం గడిచి 3 నెలలు
అవుతున్న తేల్చని లాభాలు
మెండె శ్రీనివాస్ ఆర్జీవన్ కార్యదర్శి

**గోదావరిఖని జూన్ 23 గాండీవం**

తొలిసారి నష్టాలలో నుండి లాభాల్లోకి సంస్థను తీసుకొచ్చిన చరిత్ర సింగరేణి కార్మికులది అలాంటి కార్మికులు తమ రక్తాన్ని ధారపోసి శ్రమిస్తూ సంస్థను లాభాల్లోకి తీసుకు వస్తున్న సంస్థకు వచ్చిన లాభాలను చెప్పడానికి ఆర్థిక సంవత్సరం గడిచి మూడు నెలలు అవుతున్నా ఇంకెప్పుడూ చెప్తారని కార్మికులు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఎంతో టెక్నాలజీ మెరుగవుతున్న ఈ దశలో కూడా ఇంత ఆలస్యం కావడం ఏమిటని సిఐటియు ప్రశ్నిస్తుంది గత సంవత్సరం కన్నా ఉత్పత్తి అతి తక్కువ అయిన లాభాలు మాత్రం భారీగానే వచ్చినట్లు తెలుస్తుంది.

**కార్మికులు తగ్గిన పెరుగుతున్న లాభాలు**

ప్రతి సంవత్సరం సంస్థలో కార్మికులు పెద్ద మొత్తంలో తగ్గుతున్న సంస్థకు మాత్రం లాభాలు పెరుగుతూనే ఉన్నాయి. పైగా సంస్థ బొగ్గు రంగమే కాకుండా పవర్ ప్లాంట్ సోలార్ ఉత్పత్తి అంటూ వివిధ రంగాల వైపు అడుగుపెట్టడంతో సంస్థ లాభాల వైపు పురోగమిస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. అయినప్పటికీ సంస్థ మాత్రం తన లాభాలను ప్రతి సంవత్సరం ఆలస్యం చేస్తూ కార్మికులు కార్మిక సంఘాలు డిమాండ్ చేసేంతవరకు ప్రకటించకపోవడం సంస్థ యొక్క లోపాన్ని చూపిస్తున్నట్లు అవుతుంది.

**జూలైలో లాభాల వాటా ఇస్తేనే కార్మికులకు మేలు**

ఇప్పుడున్న కార్మికుల్లో దాదాపు చాలా మంది పనిచేస్తున్నారు వారి పిల్లల చదువులకే పుస్తకాలు బడి ఫీజులు తదితర ఖర్చులు పెద్ద మొత్తం భారంతో కూడుకున్నది. ఇప్పటికే పలువురు కార్మికులు ప్రైవేటు సంస్థల్లో అప్పులు తీసుకుంటూ మోసపోతున్న సంగతి తెలిసిందే ఈ నెలలో తమ పిల్లల చదువుల కొరకు అప్పుల స్థాయి రేటు మరింతగా పెరిగిపోయే అవకాశం ఎంతైనా ఉన్నది. విద్యాసంస్థలు మొదలైన నెలలో ఇస్తేనే కార్మికులకు తమ కష్టానికి వచ్చిన ఫలితాన్ని సద్వినియోగం చేసుకునే అవకాశం ఉన్నందున యాజమాన్యం వెంటనే లాభాలు ప్రకటించి వాటా చెల్లించాలని కార్మిక సంఘాలు ఇప్పటికే డిమాండ్ చేస్తున్నాయి.

**ప్రభుత్వాలు యూనియన్ మారిన తప్పని వాట ఆలస్యం**

ఏ ప్రభుత్వం వచ్చినా మా ప్రభుత్వం రావడం వల్లనే సంస్థకు లాభాలు పెరిగాయని గొప్పలు చెప్పడం దానికి తగ్గట్లే మా యూనియన్ ఒత్తిడి చేసిందంటూ గొప్పలు చెప్పుకోవడం మాత్రమే సరిపోతుందని కార్మికులకు అవసరం ఉన్న సమయంలో ఇప్పించి అలా ఒక దీర్ఘకాలిక ఒప్పందం చేయడంలో ఇప్పటివరకు ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలు కానీ గెలిచిన యూనియన్లు కానీ చేయలేకపోయాయి ప్రతిపక్షంలో ఉండగా వాటాకై ఒక విధంగా డిమాండ్ చేయడం గెలిచాక ఒక తీరు మాట్లాడడం సంస్థలో ఆనవాయితీగా వస్తుంది.

**35 శాతం వాటా లభించేనా**

గత మూడు నాలుగు సంవత్సరాలుగా ఏఐటీయూసీ ప్రతిపక్షంలో ఉండగా 30% వాటా కావాలని డిమాండ్ చేసిన తీరా గుర్తింపు సంఘంగా గెలిచిన తర్వాత ఇప్పుడు 35% వాటా ఇప్పించడంలో విఫలమైనట్లే చెప్పుకోవచ్చు. పైగా గత సంవత్సరం లాభాల వాటా విషయంలో పన్నులు పోగా ప్రకటించిన లాభాలపై కాకుండా సంస్థ అవసరాల కోసం సగం నిధులను పక్కన పెట్టిన విషయంపై తీవ్ర గందరగోళమే ఏర్పడింది. ఇప్పటికైనా సంస్థకు వచ్చిన పన్నులు పోగా వచ్చిన ఆదాయంపై చెల్లిస్తారా లేదా మళ్లీ అభివృద్ధి పేరిట సగం నిధులు పక్కకు పెట్టామని కార్మికులకు సగం పైనే చెల్లిస్తారా అని కార్మికుల్లో అనుమానాలు ఇప్పటికే మొదలయ్యాయి. ఇంకా తాజాగా 5000 కోట్ల పైన లాభాలు వచ్చాయని సంస్థ చైర్మన్ గారు చెప్పడంతో సంస్థకు వచ్చిన లాభాలపై యాజమాన్యం కూడా కొలిక్కి వచ్చినట్లు తెలుస్తుంది. గతంలో యాజమాన్యం ఎంత లాభాలు వచ్చాయి పన్నులు ఎంత మేర చెల్లించాము, టర్నోవర్ ఎంత, సంస్థకు ఉన్న నికర ఆస్తులు విలువ కరపత్రం రూపంలో కార్మికులకు తెలియజేసే ఆనవాయితీని మళ్లీ కొనసాగించాలని పలువురు కార్మికులు కోరుతున్నారు.




**ప్రతి సం. జులై నెలలో లాభాలవాట చెల్లించేలా దీర్ఘకాలిక ఒప్పందం చేయాలి**

కార్మికుల పిల్లలకై పాఠశాలలు ఖర్చులను పరిగణలోకి తీసుకొని, గత నాలుగైదు సం.రాలలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సంస్థకు వచ్చిన పన్నులు పోగా వచ్చిన లాభాలపై వాటా డిమాండ్ చేసినట్లు ఏఐటీయూసీ, ఐ ఎన్ టి యు సి యాజమాన్యంపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ?35% వాటా ఇప్పించాలని దీనిపై స్ట్రక్చర్ సమావేశంలో జూలై నెలలో లాభాల వాటా చెల్లించేలా దీర్ఘకాలిక ఒప్పందం చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియుగా డిమాండ్ చేస్తున్నాము.అభినందనలతో మెండె శ్రీనివాస్ ఆర్జీవన్ కార్యదర్శి

# అన్ని డివిజన్ లలో పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని డిమాండ్.

దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి.
సిపిఐ నగర కార్యదర్శి కామ్రేడ్ కె.కనకరాజ్

**ద్వారక నగర్ జూన్ 23 గాండీవం**

రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో లలో వర్షాకాలం ప్రారంభమైనందున పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్ రామగుండం కార్పొరేషన్ అధికారులను డిమాండ్ చేశారు. సోమవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన సిపిఐ నగర సమితి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మద్ది ఎల్లా గౌడ్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోసిక మోహన్ తో కలిసి ఆయన పాల్గొని మాట్లాడుతూ నగరం లోని డివిజన్ లలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఓపెన్ డ్రైనేజీ లలో మురుగునీరు నిలువ ఉండి రోడ్లపై పారడం వల్ల దోమలు, ఈగలు వ్యాప్తి చెంది ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందని, కనుక ఓపెన్ డ్రైనేజీ మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లలో మురుగు ను ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య సిబ్బంది చే శుభ్రం చేయించే విధంగా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా రోడ్ల పై వర్షం వస్తె నీరు ఎక్కడికక్కడే నిలువ ఉంటుందని, దీని వల్ల వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు, వెంటనే రోడ్డు పై నీళ్లు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా అన్ని డివిజన్లలో రాత్రులందు వీధిలైట్లు వెలిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అన్ని డివిజన్ లలో ప్రధాన రోడ్ల పై పడ్డ గుంతల ను పూడ్చడానికి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంకా ఈ సమావేశంలో సిపిఐ, ఏఐటియుసి నాయకులు తాళ్లపెల్లి మల్లయ్య, మాటేటి శంకర్, తొడుపునూరి రమేశ్ కుమార్, ఎం.ఎ.గౌస్, పదాల కనకరాజు, సిరిసిల్ల మల్లేశ్, అబ్దుల్ కరీం, ప్రీతం, నవీన్ జగన్, సిర్ర మైసయ్య, చిలుముల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణితో సమస్యల పరిష్కారం

కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
మొత్తం 261 దరఖాస్తుల రాక

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 23గాండీవం :**

ప్రజావాణితో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి ప్రజల నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం అర్జీలు స్వీకరించారు. అనంతరం ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణికి మొత్తం 261 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ శాఖకు 106, హౌసింగ్ శాఖకు 53, డీఆర్డీఓకు 34,జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి 14, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు 12, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా విద్యాధికారికి ఐదు చొప్పున, జిల్లా వ్యవసాయ అధికారికి నాలుగు, సెస్ కార్యాలయం, మున్సిపల్ కమిషనర్ వేములవాడకు మూడు చొప్పున,ఏడీ సర్వే ల్యాండ్ రికార్డ్స్, ఎస్సీ కార్యాలయం, ఎస్సీ కార్పొరేషన్, అటవీశాఖ, జిల్లా పౌరసరఫరాల శాఖ, ఎంపీడీఓ గంభీరావుపేట, జీఎం ఇండస్ట్రీస్, జిల్లా వైద్యాధికారి, వేములవాడ రాజన్న ఆలయ ఈఓకు రెండు చొప్పున, ఎంపీడీఓ ముస్తాబాద్ కు ఒక దరఖాస్తు వచ్చింది. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు , సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# పోలీసులపై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వ్యాఖ్యలు దురదృష్టకరం

పోలీస్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోపిరెడ్డి

**తెలంగాణ బ్యూరో, జూన్ 23, గాండీవం:**



పోలీసులపై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ చేసిన వ్యాఖ్యలు దురదృష్టకరమని, అరాచక శక్తుల ఆగడాలను అడ్డుకుంటే పోలీసులపై అవినీతి ముద్ర వేస్తారా అని తెలంగాణ పోలీస్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోపిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లా రాజారాంపల్లిలో జరిగిన బిఆర్ఎస్ నియోజకవర్గ సమావేశంలో చేసిన అసంబద్ధ వ్యాఖ్యలను ఖండిస్తున్నామని స్పష్టం చేశారు. "లంచం తీసుకుంటే పోలీసులకు నడవదని, పోలీసులేమీ సుద్ధపూసలు కాదని, తెల్లారి లేస్తే ఐట్లకింద చెయ్యి పెట్టకుండా వారికి నడవదని, మనం వాళ్లకు భయపడాల్నా, వాళ్లు మనకు భయపడాల్నా తేల్చదని, సమాజంలో జరుగుతున్న దందాలపై మా నాయకులు దృష్టి పెడితే ఒక్క పోలీసూ విధుల్లో ఉండరు" అని బెదిరింపు ధోరణిలో మాట్లాడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. దందాలను అరికట్టడంలో, అవినీతిని కట్టడిచేయడంలో, శాంతి భద్రతలను కాపాడడంలో తెలంగాణ పోలీసు అంకిత భావంతో పనిచేస్తుందని, ఆ క్రమంలో ఎందరో పోలీసులు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారన్నారు. తమ వ్యక్తిగత జీవితాలను త్యాగం చేశారని పేర్కొన్నారు. ప్రజలకు అండగా నిలబడడంలో పోలీసు వ్యవస్థ ఎప్పుడూ వెనకడుగు వేయదని, అదే సమయంలో ఎవరి బెదిరింపులకూ పోలీసు వ్యవస్థ భయపడదని చెప్పారు. మీ ప్రభుత్వంలో పనిచేసిన పోలీసులమే కదా, భారత దేశంలోనే అత్యంత సమర్ధులైన పోలీసులు అని మీరే చెప్పారు కదా, మీ అధికారం పోగానే పోలీసులను అవినీతి పరులుగా ముద్రలు వేయడం సబబేనా అని, ఈ వ్యాఖ్యలు మీ రెండు నాల్కల ధోరణిని బయటపెడుతున్నాయని అన్నారు. మొత్తం పోలీసులను తప్పు పడుతున్న మీ ప్రజాస్వామిక ఆలోచనలను అనుమానించాల్సి వస్తుందని, పోలీసులపై, వారి కుటుంబ సంభ్యులపై మీరు వేసిన ముద్ర అమానవీయమైనదని, అవినీతి పరులు ఎవరైనా ఉంటే మీరు నిరభ్యంతరంగా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. అంతేగాని మీ అవకాశవాద రాజకీయాలకు పోలీసులను బాధ్యులను చేయవద్దని, మీ వ్యాఖ్యలను మీరు విజ్ఞతతో ఉపసంహరించుకోవాలని హెచ్చరిస్తున్నామని స్పష్టం చేశారు.

# మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా

గీతంలో మొక్కలు నాటిన డీఎస్పీ, సీఐ మరియు పోలీస్ సిబ్బంది.

**(సంగారెడ్డి జిల్లా గాండీవం పత్రిక జూన్ 23 ) పటాన్చెరు**

పర్యావరణ స్పృహను పెంపొందించడంతో పాటు మాదకద్రవ్యాల దుర్వినియోగ ప్రమాదాల గురించి అవగాహనను పెంచడంలో భాగంగా పటాన్ చెరు పోలీసు విభాగం సోమవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో మొక్కలు నాటారు.డీఎస్పీ ఎస్. ప్రభాకర్, పటాన్ చెరు సర్కిల్ ఇన్ స్పెక్టర్ వినాయకరెడ్డి, %ఇx% రాజు నేతృత్వంలో, దాదాపు 30 మంది పోలీసు సిబ్బంది గీతం ప్రాంగణంలో మొక్కలు నాటారు. పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన, మదకద్రవ్య రహిత సమాజాన్ని సూచిస్తూ రాష్ట్ర హరితీకరణకు దోహదపడటం లక్ష్యంగా ఈ కార్యక్రమం సాగింది. ఈ సందర్భంగా డీఎస్పీ ప్రభాకర్ మాట్లాడుతూ, మాదకద్రవ్య దుర్వినియోగం యొక్క తీవ్రమైన పరిణామాలను ప్రస్తావిస్తూ, మాదకద్రవ్య, సైకోట్రోపిక్ పదార్థాల హానికరమైన ప్రభావాలను వివరించారు. విద్యార్థులు, యువత అప్రమత్తంగా, బాధ్యతాయుతంగా ఉండాలని, మాదకద్రవ్య రహిత దేశాన్ని నిర్మించడానికి కట్టుబడి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గీతం నాయకత్వం కూడా చురుకుగా పాల్గొంది. గీతం, హైదరాబాదు రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, అతిథ్య-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, ఎస్టేట్ అధికారి డీవీపి మోహన్ మరియు వారి అడ్మిన్ సిబ్బంది తదితరులు ఉన్నారు.




# జనసంఘ్ వ్యవస్థాపకులు డా.శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ 72 వ వర్ధంతి వేడుకలు

**కేసముద్రం,జూన్ 23 గాండీవం:**

కేసముద్రం మండల బిజేపి అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ ఆధ్వర్యంలో జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ 72 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సంద ర్భంగా ఉప్పునూతల రమేష్ మాట్లాడుతూ కాశ్మీర్ కోసం డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఎన్నో పోరాటాలు చేశారన్నారు.నేడు భారతదేశంలో కాశ్మీర్ అంతర్భాగంగా ఉందంటే ముఖర్జీ బలిదానమే ప్రధాన కారణమన్నారు.దేశవ్యాప్తంగా అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించి తన ప్రాణాలు అర్పించిన గొప్ప జాతీయవాది ముఖర్జీ అని కొనియాడారు..జిల్లా కౌన్సిల్ సభ్యుడు పొదిల నరసింహారెడ్డి మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశ తొలి పరిశ్రమల మంత్రి డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ భారతీయ జనసంఘ్ స్థాపకుడిగా జాతీయ రాజకీయ చరిత్రలో ఒక ముఖ్యమైన స్థానాన్ని అధిగమించారని.న్యాయ వాది మరియు విద్యావేత్త అయిన శ్యామా ప్రసాద్ ముఖర్జీ విద్య, రాజకీయాలు, సమాజం మరియు సంస్కృతి రంగాలలో గణనీయమైన కృషి చేశారు. జమ్మూకాశ్మీర్ భారత యూనియన్‌తో పూర్తిగా ఏకం కావడానికి కూడా ఆయన కృషి చేశారు. కేసముద్రం ఎఎంసి మాజీ చైర్మన్ మాట్లాడుతూ డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ పోరాట స్ఫూర్తితో నేడు ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో ఆర్టికల్ 370 రద్దు చేసి గుర్తు చేశారు.బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బోగోజు నాగేశ్వరచారి కార్యక్రమ వందన సమర్పణ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ ముఖర్జీ దేశానికి సేవ చేయడంలో చూపిన అంకితభావాన్ని ప్రముఖంగా ప్రస్తావిస్తూ ఆయన ఎటువంటి అధికార పదవులను కోరుకోకుండా జాతీయ సమస్యలను పరిష్కరించడానికి ఆయన చూపిన అచంచలమైన సంకల్ప శక్తిని ఆయన గుర్తు చేసుకున్నారు...వ్యక్తిగత ప్రయోజనాల కంటే దేశానికి ప్రాధాన్యత ఇస్తూ డాక్టర్ ముఖర్జీ ఆదర్శాల నుండి ప్రేరణ పొందాలనిబిజెపి కార్యకర్తలను కోరారు..ఈ కార్యక్రమంలో జిల్లా బలిదాన్ దివస్ కో కన్వీనర్ గాంధీ వెంకట్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శులు బోగోజు ఉపేందర్, నాయకులు మల్లాల రాములు,బచ్చు లక్ష్మీనారాయణ,జుజ్జూరి వీరభద్రచారి,చంద్రకళ, సింగంశెట్టి మధుకర్ తదితరులు పాల్గొన్నారు...



# విద్యార్థులకు మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం.

**కొడిమ్యాల:జూన్ 23(గాండీవం).**

కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం రోజున మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె. వేణు విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వలన వచ్చే అనారోగ్య సమస్యలను వివరించారు.కళాశాల ఆంటీ డ్రగ్ కమిటీ సభ్యుడు బండ భాస్కర్ మాట్లాడుతూ డ్రగ్స్ మరియు మద్యం తాగడం అనేది ఒక వ్యసనంగా మారడం,ఐజ్జు లాంటివని దానికి విద్యార్థులు దూరంగా ఉండాలని తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి. తిరుపతి మాట్లాడుతూ విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని పోలీసులకు,కళాశాల అధ్యాపకులకు తెలియజేసి సమాజంలో డ్రగ్స్ అరికట్టడంలో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.






# పేరుకే బెస్ట్.. అవైలబుల్లో లేని నిధులు..!

అకాడమీ సంవత్సరం ప్రారంభమైన అందని విద్య..
యాజమాన్యాల తీరుతో విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు..
నిధులు విడుదల ఎప్పుడో, చదువు అందేది ఎన్నడోనని తల్లిదండ్రుల ఆవేదన
సీఎం, విద్యాశాఖ మంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి అడ్లూరి ఆదుకోవాలని తల్లిదండ్రుల విజ్ఞప్తి.

**ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, జూన్ 23, గాండీవం :**

జగిత్యాల జిల్లాలోని విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ పథకం అవైలబుల్ లేని పథకంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద విద్యార్థులకు ఉన్నత విద్య అందించాలనే ఉద్దేశంతో బెస్ట్ అవైలబుల్ పథకం ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ పథకానికి సంబంధించి గత రెండు మూడు సంవత్సరాల నుంచి నిధులు విడుదల చేయకపోవడంతో విద్యార్థులకు విద్య అందని ద్రాక్షగా మారింది. ఇదే విషయమై విద్యార్థుల తల్లిదండ్రులు సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పిల్లలకు బెస్ట్ అవైలబుల్ పథకంలో సీట్ వచ్చినా విద్య అందని దుర్భర పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమకు నిధులు విడుదల చేయకపోవడంతో యాజమాన్యాలు ఈ పథకాన్ని నడపలేమని, విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోయారు. ప్రస్తుత విద్యా సంవత్సరం మొదలైన విద్యార్థులకు బెస్ట్ అవేలబుల్ స్కూల్ యాజమాన్యాలు విద్యను అందించని దుర్భర పరిస్థితి నెలకొందని, ప్రభుత్వం నిధులు విడుదల చేయక, యాజమాన్యాలు విద్య అందించలేక విద్యార్థుల పరిస్థితి గందరగోళంగా మారిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు వెంటనే స్పందించి, ప్రత్యేక చొరవ తీసుకొని పిల్లల భవిష్యత్తుకు ఇబ్బంది కలగకుండా వెంటనే బెస్ట్ అవైలబుల్ పెండింగ్ బిల్లులు విడుదల చేసి, విద్యాసంస్థల యాజమాన్యాలతో మాట్లాడి పిల్లలకు విద్య అందే విధంగా న్యాయం చేయాలని వారు వేడుకున్నారు.



# బిజెపి కార్యాలయంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ వేడుకలు

**గోదావరిఖని జూన్ 23 గాండీవం**

డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ దినోత్సవ సందర్భంగా రామగుండం బిజెపి ఆఫీస్ లో వారికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. వారి యొక్క త్యాగాలను గుర్తు చేసుకుంటూ , ఒకే దేశంలో రెండు ప్రధానులు రెండు చిహ్నాలు రెండు జెండాలు ఉండకూడదని నినాదాన్ని పార్లమెంట్లో లేవనెత్తి భారతదేశంలో ప్రజలకు చైతన్యం చేసినటువంటి గొప్ప వ్యక్తి శ్యామ ప్రసాద్ ముఖర్జీ వారు కాశ్మీర్లో హిందువుల కోసం మరియు 370 ఆర్టికల్ రద్దు కోసం కూడా పోరాటం చేసిన మొట్టమొదటి వ్యక్తి శ్యామ ప్రసాద్ ముఖర్జీ , వారి జీవితాన్ని దేశానికి త్యాగం చేసి వారి యొక్క మరణం ఇంకా రహస్యంగానే ఉండడం వల్ల మరి ఈరోజు బలిదాన్ దివాస గా వారి యొక్క వర్ధంతిని భారతీయ జనతా పార్టీ జరుపుకుంటుంది ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ సిల్వ లక్ష్మీనారాయణ, శివాజీ,మహిళా మోర్చా నాయకురాలు సోమారపు లావణ్య, మహావదిరామన్న, పెద్దపల్లి రవీందర్,నవీన్, మేడి రాజు ,శ్రవణ్ ,రాజు స్వామి తదితరులు పాల్గొన్నారు



# గ్రీవెన్స్ దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలి

## అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో

**మహబూబాబాద్,జూన్.23 గాండీవం:**

ప్రజలు గ్రీవిన్స్ లో పలు సమస్యలపై చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అన్నారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మ చారీతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా గూడూరు మండలం ఎపూరు గ్రామంలోని రేకులతండ కు చెందిన భానోత్ మోతిరాం గత 50 సంవత్సరాల నుండి సర్వే నెం.664/2 లో గల రెండున్నర ఎకరాల భూమిని తన పేరు మీద పట్టా చేసి ఇవ్వాలని కోరారు. మహబూబాబాద్ పట్టణంలోని కె.జి.బి.వి లో ఎస్.కె.షహీన్,పి.నాగమణి హెడ్ కుక్ అసిస్టెంట్ గా తాము కొంత కాలం పనిచేశామని అట్టి కాలానికి జీతం ఇంతవరకుఇవ్వలేదని, అట్టి కాలానికి నా జీతాన్ని ఇప్పించగలరని కోరారు.గార్ల మండలం సీతంపేట గ్రామానికి చెందిన బానోత్ కృష్ణ చైతన్య తను నిరుద్యోగినని,తన బ్రతుకు దెరువుకు ఆధారంగా ఏదైనా ఉపాది కల్పించాలని కోరారు.మహబూబాబాద్ మండలం కంబాలపల్లి గ్రామానికి చెందిన వంగూరి శ్రావంతి తను తన భర్త నుండి విడాకులు పొంది ఒంటరిగా పాపతో జీవిస్తున్నాని, పాపను పోషించుకోవడానికి బ్రతుకు దేరువుగా ఏదేని ఒక కాంట్రాక్ట్ ఉద్యోగాన్ని ఇప్పించగలరని కోరారు.మరిపెడ మండలం నీలకుర్తి గ్రామం రేఖ్యా తండాకు చెందిన బానోత్ బాలు తనకు ఉన్న భూమి సర్వే నెంబర్ కొత్త పాస్ బుక్ లో ప్రభుత్వ భూమి అని పడిందని,అదే సర్వే నెంబర్ తో పాత పాస్ బుక్ లో పట్టా భూమి అని ఉండెనని,నాకు నా తల్లి తండ్రుల నుండి సంక్రమించిన వారసత్వ భూమి తన తమ్ముడి పాస్ బుక్ లో పట్టా భూమి అని తన పాస్ బుక్ లో ప్రభుత్వ భూమిగా పడిందని నా సమస్య పరిష్కరించి సరిచేసి న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు సంబందించి వచ్చిన ( 106 )దరఖాస్తులను సబంధిత శాఖల అధికారులకు సత్వర పరిష్కారం కొరకు ఆదేశించారు.ఈ ప్రజావాణిలో జెడ్.పి సీ ఈఓ పురుషోత్తం,డి.ఆర్.డి.ఓ మధుసూధనరాజు,హౌసింగ్ డి.ఈ రాజయ్య,ఏ.డి.సర్వే ల్యా%శీ%డ్ నరసింహ మూర్తి, డి.ఎం.ఇండస్ట్రీ శ్రీమన్నారాయణ,బి.సి, ఎస్.సి,ఎస్.టి,మైనారిటీ డెవలప్మెంట్ అధికారులు నరసింహస్వామి, శ్రీనివాసరావు,శ్రీనివాస్, డి.పి.ఓహరిప్రసాద్,డి.హెచ్.ఓ మరియన్న,డి.సి.ఓ వెంకటేశ్వర్లు,ఎల్.డి.ఎం. సత్యన్నారాయణ మూర్తి, పెన్షన్ అధికారి శంకర్, కలెక్టరేట్ ఏ.ఓ పవన్ కుమార్,సి.సెక్షన్ సూపరింటెండెంట్ వినోద్, భూభారతి కోఆర్డినేటర్ సురేష్,మండలాల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గిరి ప్రదక్షిణకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ నీ ఆహ్వానించిన భక్తులు.

**కొడిమ్యాల:జూన్ 23(గాండీవం).**

మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయస్వామి గిరి ప్రదక్షిణ కార్యక్రమానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ను భక్తులు తన కార్యాలయంలో కలిసి శాలువాతో సన్మానించి, కొండగట్టు గిరి ప్రదక్షిణకు రావలసిందిగా కొడిమ్యాల మండలంలోని కొండగట్టు గిరిప్రదక్షణ హనుమాన్ భక్తులు ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మామిడాల సుమంత్,కడారి మల్లేశం, బండ రవీందర్ రెడ్డి,వడ్లకొండ నర్సయ్య,కాసాని లచ్చన్న,ఏగుర్ల పోశయ్య, వినుకొండ ప్రభాకర్రెడ్డి,కుంట శ్రీనివాస్,కుంట రవి,వీరబత్తిని గణేష్,పొన్నగంటి సత్తయ్య. గాజం రాజు,బీజేపీ నాయకుడు రేకులపల్లి రవీందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.





# నేషనల్ పంచాయతీ అవార్డుల కోసం దరఖాస్తుల ఆహ్వానం





## అన్ని గ్రామ పంచాయతీలు పోటీలో పాల్గొనాలి

## సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూన్ 23, గాండీవం:**

నేషనల్ పంచాయతీ అవార్డుల కొరకు జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు పోటీలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ హైమావతి అధికారులను ఆదేశించారు. నేషనల్ పంచాయతీ అవార్డు కొరకు గ్రామ పంచాయతీల నుండి దరఖాస్తు చేసుకోవడంపై జిల్లా, మండల స్థాయి అధికారులకు సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ తో కలసి జిల్లా కలెక్టర్ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అవార్డులు, ప్రశంసలు సమర్థవంతంగా పని చేయడానికి ఎంతో ప్రోత్సాహం అందిస్తాయన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధిలో పావర్టీ ఫ్రీ అండ్ లైవ్ లీ హుడ్స్ పంచాయితీ, హెల్తీ పంచాయత్, చైల్డ్ ఫ్రెండ్లీ పంచాయత్, వాటర్ సఫిసియంట్ పంచాయత్, క్లీన్ అండ్ గ్రీన్ పంచాయత్, సెల్ఫ్ సఫీసియంట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్ పంచాయత్, సోషల్లీ సెక్యూర్డ్ పంచాయత్, పంచాయత్ విత్ గుడ్ గవర్నెన్స్, ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ ఈ 9 థీమ్ లను ప్రామాణికంగా తీసుకున్నారన్నారు. జిల్లాలో ప్రతి గ్రామం ఏదో ఒక థీమ్ లో అప్లై చేయాలని, ప్రతి మండలం అన్ని థీమ్స్ లలో అప్లై చేయాలన్నారు. థీమ్స్ వైస్ డేటా లిస్టు పెట్టుకొని నింపాలని, వీటి ప్రతి హార్డ్ కాపీపై పంచాయతీ సెక్రెటరీ, ఎంపీడీవో, ఎంపీవో అందరి సహకారం ఉండాలని తెలిపారు. జిల్లా అధికారులు ఆయా డేటాను విషయాలను అందించాలని డేటాను అత్యంత నిబద్ధతతో పారదర్శకంగా ప్రశ్నలకు సమాధానము ఇవ్వాలని సూచించారు. అనంతరం వనమహోత్సవం కార్యక్రమంలో మొక్కలు పెట్టే కార్యక్రమానికి సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈత, మునగ మొక్కలు ముఖ్యముగా నాటాలని తెలిపారు. కొత్తగా వేసిన సీసీ రోడ్ ఇరువైపుల ప్లాంటేషన్ చెయ్యాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లులలో పేమెంట్ లో ఎలాంటి అపోహలు ఉన్న తొలగించాలని లబ్ధిదారులకు నమ్మకం కల్పించి వారు ఇల్లు కట్టుకునేలా ప్రోత్సాహం అందించాలని అధికారులకు తెలిపారు. ఇందిరమ్మ కమిటీలు, మండల, జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా చికెన్ గున్యా లాంటి వ్యాధులు రాకుండా చూసుకునేలా డ్రైడే యాక్టివిటీస్ వర్షపు నీరు నిలవకుండా చూసుకోవాలని ఎక్కడైనా ఎలాంటి కేస్ వస్తె ఫీవర్ సర్వే నిర్వహించి బ్లీచింగ్ పౌడర్ స్ప్రే చెయ్యాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రమేష్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డిపిఓ దేవకీదేవి, హౌసింగ్ పీడీ దామోదర్ రావు, ఎంపీడీవోలు, ఎంపిఓలు, ఎంఈఓలు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ టి పి సిరామగుండం తెలంగాణలో యూనిట్లో అట్టహాసంగా

## నాగర్ రాజభాష అమలు కమిటీ అర్థ వార్షిక సమావేశం

**గోదావరిఖని జూన్ 23 గాండీవం**

,నాగర్ రాజభాష అమలు కమిటీ అర్థ వార్షిక సమావేశం ఎన్ టి పి సి రామగుండం తెలంగాణా యూనిట్ ఆవరణలో సోమవారం జరిగింది. ఈ సమావేశం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత నాయకత్వంలో జరిగింది.భారత ప్రభుత్వ హోం మంత్రిత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్ అనిర్బన్ కుమార్ విశ్వాస్ స్వాగతం పలికి కార్యక్రమం ప్రారంభమైంది. వివిధ కార్యాలయాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొని తమ తమ కార్యాలయాల హిందీ అమలుకు సంబంధించిన నివేదికలను సమర్పించారు. సమర్పించిన నివేదికలను సమంత మరియు విశ్వాస్ సమీక్షించారు.తన ప్రసంగంలో, శ్రీ విశ్వాస్ అధికారిక భాషా విధానాలు మరియు రాబోయే మార్పులను హైలైట్ చేశారు, ఇది హిందీ భాషను మరింత శక్తివంతం చేస్తుంది. కార్యాలయ పనిలో



వీలైనంత ఎక్కువగా హిందీని ఉపయోగించాలని మరియు దీని కోసం ఇతర ఉద్యోగులను కూడా ప్రేరేపించాలని ఆయన కోరారు.తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ, శ్రీ సమంత మాట్లాడుతూ, అన్ని భాషలను అనుసంధానించడానికి హిందీ లింక్ అని అన్నారు. పోటీలు, వర్క్‌షాప్‌లు, సమావేశాలు, కవి సమ్మేళనాలు లేదా ఇతర కార్యక్రమాలను క్రమపద్ధతిలో నిర్వహించగలిగేలా హిందీకి ఒక నిర్దిష్ట బడ్జెట్ మరియు వార్షిక క్యాలెండర్ ఉండాలని ఆయన సూచించారు. భాష



భావోద్వేగాల వ్యక్తీకరణకు ఒక మాధ్యమంగా ఆయన అభివర్ణించారు.సమావేశం ముగింపులో, హిందీ ప్రచారంలో అత్యుత్తమ కృషి చేసినందుకు మూడు కార్యాలయాలను సత్కరించారు.ఎస్బిఐబ్యాంకుకు మొదటి బహుమతిని ప్రదానం చేశారు, దీనిని ఎస్బిఐ ప్రాంతీయ అధిపతి మరియు బృందం రవీంద్ర కుమార్ లు కైవసం చేసుకున్నారు.యూనియన్ బ్యాంకుకు రెండవ బహుమతిని డిప్యూటీ జనరల్ మేనేజర్ మరియు బృందం యూనియన్ బ్యాంక్ శ్రీమతి డి. అపర్ణ రెడ్డి అందుకున్నారు.%చీూజ%కి మూడవ బహుమతిని ప్రదానం చేశారు, దీనిని హెడ్ (%ఎ=%) శ్రీ బిజోయ్ కుమార్ సిక్దార్ మరియు అతని బృందం అందుకున్నారు.ఈ కార్యక్రమంలో 30 మందికి పైగా పాల్గొనేవారు చురుకుగా పాల్గొన్నారు.అధికారిక భాషా శాఖ యొక్క స్వర్ణోత్సవ వేడుకల సిరీస్‌లో భాగంగా ప్రచురించబడిన ప్రత్యేక హిందీ ఎడిషన్ విడుదలతో కార్యక్రమం ముగిసింది, ఇది వివిధ కవితలు మరియు వ్యాసాలను సంకలనం చేసింది.

# ప్రతి పేద కుటుంబానికి. ఇంటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం.

## గ్రంథాలయం సంస్థ చైర్మన్ గొల్ల అంజయ్య.

**రాయికోడ్ జూన్ 23 గండివం.**

రాయికోడ్ మండలంలోని, కర్చల్ గ్రామంలో, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి గ్రంథాలయం సంస్థ చైర్మన్ గొల్ల అంజయ్య మరియు మండల పార్టీ అధ్యక్షులు. బాలాజీ నర్సిములు మరియు తాజా మాజీ యువత అధ్యక్షులు. అవుసలి ప్రభాకర్. వీరభద్రేశ్వర ఆలయం చైర్మన్. సతీష్ కులకర్ణి ఆద్వర్యంలో, భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యం అని అర్హులైనటువంటి ప్రతి ఒక్కరికి నాణ్యతతో కూడిన ఇంటి నిర్మాణం చేపట్టాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేసే పార్టీ అని అన్నారు. ఇండ్ల నిర్మాణం ప్రతి ఒక్క ఇల్లు నిరుపేదలకు అర్హులైన లబ్ధిదారులకు కేటాయించామని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి ఇంటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. సామాజిక సంక్షేమం మరియు నిరుపేదల ఆవాస కలను సాకారం చేయడంలో ఒక పెద్ద అడుగుగా, రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఘనంగా ప్రారంభించారు. గ్రామ ప్రజల ఆశయాలకు అనుగుణంగా, వారి ఆవాస కలను నెరవేర్చే దిశగా గృహ నిర్మాణం, ప్రతీ పేదవాడికి ఇంటి కల నెరవేరే రోజు ఆసన్నమైంది. ఇది కేవలం గృహ నిర్మాణ ప్రాజెక్టు కాదని, ప్రజల జీవితాల్లో ఒక గౌరవప్రదమైన అధ్యాయం. ఇందిరమ్మ ఇళ్ల ద్వారా నిరుపేద కుటుంబాలకు ఉచితంగా గృహాలు అందించడమే కాక, మౌలిక సదుపాయాలు, జీవన ప్రమాణాలు మెరుగుపరిచే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తుంది అని పేర్కొన్నారు. పెద్ద సంఖ్యలో గ్రామ నాయకులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. లబ్ధిదారులు, ముదిరాజ్ నాగమణి శివయ్య మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇల్లు మా జీవితానికే కాదు, మా పిల్లల భవిష్యత్తుకూ ఆశాజ్యోతి అని అభిప్రాయపడ్డారు. కర్చల్ గ్రామ ఇందిరమ్మా ఇండ్ల కమిటీ గ్రామ అధ్యక్షులు బాబా గౌడ్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సంకల్పం ఎంత బలమైనదో, ఈ కార్యక్రమం ద్వారా స్పష్టమైంది.



పేదలకు, నిరుపేదలకు, గృహం లేని కుటుంబాలకు ఇది ఓ గౌరవమయిన జీవన ఆరంభం. రాష్ట్రంలో సామాజిక న్యాయం సాధనకు ఇది ఒక గొప్ప అడుగు అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో, సంగారెడ్డి జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ గొల్ల అంజయ్య. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సిములు. వీరభద్రేశ్వర ఆలయం చైర్మన్ సతీష్ కులకర్ణి. తాజా మాజీ మండల యువత అధ్యక్షులు అవుసలి ప్రభాకర్. కర్చల్ గ్రామ ఇందిరమ్మా ఇండ్ల కమిటీ అధ్యక్షులు బాబా గౌడ్. మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాజుల ఫణి రాజ్. యేనికేపల్లి గ్రామ మాజీ సర్పంచ్ అలీం. గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్. కెల్గి రవి కుమార్. సింగితం గ్రామ యువనాయకులు రఫీ. రాయికోడ్ గ్రామ యువనాయకులు శివ కుమార్. గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు. కిష్టా గౌడ్. అహ్మద్. అవుటి కృష్ణ. ముదిరాజ్ విశాల్. తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదానికి కారణమైన గుత్తేదారు కి సంవత్సరం జైలు శిక్ష.3 వేల జరిమాన :

## ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నల్లాల వెంకట సచిన్ రెడ్డి.

**గోదావరిఖని జూన్ 23 గాండీవం**

నిర్లక్ష్యం గా ఎలాంటి హెచ్చరికలు లేకుండా మట్టికుప్పలను రోడ్ పై ఉంచి ,సింగరేణి ఉద్యోగి మృతి కి కారణమైన రామగుండం నగరపాలక సంస్థ గుత్తేదారు జంగపల్లి విశ్వతేజ కి సంవత్సరం జైలు శిక్ష 3 వేల జరిమానా విధిస్తూ ఖని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నల్లాల వెంకట సచిన్ రెడ్డి తీర్పునిచ్చారు. వివరాల్లోకి వెళితే ఓసీపీ 3 లో పంప్ ఆపరేటర్ గా పనిచేసే మంచిర్యాల్ గౌతమినగర్ కు చెందిన మేడిపల్లి నారాయణ (56) 20/10/2017 రోజున ఉదయం విధులకని తన ద్విచక్ర వాహనం పై విధులకు వస్తుండగా పోతన కాలనీ పాత పెట్రోల్ బంక్ సమీపం లో పైప్ లైన్ మరమ్మతులు చేయాల్సిన గుత్తేదారు గోదావరిఖని ఇందిరానగర్ కు చెందిన జంగంపల్లి విశ్వతేజ నిర్లక్ష్యం గా ఎలాంటి ప్రమాద హెచ్చరికలు లేకుండా మట్టికుప్పలను రోడ్ పై ఉంచగా వాటిని తప్పించ బోయి మేడిపల్లి నారాయణ అదుపుతప్పి తన ద్విచక్రవాహనం పై నుంచి క్రింద పడగ తలకు బలమైన గాయాల తో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని కుమారుడు మేడిపల్లి కార్తీక్ పిర్యాదు మేరకు అప్పటి గోదావరిఖని రెండో టౌన్ ఎస్ ఐ ప్రస్తుత పోలీస్ కంట్రోల్ రూమ్ ఎస్ ఐ అప్పాని వెంకటేశ్వర్ కేసు నమోదు చేసుకొని కోర్ట్ లో ఛార్జిషీట్ దాఖలు చేశారు.అనంతరం ప్రస్తుతం సీఐ కె.ప్రసాదరావు ఆధ్వర్యం లో టూ టౌన్ కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ ఎలిగేటి మల్లేశం సాక్షులను కోర్ట్ లో ప్రవేశ పెట్టగా ప్రాసిక్యూషన్ తరుపున ఏపీపి నహీద ఫర్వీన్ తనవాదనలు కోర్ట్ లో వినిపించగా నిందితునిపై నేరం రుజువైంది దీంతో న్యాయమూర్తి శిక్ష ఖరారు చేస్తూ తీర్పునిచ్చారు.

# 69 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు

**పేదల సొంతింటి కళ నెరవేరుస్తున్నాం**

**అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు**

**నియోజకవర్గంలో 3500 ఇండ్లు మంజూరు చేశాం**

**అదనంగా 1000 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం**

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో గాండీవం జూన్ 23**

పెద్దపల్లి మండలం పెద్దకల్వల మరియు పెద్ద బొంకూరు, దస్తగిరిపల్లి గ్రామాల్లో సోమవారం రోజున రూ.69 లక్షల నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు మరియు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలను అందజేసి ఇండ్లకు ముగ్గు పోసి ఇంటి నిర్మాణాల పనులను ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.పెద్దపల్లి నియోజకవర్గంలో అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్నామని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. పార్టీలు మరియు రాజకీయాలకతీతంగా పేదల సంక్షేమం కోసం కృషి చేస్తానని బీఆర్ఎస్ హయాంలో ప్రజలను నమ్మించి మోసం చేశారని ఆరోపించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా 22 వేల 500 కోట్లతో మొదటి విడతలో 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేసిందని, రాబోయే 3 సంవత్సరాలలో మొత్తం 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. నిరుపేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, రాబోయే 3 సంవత్సరాలలో మరో మూడు విడతలుగా ఇండ్లు ఇస్తామని అన్నారు. కక్ష సాధింపు చర్యలకు మన ప్రజా ప్రభుత్వం దూరంగా ఉంటుందని అన్నారు. గత రైతన్నలకు 21 వేల కోట్ల రుణమాఫీ ఏకకాలంలో చేశామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, సన్న వడ్లకు ప్రభుత్వం రూ. 500 బోనస్ అందిస్తుందని, గతం కంటే ఎక్కువగా పెట్టుబడి సహాయం రైతు భరోసా క్రింద రూ. 12000 ఎకరానికి అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు



ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిధి రూ.10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకు గ్యాస్ సిలిండర్, సన్న రకం బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని హామీ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లాకు రూ. 38 కోట్లు సన్న వడ్లకు బోనస్ ఇస్తే, కేవలం పెద్దపల్లి నియోజకవర్గ రైతులకు రూ. 31 కోట్లు బోనస్ చెల్లించామని పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ఇచ్చిన హామీలను దశల వారీగా నెరవేరుస్తున్నామని అన్నారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా గ్రామస్థులు మరియు నాయకులు ఎమ్మెల్యే ని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, నూగిల్ల మల్లన్న, బండారి రామ్మూర్తి, దండనవేణి రాజేందర్, కలవేన మహేందర్, కరెంగుల రమేష్, ఆర్యూటి సంతోష్ యాదవ్, పెగడ రమేష్, సరోత్తం రెడ్డి, మిట్టపల్లి శ్రీకాంత్, మిట్టపల్లి కనకయ్య, శ్రీనివాస్ రెడ్డి, కట్కూరి సుధాకర్ రెడ్డి, డా. రమేష్, చెవుల తిరుపతి, సలేంద్ర రాజయ్య, ఉప్పు కొమురయ్య, వినోద్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపసర్పంచులు, కౌన్సిలర్లు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపారులు తప్పనిసరి ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉండాలి..

**కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 23, గాండీవం:**





కల్వకుర్తి మున్సిపల్ పట్టణంలో వ్యాపారం చేసుకుంటున్న లబ్ధిదారులు వ్యాపార సంస్థలు కలిగిన వారు తప్పకుండా ట్రేడ్ లైసెన్స్ లు కలిగి ఉండాలని సోమవారం ప్రతీకా సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ తెలిపారు. వారు మాట్లాడుతూ ఈ ట్రేడ్ లైసెన్సులను పొందేందుకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని,దరఖాస్తు చేసుకున్న వారికి ముందస్తు అనుమతి వస్తుందని అన్నారు. దీంతో మున్సిపల్ సిబ్బంది విచారణ చేపట్టి,తదుపరి డిజిటల్ సంతకంతో ట్రేడ్ లైసెన్స్ సర్టిఫికెట్ జారీ చేస్తామని తెలిపారు.దరఖాస్తు చేసుకున్న ముందస్తు అనుమతి ఉంటే చాలు అని వ్యాపారాలు కొనసాగిస్తే వారిపై చట్ట రీత్యా పెనాల్టీ విధిస్తామని కమిషనర్ హెచ్చరించారు.

# బెస్ట్ అవైలెబుల్ స్కూల్స్ నందు 1వ తరగతి నందు ప్రవేశమునకు (సోమవారం ) రోజున లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 23 గాండీవం:**

2025 -26 విద్యా సంవత్సరమునకు బెస్ట్ అవైలెబుల్ స్కూల్స్ పథకము ద్వారా 1వ తరగతి (నాన్ రెసిడెన్షియల్ ) ఇంగ్లీష్ మీడియం స్కూల్స్ నందు ప్రవేశమునకు రాజన్న సిరిసిల్ల జిల్లా లో 1వ తరగతి (నాన్ రెసిడెన్షియల్) నందు దరఖాస్తులు పూర్తి స్థాయిలో మొత్తం (114) రాగా అందులో 1వ తరగతికి 33% బాలికల రిసర్వేషన్ ప్రకారంగా (19) సీట్లు మరియు జనరల్ కేటగిరి నందు (27) సీట్లు మొత్తం (46) సీట్లను లాటరీ పద్ధతి ద్వారా (సోమవారం ) రోజున ఉదయం 9 .00 గంటలకు జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియమ్ రాజన్న సిరిసిల్ల నందు శ్రీ సందీప్ కుమార్ ఝా, కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్, రాజన్న సిరిసిల్ల గారి ఆద్వర్యములో శ్రీ బి. రాజామనోహర్ రావు, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి, రాజన్న సిరిసిల్ల , శ్రీ ఎస్. వినోద్ కుమార్, జిల్లా విద్యాధికారి, రాజన్న సిరిసిల్ల , శ్రీమతి జాస్మిన్ థెరిస్సా, జిల్లా కోఆర్డినేటర్, ప్రిన్సిపల్ /గురుకుల పాఠశాల /జూనియర్ .కాలేజ్ చిన్నబోనాల, సిరిసిల్ల , మరియు శ్రీమతి ఎం.విజయ లక్ష్మి, సహాయక ఎస్సీ సంక్షేమ అధికారి సిరిసిల్ల మరియు విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షములో లాటరీ పద్దతి ద్వారా విద్యార్థులను ఎంపిక చేయడం జరిగినది.ఇట్టి కార్యక్రమములో కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ రాజన్న సిరిసిల్ల , జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి, రాజన్న సిరిసిల్ల, జిల్లా విద్యాధికారి, రాజన్న సిరిసిల్ల, జిల్లా కోఆర్డినేటర్, ప్రిన్సిపల్ /గురుకుల పాఠశాల / జూనియర్.కాలేజ్ చిన్నబోనాల, సిరిసిల్ల, సహాయక ఎస్సీ సంక్షేమ అధికారి సిరిసిల్ల, కార్యాలయ సిబ్బంది మరియు విద్యార్థుల తల్లిదండ్రుల పాల్గొన్నారు.



# మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

**ఎస్సై మాధవ రెడ్డి**

**కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 23, గాండీవం:**



కల్వకుర్తి పట్టణంలో సోమవారం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలో భాగంగా వెల్దండ మండలం రాచూర్ గ్రామానికి చెందిన మనమోని రామస్వామి మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడగా పోలీసులు పట్టుకున్నారు. అతన్ని కోర్ట్ లో హాజరు పరచగా న్యాయమూర్తి అతనికి రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ,700/- రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారని ఎస్సై మాధవరెడ్డి తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు..

# నూతన డీఎస్పీ గా వెంకట్ రెడ్డి నియామకం

**కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి, జూన్ 23, గాండీవం:**



కల్వకుర్తి డివిజన్ నూతన డీఎస్పీ గా వెంకట్ రెడ్డి నియమితులయ్యారు. ఇక్కడ ప్రస్తుతం పని చేసిన వెంకటేశ్వర్లు హైద్రాబాద్ ఐజీ కార్యాలయానికి బదిలీ అయ్యారు. దీంతో ఆయనకు సోమవారం డివిజన్ పరిధి పోలీస్ సీఐ లు,ఎస్సైలు వీడ్కోలు పలికారు. నూతన డీఎస్పీ కి స్వాగతం పలికారు..

# డిగ్రీలో ప్రవేశాలకు రేపే చివరి తేదీ..

**కేసముద్రం,జూన్ 23 గాండీవం:**

ఇంటర్ ఉత్తిర్ణులైనా విద్యార్థులు డీగ్రీలో ప్రవేశించడానికి ఈ నెల 25 చివరి తేదీ అని కేసముద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా డి రాజు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు అన్ని రకాల సదుపాయలతో కేసముద్రంలో డిగ్రీ కళాశాలను గత సంవత్సరం ప్రారంభించామని కోర్సులు బీకాం,బిఏ,బీఎస్సీ, బిజెడ్ సి,లలో సీట్లుఅందుబాటులో ఉన్నాయని విద్యార్థులు కేసముద్రం కళాశాలకు దోస్త్ లో మొదటి ప్రాధాన్యత ఇచ్చి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు...వివరాలకు 7780701084,7995911680 నంబర్లను సంప్రదించగలరని తెలిపారు..

# అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించాలి.

**సిపిఐ కోరుట్ల పట్టణ మహిళ అధ్యక్షురాలు ఎన్నం రాధా.**

**ఉమ్మడి కరీంనగర్ బ్యూరో జూన్ 23 గాండీవం.**

ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన ప్రతి ఒక్కరికి మంజూరు చేయాలని సిపిఐ కోరుట్ల పట్టణ మహిళా అధ్యక్షురాలు ఎన్నం రాధా ఆధ్వర్యంలో అల్లమయ్య గుట్ట మహిళలతో సోమవారం ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్నం రాధ మాట్లాడుతూ... కోరుట్ల పట్టణంలో అల్లామయ్య గుట్ట సమీపంలో గతంలో రాష్ట్ర ప్రభుత్వం పట్టాలు ఇచ్చి ఇల్లు కట్టుకునేందుకు అనుమతులు ఇచ్చారా అని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం అప్పటి ప్రభుత్వం ఇచ్చిన పట్టాలు చెల్లేవని మాట మారుస్తుందని బాధితులు వాపోయారు. కాలనీవాసులు కిరాయి ఉండి కాలం వెలదీస్తున్నారుని ప్రభుత్వ భూమి వందల ఎకరాలు ఉందని అర్హులైన పేద కుటుంబాలకు ఇండ్ల స్థలాలు అందించి ఇందిరమ్మ ఇండ్లు కట్టించాలని కోరారు. సంబంధిత అధికారులు స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. మా సమస్యలు పరిష్కారం కాకపోతే రాస్తారోకైనా వెనకాడబోమని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాళ్ల భూమేశ్వర్,ఎం శిరీష, పి మానస, ఎస్ సంతోష, పి రాజేశ్వరి, సిహెచ్ భారతి, డి గంగుబాయి, సిహెచ్ దీప్తి, బొల్లె లక్ష్మీరాజం, మొనుగూరి హనుమంతు,గంగరాజాం తదితరులు పాల్గొన్నారు.



# పేకాట స్థావరం పై టాస్క్ ఫోర్స్ టీం మెరుపు దాడి :

**పోలీస్ కమీషనర్ వెల్లడి**

**ఉమ్మడి నిజామాబాద్ బ్యూరో, జూన్,23, గాండీవం**

నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య, ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ ఏసీపీ నాగేంద్ర చారి సార్ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ అంజయ్య మరియు ఎస్సై గోవింద్ మరియు సిబ్బంది.నిజామాబాదు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గొల్ల గుట్ట గ్రామ అటవీ ప్రాంతం లో పేకాట స్థావరం పై రైడ్ చేసి 6మంది పేకాట రాయుళ్ళు మరియు 7 సెల్ ఫోన్స్, నగదు 102000/- స్వాధీనం చేసుకొని తదుపరి చర్య నిమిత్తం నిజామాబాదు రూరల్ ఎస్ హెచ్ ఓకి అప్పగించనైనది





# శ్రీనీలకంటేశ్వర ఆలయంలో జిల్లాజడ్జి పూజలు

**ఉమ్మడి నిజామాబాద్ బ్యూరో, జూన్,23, గాండీవం**

నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి భరతలక్ష్మి రామకృష్ణ దంపతులు కుటుంబ సమేతంగా సోమవారం శ్రీనీలకంటేశ్వర ఆలయంలో పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి సుహాన్ లింఘాభిషేకం చేశారు. అనంతరం పూజారులు సుహాన్, మఖరంధ్ జిల్లాజడ్జి దంపతులకు పూజ వస్త్రాలను ప్రదానం చేసి ఆలయ చరిత్రను వివరించారు. పద్నాలుగేళ్ల పురాతన చరిత్ర కలిగినదని, ఆరవ ఆంధ్ర మహాసభ ఆలయంలోనే జరిగిందని తెలిపారు.



# రైతులకు బోనస్ వెంటనే వీడుదల చేయాలి

**భారతీయ కిసాన్ సంఘ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు విట్టల్ రెడ్డి**

**ఉమ్మడి నిజామాబాద్ బ్యూరో, జూన్,23, గాండీవం**

ప్రభుత్వం ప్రకటించిన హామి ప్రకారం సన్నవడ్లు పండించిన రైతులకు క్వింటల్ కు 500 రూపాయల బోనస్ వెంటనే విడుదల చేయాలని భారతీయ కిసాన్ సంఘ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు విట్టల్ రెడ్డి అన్నారు. భారతీయ కిసాన్ సంఘ్ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా భారతీయ కిసాన్ సాంగ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు విట్టల్ రెడ్డి మాట్లాడారు.. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ ప్రారమైనప్పటికీ రైతులకు యూరియా లేనందున వెంటనే సరిపడా యూరియా సప్లై చేయాలన్నారు. వ్యవసాయ రుణమాఫీ రైతులందరికీ సౌలభ్యం అవుతుందని ఆశించిన అనేకమంది రైతులకు నిరాశ మిగిలిందని అన్నారు. అర్హులైన రైతులకు వెంటనే రుణమాఫీ పూర్తి స్థాయిలో మంజూరు చేయాలని తెలిపారు. ఈ విషయం పైన జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారని రైతులకు యూరియాను అందుబాటులో ఉంచుతామని తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి రెడ్డి,శంకర్ రావు, సాహెబ్ రావు, భైరవరెడ్డి, చిన్న అంజన్న, భాస్కర్, వెంకట్ యాదవ్, రామ్ రెడ్డి, సుద్దాల లింగం, మనోజ్ రెడ్డి పాల్గొన్నారు.



# బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 36 ఫిర్యాదులు స్వీకరణ

**జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్**

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 23 గాండీవం:**

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే ఐపీఎస్ తెలిపారు.సోమవారం రోజున నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 36 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.



# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా జన్మదిన వేడుకలు

**నాగర్ కర్నూల్ ప్రతినిధి జూన్ 23 గాండీవం :**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కూచుకుల రాజేష్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. నియోజకవర్గ నుండి భారీ స్థాయిలో కార్యకర్తలు అభిమానులు కాంగ్రెస్ శ్రేణులు ఇతర పార్టీ నాయకులు స్నేహితులు పెద్ద మొత్తంలో పాల్గొనడం జరిగింది రెడ్ క్రాస్ ద్వారా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది తొమ్మిదవ వార్డ్ నుంచి మిడిదొడ్డి సురేష్ యువకులతో కలిసి ఎమ్మెల్యే కి పూల బొకే సాల్వతో ఘనంగా సన్మానించడం జరిగింది






# జక్కపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు

## స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

## మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి

## నర్సాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ దుర్గాప్ప గారి అశోక్ గౌడ్

**నర్సాపూర్ జూన్ 23 గాండీవం**

నర్సాపూర్ మండలం జక్కపల్లి గ్రామ మాజీ సర్పంచ్ టిఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకుడు గ్రామ పంచాయతీకి ధర్మ పాలన కొనసాగించిన మహా గొప్ప నాయకుడు దుష్టల శ్రీనివాస్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి కలసి జక్కపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ విగ్రహాన్ని ఆవిష్కరించి ఆయనకు ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ మాజీ సర్పంచ్ శీనన్నలాంటి మహా గొప్ప నాయకున్ని కోల్పోవడం బి ఆర్ ఎస్ పార్టీకి తీరని లోటని వారు కొనియాడారు ఏది ఏమైనా శీనన్న కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండా దండలు ఎల్లవేళలా ఉంటాయని వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవడంపాటు ఎల్లవేళలా కృషి చేస్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి నర్సాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ దుర్గాప్ప గారి అశోక్ గౌడ్ జక్కపల్లి మాజీ సర్పంచ్ వెంకటలక్ష్మి శ్రీనివాస్ జిల్లా గ్రంథాల సంస్థ మాజీ చైర్మన్ దొంతి చంద్ర గౌడ్ హరికృష్ణ మన్సూర్ అలీ రమణ గౌడ్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి భోగ శేఖర్ పంబాల బిక్షపతి మాజీ ఎంపీటీసీ దుర్గాప్ప గారి సత్యం గౌడ్ అమర్ సింగ్ చిప్పల్ పూర్తి మాజీ ఎంపీటీసీ సంధ్య శత్రు నాయక్ సోల్కపల్లి శంకర్ గౌడ్ పటేల్ రామచంద్రయ్య మేఘమాల సంతోష్ కుమార్ తోపాటు బిఆర్ఎస్ పార్టీకి చెందిన నర్సాపూర్ నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలు జక్కపల్లి గ్రామస్తులతోపాటు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# బండి అప్పజెప్పెయ్యరా అబ్బాయ్..

## అ ద్విచక్ర వాహనంపై 233 ట్రాఫిక్ పెండింగ్ చలాన్లు

**వరంగల్ గాండీవం పత్రిక జూన్ 23:**

వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు కాజీపేట ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్ వెంకన్న తన సిబ్బందితో కలసి కాజీపేట చౌరస్తాలో వాహన తనిఖీలో చేసే సమయంలో హన్మకొండ ప్రాంతానికి చెందిన అస్లం అనే వ్యక్తి వాహనానికి సంబందించి పెండింగ్ చలాన్లు తనిఖీ చేయగా ఏకంగా 233 ట్రాఫిక్ చలాన్లను పెండింగ్ లో ఉన్నాయి ఈ చలాన్లు మొత్తం 45,350/- కావడంతో జరిమానా మొత్తం చెల్లించే వరకు వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు.అయినా ఆ బండి 20 ఏళ్ల కిందది.. అమ్మితే 10వేలు కూడా రావు సారు. ఎన్నో కొన్ని 10 వేలు కట్టించుకుని మరొక నెల తర్వాత మరిన్ని కట్టించుకోవాల్సింది. ఇప్పుడేం లాభం ఆ అస్లాం రూపాయి కట్టకుండా బండి మీ దగ్గరే వదిలేసి పోతాడు. నలభై వేలు మీకు కట్టడు ఈ డబ్బుతో ఇంకో బండి కొంటాడు....



# కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే జారె

**అశ్వరావుపేట ప్రతినిధి, జూన్ 23: (గాండీవం)**




దమ్మపేట విశాల సహకార పరమితి సంఘం ఆధ్వర్యంలో దమ్మపేట సొసైటీ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద వేలాది మంది రైతుల ఖాతాల్లో పెట్టుబడి సహాయం నేరుగా జమ చేయడం పట్ల హార్షం వ్యక్తం చేశారు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఉమ్మడి ఖమ్మంజిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తుమ్మల నాగేశ్వరరావు అశ్వారావుపేట నియోజకవర్గ రైతుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి వారి చిత్రపటాలతో పాటుగా కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, సొసైటీ చైర్మన్ ఎల్లిన రాఘవరావు , మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాకా రమేష్, ఆయిల్ ఫామ్ కమిటీ అడ్వైజర్ మెంబర్ ఆలపాటి శ్రీరామచంద్ర ప్రసాద్, జిల్లా దిశా కమిటీ సభ్యురాలు సొంగా ఏసుమణి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు రైతు సంఘాల నాయకులు సొసైటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు



# ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% శాతం బీసీ రిజర్వేషన్ అమలు అయ్యేనా ?

**కల్వకుర్తి నియోజక వర్గ ప్రతినిధి, జూన్ 23, గాండీవం:**

కల్వకుర్తి నియోజకవర్గాల్లో దాదాపుగా 7 మండలాలు,2 మున్సిపాలిటీలు అలాగే 200 వరకు గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఇందులో 70% శాతం బీసీ జనాభా కలదు. కానీ ఇప్పటి వరకు బీసీ నాయకులకు పూర్తి రాజ్యాధికారం దక్కలేదు.అతి పెద్ద నియోజకవర్గం అయిన కల్వకుర్తి లో ఎమ్మెల్యేల పరంగా చేసినట్లయితే గతంలో మాజీ మంత్రి గట్ల చిత్తరంజన్ దాస్ రెండు పర్యాయాలు,అలాగే గూర్క జైపాల్ యాదవ్ మూడు పర్యాయాలు శాసన సభ్యులుగా ఎన్నికయ్యారు అంతే తప్ప, నియోజకవర్గం ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు అగ్ర కులాల వారే శాసన సభ్యులుగా ఎన్నికవుతూ వచ్చారు. దీనికి ప్రధానమైన కారణం బీసీ లో ఐక్యత లేకపోవడం, అగ్ర కులాల వారిని నమ్ముకుని ఉండటం..అయితే ఈ బీసీ సామాజిక వర్గం నుంచి 30 సంవత్సరాల నుంచి ఎన్నికల్లో శాసన సభ్యులుగా పోటీ చేస్తున్న తల్లోజు ఆచారికి విజయ అవకాశాలు వచ్చినట్టే వచ్చి చేయి జారిపోయాయి. అలాగే నియోజకవర్గంలోని 7 మండలాలకు సంబంధించిన మండల పరిషత్, జిల్లా పరిషత్,సింగిల్ విండో సంబంధించి కూడా ఇప్పటి వరకు అగ్ర కులాల ఆధిపత్యమే కొనసాగింది. గత మండల,జిల్లా పరిషత్ ఎన్నికల్లో బీసీ నాయకులు ఎన్నిక అయినప్పటికీ,ఆ గెలిచిన ఒకరిద్దరు సభ్యులు కూడా జనరల్ స్థానాల్లో పోటీ చేసి విజయం సాధించారు. కానీ 7 మండలాల్లో బీసీ లకు ప్రత్యేకంగా రిజర్వేషన్లు ఎక్కడ కల్పించలేదు. దీనికి గల కారణం బీసీ లో ఉన్న అనైక్యత అని చెప్పాలి. అలాగే మెజారిటీ స్థానాలు ఉన్న బీసీ సర్పంచులు కూడా చాలా తక్కువే. దీనికి గల కారణం ఎస్టీ తండాలు,గ్రామ పంచాయతీలు కావడం ఒక కారణం అయితే ఉన్నటువంటి వేరే గ్రామ పంచాయతుల్లో జనరల్,ఎస్సీ రిజర్వేషన్ కావడం రెండో కారణం అని చెప్పవచ్చు. ఈ అన్ని రిజర్వేషన్లు పోను కేవలం బీసీ లకు 25% శాతం కంటే కూడా ఎక్కువ అవకాశాలు లభించడం లేదు. నియోజకవర్గంలో మొత్తం జనాభాలో 3 వంతుల కంటే ఎక్కువ జనాభా కలిగిన బీసీ లు కొన్ని స్థానాలకు పరిమితం కావడం గమనార్హం. ఇకపోతే నియోజక వర్గంలోని ఐదు మండలాల్లో సింగిల్ విండో చైర్మన్లు ఐదు మంది ఉంటే,అక్కడ కూడా అగ్ర కులాల వారికి ఇవ్వడం విశేషం. గతంలో నియోజక వర్గంలోని రెండు మార్కెట్ కమిటీ చైర్మన్ ల పదవి అగ్రకులాల వారికి ఉండేవి. కానీ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మార్కెట్ కమిటీల రిజర్వేషన్లు అమలు చేసినందున ఇప్పుడిప్పుడే మార్కెట్ చైర్మన్లు గా బీసీలకు అవకాశాలు




లభిస్తున్నాయి. దీంతో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ లకు 42% శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రకటించారు. దీనిపై ఒక కమిటీ వేసి,బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు వచ్చే విధంగా క్యాబినెట్ లో తీర్మానం చేసి,అసెంబ్లీలో కూడా చర్చించి,దీనికి అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి ఫైల్ ను సమర్పించారు. కానీ ఇప్పటి వరకు ఎటువంటి స్పష్టత లేదు. మరోవైపు రేవంత్ రెడ్డి మాత్రం 42% శాతం రిజర్వేషన్ అమలు కాకున్నా రేపు జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో,నామినేటెడ్ పదవులతో పాటు పార్టీ పదవులకు 42% శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కానీ మిగతా బిఆర్ఎస్,బీజేపీ ప్రధాన పార్టీలు కూడా బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు అమలు చేస్తాయా లేదా అనేది వేచి చూడాలి. ఇటీవల తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట కవిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ లకు 42% రిజర్వేషన్ అమలు అయ్యేవరకు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకూడదని,ఒకవేళ నిర్వహిస్తే,అన్ని స్థానాల్లో ఎక్కువమంది బీసీ అభ్యర్థులు పోటీలో ఉండేలా నామినేషన్లు వేయిస్తామని చెప్పారు. బీసీ రిజర్వేషన్ల పై బిజెపి ఇతర ప్రధాన పార్టీలు ఎలాంటి నిర్ణయం తీసుకుంటాయో వేచి చూడాల్సి ఉంటుంది.మొత్తం మీద నియోజక వర్గంలో జరుగబోయేటువంటి సర్పంచ్,ఎంపీటీసీ,జెడ్పిటిసి,సింగిల్ విండో,మున్సిపల్ ఎన్నికల్లో బీసీ లకు అత్యధిక స్థానాలు కేటాయించాలని బీసీ వాదులు ఎదురు చూస్తున్నారు..

# గురుకుల పాఠశాల అసిస్టెంట్ కేర్ టేకర్స్ ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

**సిద్దిపేట ప్రతినిధి, జూన్ 23, గాండీవం:**

బహుజన సమాజ్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ అధ్యక్షుడు పుల్లూరు ఉమేష్ ఆధ్వర్యంలోసిద్దిపేట పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పుల్లూరు ఉమేష్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాల నుండి గురుకుల పాఠశాలలో ఔట్సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న అసిస్టెంట్ కేర్ టేకర్స్ ను గురుకులాల కార్యదర్శి అలుగు వర్షిని గురుకుల కార్యదర్శిగ రాగానే వారిని వీధుల నుండి తొలగించడం మూర?పు చర్యగా బీఎస్పీ భావిస్తుంది. తక్షణమే విధుల నుండి తొలగించిన కేర్ టేకర్స్ ను విధుల్లోకి తీసుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారులేదంటే దీనిపైన బహుజన్ సమాజ్ పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమిస్తుందని వారు తెలిపారు. అలుగు వర్షిని గురుకులాల కార్యదర్శిగా వచ్చిన తర్వాత విద్యార్థులతోటి టాయిలెట్లు కడిగించడం మరియు వంట పనులు చేపించడం వారిని అన్ని రకాలుగా వాడుకుంటూ ఇబ్బందులకు గురిచేస్తున్న అలుగు వర్షిని గురుకుల కార్యదర్శి సెక్రటరీగా తొలగించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఈర్ల మల్లేష్ ముదిరాజ్ సిద్దిపేట అసెంబ్లీ ఇంచార్జ్ పంగబాబు,రూరల్ మండల అధ్యక్షుడు కర్రే హరికిరణ్,నంగునూరు మండల అధ్యక్షుడు ముంద్రాతి లింగం, సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు ప్రసాద్, స్థానిక బిఎస్పి నాయకులు పాల్గొన్నారు

# డాక్టరుకు శుభాకాంక్షలు తెలిపిన సిలివేర్ అనిల్

**మహబూబాబాద్ జిల్లా, జూన్ 23, గాండీవం :**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బంధం రోడ్డులోని సిద్ధార్థ హాస్పిటల్లో కాలు పాదం ఆపరేషన్ గ్రాండ్ సక్సెస్ అయిన శుభ సందర్భంగా యువజన కాంగ్రెస్ కొండా యువసేన నాయకులు సిలివేర్ అనిల్ డాక్టర్ గోపిలాల్కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొయ్యడ ఉపేందర్ రావు పాల్గొన్నారు.



# పోసానిపేట్ లో దొంగల హల్ చల్

**ఉమ్మడి నిజామాబాద్ బ్యూరో, జూన్,23, గాండీవం**

రామారెడ్డి మండలంలోని పోసానిపేట గ్రామంలో రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడినట్లు రామారెడ్డి ఎస్ఐ రాజారాం తెలిపారు. పోసానిపేట గ్రామానికి చెందిన బెస్త బలరాం ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడినట్లు తెలిపారు. దొంగలు మూడు తులాల బంగారం, 15 తులాల వెండి దొంగిలించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.





# ప్రయివేట్ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాల అమ్మకాలు..చర్యలు చేపట్టండి.. పిడిఎస్యూ

**ఉమ్మడి నిజామాబాద్ బ్యూరో, జూన్,23, గాండీవం**

ప్రైవేట్ పాఠశాలలో నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాల అమ్మకాలు చేపడుతున్నారని, చర్యలు చేపట్టాలని ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) ఆధ్వర్యంలో సోమవారం బీర్కూర్ మండల విద్యాధికారి వెంకన్నకి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా పిడిఎస్యు(ఎస్) జిల్లా అధ్యక్షులు ఎన్.బాల్ రాజ్ మాట్లాడుతూ స్థానిక బీర్కూర్ మండల కేంద్రంలో గల ప్రైవేట్ విద్యాసంస్థల్లో అధికధరలకుఅమ్ముకుంటున్నారు. పాఠ్యపుస్తకాలు ఒకటవ తరగతి పుస్తకాలకే దాదాపు 3000 నుండి 4000 ల రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. దీనివల్ల పేద, మధ్యతరగతి విద్యార్థుల తల్లి తండ్రులు స్కూల్ ఫీజులకే ఇబ్బందులు పడుతుండగా, దానికి తోడు పుస్తకాల కొనుగోలుకు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు మండల కేంద్రంలో ఉన్న శ్రీ సాయి పబ్లిక్ స్కూల్, సన్ వే స్కూల్, సన్ రైజ్ స్కూల్, డాన్ బస్కో స్కూల్ లపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులకు అధిక ధరలకు అమ్మిన పాఠ్యపుస్తకాల డబ్బులను తిరిగి విద్యార్థులకు ఇచ్చే విధంగా విద్యాధికారి చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో పై ఉన్నతధికారులకు ఫిర్యాదు చేసి, ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు సాయికుమార్ పాల్గొన్నారు.



# సిఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారా పేదలకు లబ్ది... ప్రణవ్..

**హుజురాబాద్, జూన్ 23 (గాండీవం) :**

సీఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారా ఆపదలో ఉన్న పేదలకు లబ్ధి చేకూరుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. సోమవారం రోజున హుజరాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలు, రెండు పట్టణాలకు సంబంధించిన 198 మంది లబ్ధిదారులకు 75,67,000/- లక్షల విలువచేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.హుజూరాబాద్ మండలం-31,హుజురాబాద్ పట్టణం-18,జమ్మికుంట మండలం-22,జమ్మికుంట పట్టణం-13, వీణవంక-39 ఇల్లందకుంట-21 కమలాపూర్-54 మంది చెక్కులను సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, పట్టణ, మండల నాయకులు, లబ్ధిదారులు, ముఖ్యమైన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# గురుకుల పాఠశాల అసిస్టెంట్ కేర్ టేకర్స్ ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

**సిద్దిపేట ప్రతినిధి, జూన్ 23, గాండీవం:**

బహుజన సమాజ్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ అధ్యక్షుడు పుల్లూరు ఉమేష్ ఆధ్వర్యంలోసిద్దిపేట పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పుల్లూరు ఉమేష్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాల నుండి గురుకుల పాఠశాలలో ఔట్సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న అసిస్టెంట్ కేర్ టేకర్స్ ను గురుకులాల కార్యదర్శి అలుగు వర్షిని గురుకుల కార్యదర్శిగ రాగానే వారిని వీధుల నుండి తొలగించడం మూర?పు చర్యగా బీఎస్పీ భావిస్తుంది. తక్షణమే విధుల నుండి తొలగించిన కేర్ టేకర్స్ ను విధుల్లోకి తీసుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారులేదంటే దీనిపైన బహుజన్ సమాజ్ పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమిస్తుందని వారు తెలిపారు. అలుగు వర్షిని గురుకులాల కార్యదర్శిగా వచ్చిన తర్వాత విద్యార్థులతోటి టాయిలెట్లు కడిగించడం మరియు వంట పనులు చేపించడం వారిని అన్ని రకాలుగా వాడుకుంటూ ఇబ్బందులకు గురిచేస్తున్న అలుగు వర్షిని గురుకుల కార్యదర్శి సెక్రటరీగా తొలగించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఈర్ల మల్లేష్ ముదిరాజ్ సిద్దిపేట అసెంబ్లీ ఇంచార్జ్ పంగబాబు,రూరల్ మండల అధ్యక్షుడు కర్రే హరికిరణ్,నంగునూరు మండల అధ్యక్షుడు ముంద్రాతి లింగం, సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు ప్రసాద్, స్థానిక బిఎస్పి నాయకులు పాల్గొన్నారు


